సండే మేగజైన్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం
fb.com/vaartha

ఎన్నికల్లో బిజెపి ప్రధాని అభ్యర్థిగా నరేంద్ర మోడీ
సూర్యాపేట ఎస్సి గురుకుల విద్యార్థిని అస్మిత ఆత్మహత్య
2లో

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 19 పేజీలు: 8+16 వెల: 6.50



## మూడోసారి అధికారం మనదే

### 100 రోజులు అత్యంత కీలకం

### ప్రతికార్యకర్త కష్టపడాలి..

### బిజెపి జాతీయ సమావేశాల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** నవభారత్ నిర్మాణం కోసం అహర్నిశలు పనిచేద్దామని బిజెపి శ్రేణులకు ఆపార్టీ నాయకుడుప్రధాని మోడీ పిలుపునిచ్చారు. బిజెపిజాతీయ మండలిసమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వచ్చే వందరోజులు పార్టీకి ఎంతో కీలకమని ఈసారి 370 సీట్లు మైలురాయిని అందుకోవాలన్నారు. గడచిన పదేళ్లలో దేశ రూపురేఖలు మారిపోయాయి. 25 కోట్లమంది పేదరికంనుంచి బయటపడ్డారని భారత్ అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోంది. దేశంకోసం మనంచేయాల్సి ఇంది ఇంకా చాలా ఉంది. ఏక్‌భారత్‌శ్రేష్ఠ్‌భారత్ అన్నదే మన నినాదం అనిమోడీ అన్నారు. మూడోసారి గెలుపుపట్ల ఎవ్వరికీఎఉలాంటి అనుమానం అక్కర్లేదని, రాజకీయ పండితులెవరికీ మన గెలుపు కారణాలు దొరకవని, నేను వీధుల వెంట వెళుతున్నపుడు ప్రజల ఆశీర్వాద వర్షంకురుస్తోంది. భిన్నత్వంలో ఏకత్వం అనేదిభారతీయ మూలసూత్రమని, భిన్నత్వంలో ఏకత్వం మరింత బలోపేతం దిశగానే పనిచేస్తున్నామనిప్రధాని మోడీ చెప్పారు. నిరంతర త్యాగాలవల్లే ప్రజల విశ్వాసం చూరగొన్నామని ప్రతిపక్షాలు అని చెప్పే పార్టీలన్నీ కుటుంబ పార్టీలేనని అక్కడ అధికారం వారసత్వంగా సంక్రమిస్తోందని బిజెపి వారసత్వ రాజకీయాలకు వనయతిరేకం అన్నారు. దేశంలో అనేక అనర్థాలకు కాంగ్రెస్ పార్టీయే కారణమని, అధికారం సంపాదించాలనే ఆలోచన తప్ప దేశాభివృద్ధికి ఆ పార్టీవద్ద అజెండా లేదన్నారు. రక్షణదళాల సామర్థ్యంపై కాంగ్రెస్‌కు స్పష్టతలేదని, నూతన సాంకేతికపరిజ్ఞానం నవీన ఆయుధ సంపత్తితో సైనికదళాలను బలోపేతంచేసామని, కానీ ఆపార్టీ మాత్రం నిరంతరం రక్షణదళాల సామర్థ్యాన్ని శంకిస్తోందని అన్నారు. ప్రజలందరికీ తాను ఒకే విజ్ఞప్తిచేస్తున్నానని, మోడీపై కోపంతో కాంగ్రెస్‌కు ఓటేస్తే పూడ్చలేని నష్టం జరుగుతుందని ప్రధాని హెచ్చరించారు. బిజెపిని ఎన్డీయేప్రభుత్వానికి గండికొట్టేందుకు ఏర్పడిన విపక్ష ఐక్యకూటమి ఇండియా రోజురోజుకూ బలహీనపడుతోందని, అందుకే తమ విజయం మరోసారి ఖాయమేనని అన్నారు. అధికారం ముఖ్యం కాదని దేశం కోసం పనిచేయాలన్నారు. తన ఇంటిగురించి ఆలోచించి ఉంటే కోట్లాది మందిప్రజలకు ఇళ్లుకట్టించే అవకాశం ఉండేదికాదని ప్రధాని తెలిపారు. గత పదేళ్లుగా దేశంలో ఎలాంటి అవినీతిమచ్చలేకుండా పాలన సాగించామని ప్రధానిమోడీ తెలిపారు.

### బిజెపి అధ్యక్షుడు నడ్డా

## పదవీకాలం పొడిగింపు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18:** లోక్‌సభ ఎన్నికల తరుణంలో భారతీయ జనతాపార్టీ కేంద్ర నాయకత్వం కీలక నిర్ణయాలుప్రకటించింది. వాటిలో అత్యంత కీలకమైనది పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా పదవీకాలం 2024 జూన్‌వరకూ పొడిగించింది. 2020లో అమిత్‌షానుంచి పార్టీ అధ్యక్షపగ్గాలను నడ్డా స్వీకరించారు. ఆయన పదవీకాలాన్ని పొడిగించాలనే ప్రతిపాదన గత జనవరిలోనే అమిత్ షా చేయగా ఇందుకు బీజెపి జాతీయ మండలి ఆదివారం ఆమోదం

>>2



## తెలంగాణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

### 2050 విజన్ దిశగా ముందుకు వెళ్తాం


### హైదరాబాద్ పెట్టుబడులకు అనువైన ప్రాంతం

### 25వేల ఎకరాల్లో ఫార్మాను తీసుకొస్తే నగరమంతా కలుషితం

### స్టేట్ ఫైర్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి18:** తెలంగాణ అభివృద్ధి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకొనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. విజన్-2050 దిశగా మెగా మాస్టర్ ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఆదివారంనాడు నానక్‌రామ్‌గూడలో తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ కమాండ్ కంట్రోల్, హెడ్ క్వార్టర్స్ భవనాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంతో ఈ నగరం పోటీ పడుతోందని పెట్టుబడులకు అనువైన ప్రాంతమన్నారు. గత30ఏళ్లలో రాజకీయాలు ఎలా ఉన్నప్పటికీ హైదారబాద్ అభివృద్ధి కొనసాగిందని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు,వైఎస్ఆర్,కెసిఆర్ ఎంతో కృషి చేశారని, రాజకీయాలకు అతీతంగా వారు తీసుకున్న నిర్ణయాలు,అనుభవాలను తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు ముందుగా ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనను చంద్రబాబు తీసుకొచ్చారని, దాన్ని కొనసాగిస్తూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పూర్తి చేశారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను కొనసాగిస్తూనే మరింత ఉన్నతంగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మహా నగరాన్ని అర్బన్,సెమీ అర్బన్,రూరల్‌గా విభజించి ముందుకు తీసుకెళతామని వివరించారు. అవుటర్ రింగ్‌రోడ్డు సమీపంలోని 25వేల

>>2




## ఉద్యోగాలలో మహిళలకు 33% రిజర్వేషన్లు

### ఉత్తర్వులు జారీ, అన్ని శాఖల్లో అమలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఉద్యోగ నియామకాల్లో నిరుద్యోగులకు వయో పరిమితి రెండేళ్లు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం మరో వినూత్న నిర్ణయం తీసుకుంది. హామీనిచ్చినట్లుగానే మహిళలకు ప్రభుత్వ నియామకాల్లో సమాంతర పద్ధతిలో 33శాతం రిజర్వేషన్ల అమలుకు జీవో జారీ చేసింది. తాజానిర్ణయంతో మహిళా అభ్యర్థులకు ఓపెన్‌కేటగిరీలో ఈసీ, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఏ,బీసీ బి,బీసీ సి, బీసీ డి, బీసీ ఈ, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్‌మెన్, క్రీడాకారుల కోటాలో హారిజాంటల్ విధానంలో రోస్టర్ పాయింట్లతో కాకుండా నేరుగా

>>2



## మహిళలకు వడ్డీలేని రుణాలు

### గిరిజన రైతులకు జలప్రభ

### భద్రాచలంలో డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 , ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ పార్లమెంట్ స్థానాల్లో గెలవాలనే లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ప్రజల్లో పట్టు పెంచుకునేందుకు ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసేందుకు కసరత్తు ముమ్మరం చేసింది. వీలైనంత ఎక్కువ హామీలు అమలు చేసి

>>2

రేపటి నుంచి బిజెపి విజయసంకల్ప బస్సు యాత్ర
మార్చి 1 వరకు కొనసాగింపు
ప్రతి రోజు రెండు మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో పర్యటన
నేడు చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద ప్రచార రథాలకు ప్రత్యేక పూజలు

2లో

ఇసుక అక్రమ రవాణాపై రేవంత్ సీరియస్
మంత్రి సీతక్క పిఎపై సస్పెన్షన్ వేటు
ఖమ్మం మంత్రి పిఏ హస్తం?.. భద్రాచలం వద్ద పట్టుకున్న 17 లారీలు

MARUTI SUZUKI ARENA

Fantastic Drive, Fabulous February Offers.

Drive home your favourite Maruti Suzuki Arena Car with amazing offers.




BIG SAVINGS S-PRESSO ₹59 000* WAGONR ₹59 000* ALTO K10 ₹59 000*

GOLD COIN ^1gm Gold Coin

SCAN TO CHAT WITH US

S-PRESSO WAGONR ALTO K10

E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

Black glass on the vehicle is due to lighting effect.

MARUTI SUZUKI AUTHORISED DEALERS: TELANGANA STATE: VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888.

*Terms & Conditions apply. Offers applicable on selected models. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only. Gold Coin Offer Applicable on Swift and Wagon R till 29th February 2023.



ఏనుగు ప్రమాదంలో మరణించిన ఫారెస్టు వాచ్‌మన్ కుటుంబాన్ని ఆదివారం వాయనాడులో పరామర్శిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# రేపటి నుంచి బిజెపి విజయసంకల్ప బస్సు యాత్ర

## మార్చి 1 వరకు కొనసాగింపు

### నేడు చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద ప్రచార రథాలకు ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ పార్లమెంటు స్థానాలను గెలుచుకునేందుకు బిజెపి నేతలు సన్నద్ధమవుతుంది. ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల కాకముందే బిజెపి ప్రచార రథాలు ప్రచారాలకు కదులుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని బిజెపి రాష్ట్రశాఖ నిర్ణయించింది. అందులో భాగంగానే విజయసంకల్ప బస్సు యాత్ర మంగళవారం నుంచి ప్రారంభమై మార్చి 1వ తేది వరకు చేపట్టనున్నారు. సోమవారం ఈ ప్రచార రథాలకు చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో బిజెపి పోటీ చేస్తుందని ప్రకటించిన బిజెపి నాయకత్వం, కేంద్రంలో మోడి ప్రభుత్వం ఏర్పడేలా తెలంగాణ ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా ప్రజల మద్దతు కూడగట్టడం కోసం ప్రజల ఆశీస్సులు తీసుకోవడం కోసం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో విజయసంకల్ప బస్సు యాత్రలు నిర్వహిస్తున్నామని అంటున్నారు. ఫిబ్రవరి 20వ తేదిన ప్రారంభమైన యాత్ర మార్చి 1వ తేది వరకు కొనసాగేలా యాత్రను ఏర్పాటు చేశారు. ఈ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మండలాలలో కొనసాగనుంది. ప్రతి రోజు రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ యాత్రలో ముఖ్యనాయకులు ఉండనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలను ఐదు క్లస్టర్లుగా విభజించారు. ఒక్కో రూట్‌లో ఒక్కో కీలక నేతలకు బాధ్యతలు అప్పగించడంతో పాటు ప్రచారం నిర్వహించారు. ఈ యాత్ర మార్చి 1వ తేది పూర్తిచేసుకునేలా ప్లాన్ సిద్ధం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలను పూర్తిచేసుకుని తిరిగి ఈ ఐదు బస్సు యాత్రలు భాగ్యనగరంలో కలిసేవిధంగా రూపొందించేలా ఏర్పాటు చేశారు.

# కాళేశ్వరం అవినీతిపై విచారణకు హైకోర్టు న్యాయమూర్తి కేటాయింపుపై సిజెకు ప్రభుత్వం లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 , ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణకు హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తిని కేటాయించాలని కోరుతూ మరో మారు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతకు ముందు లేఖ రాసిన సందర్భంగా, సిట్టింగ్ న్యాయమూర్తిని ఇవ్వలేమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసిన విషయం తెలిసిందే. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, చరిత్రలో లేని విధంగా మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగుబాటు, ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని ఎప్పటికప్పుడు పెంచుతూ పోవడం తదితర అంశాలతో పాటు కంప్ట్రోలర్ ఆఫ్ అడిటర్ జనరల్ (కాగ్) ఎత్తిచూపిన విషయాలను పేర్కొంటూ లేఖ రాయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# సూర్యాపేట ఎస్సి గురుకుల విద్యార్థిని అస్మిత ఆత్మహత్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 , ప్రభాతవార్త:** సూర్యాపేటలోని ఎస్సి గురుకుల విద్యాలయంలో 10 వ తరగతి చదువుతున్న మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం కలకలం సృష్టించింది. వారం రోజుల క్రితం ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థిని వైష్ణవి ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో అమ్మాయి ఆత్మహత్యకు పాల్పడడంతో తల్లిదండ్రుల్లో శోకాన్ని నింపుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాసూర్యాపేట మండలం ఇమాంపేట ఎస్సి గురుకుల పాఠశాలలో.., మోతె మండలం బుర్కచర్ల గ్రామానికిచెందిన ఇరుగు ఆనంద్,జ్యోతి కూతురు అస్మిత (15) పదో తరగతి చదువుతున్నారు. ఇటీవలఇదే పాఠశాలకు చెందిన వైష్ణవి అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నారు. వైష్ణవి మృతి నేపథ్యంలో పాఠశాలకు అధికారులు సెలవులు ప్రకటించారు. సెలవులు ఉన్నందున హైదరాబాద్‌లో ఉన్న తల్లి వద్దకు అస్మిత వెళ్లారు. శనివారం పాఠశాలకు వెళదామని తల్లి జ్యోతి కూతురు అస్మితకు చెప్పారు. ఆ తర్వాత తల్లి తన పని ప్రాంతానికి వెళ్లారు. పని నుంచి వెళ్లి వచ్చిన తర్వాత ఇంట్లోకి వెళ్లి చూస్తే అప్పటికే అస్మిత ఫ్యాన్‌కు వేలాడుతూ విగతజీవిగా కనిపించారు. ఆ తర్వాత భౌతిక కాయాన్ని తమ స్వగ్రామం తరలించారు. మృతిపై అనుమానం ఉండడంతో పోస్టుమార్టం కోసం సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

**అస్మిత ఆత్మహత్య బాధాకరం: కవిత**

గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని అస్మిత ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. ఆదివారం ఇక్కడ కవిత విలేఖరులతో మాట్లాడుతూ,గతంలో ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థిని కూడా ఆత్మహత్య చేసుకున్నారని, ఒకే పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలకు దారి తీస్తున్న సంఘటనలపై విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమ శాఖకు పూర్తి స్థాయి మంత్రి లేనందు వల్ల పాఠశాలల్లో సమస్యలను పట్టించుకునే వారులేరని విమర్శించారు. వెంటనే ఈ శాఖ మంత్రిత్వ బాధ్యతలు వేరే మంత్రికి అప్పగించాలని లేదా ప్రత్యేకంగా మంత్రిని నియమించాలని కవిత డిమాండ్ చేశారు.

# మహిళలకు వడ్డీలేని రుణాలు

>> ప్రజల చేత శభాష్ అనిపించుకునేందుకు ప్రయత్నిస్తోంది. శాసనసభ ఎన్నికల్లో గెలిచిన తర్వాత డిసెంబర్ 7 న ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టింది. ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా 6 గ్యారంటీల అమలుకై పట్టుదలతో ఉంది. నిధుల కొరత ఉన్నప్పటికీ గ్యారంటీలకు నిధులు కేటాయింపులు చేసి ప్రజల్లో భరోసా నింపేందుకు చర్యలు తీసుకుంటోంది. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 2,75,891 కోట్లతో కూడిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పద్దును శాసనసభ మూడు రోజుల క్రితం ఆమోదించింది. బడ్జెట్‌లో గ్యారంటీల అమలుకై రూ. 53,196 కోట్లు కేటాయించింది. ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన రోజే ప్రకటించిన రెండు గ్యారంటీలు మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, చేయూత పథకంలో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా బీమా రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంపు పథకాలను ఇప్పటికే అమలులోకి తీసుకువచ్చింది. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ఇంకా అవసరమనుకుంటే నియోజకవర్గానికి 5 వేల ఇళ్లను కేటాయించేందుకు సిద్ధమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్ పద్దుపై జరిగిన చర్చకు సమాధానం ఇచ్చిన సందర్భంగా ప్రకటించారు.గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి ఇంటింటి సర్వే జరుగుతోంది. ఇందిరమ్మ ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి ఇప్పటికే దరఖాస్తులను స్వీకరించింది. తాజాగా ఎన్నికల హామీల్లో ఒకటైన మహిళలు వడ్డీలేని రుణాలతో పాటు గిరిజనులకు సంబంధించి జలప్రభ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం రెండు కీలక ప్రకటనలు చేసింది. భద్రాచలంలో ఆదివారం జరిగిన ఐటిడిఏ సమావేశంలో ఈ రెండు హామీలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటన చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా మెజారిటీ లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకునే టార్గెట్‌లో భాగంగా ఇతర పార్టీలలో ప్రజల్లో పట్టున్న నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఒక వైపు గ్యారంటీలు, హామీల అమలు మరోవైపు పార్టీ పటిష్టతకై ఇతర పార్టీలలు పట్టున్న నాయకులను పార్టీలో చేర్చుకునే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. బిఆర్‌ఎస్ పార్టీ ,బిజేపిలో కలిసి వెళ్తుందని ప్రచారం చేస్తూ మైనారిటీ ఓట్లకు గాలం వేస్తున్నారు. ఇప్పటి వరకు ముస్లిం మైనారిటీలు హైదరాబాద్‌లోని పాతబస్తీ తప్ప రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలలో బిఆర్‌ఎస్ వైపే ఉన్నారనే ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. మెజారిటీ ముస్లిం ఓట్లను కాంగ్రెస్‌వైపు తిప్పుకోగలిగితే మెజారిటి లోక్‌సభ స్థానాలలో గెలుపు సుసాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది.





హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో ఆదివారం తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ కమాండ్ కంట్రోల్, హెడ్ క్వార్టర్స్ భవనాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి

# తెలంగాణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

>> ఎకరాల్లో హెల్త్,స్పోర్ట్స్ ,కాలుష్య రహిత పరిశ్రమలతో ఒక సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. మెట్రో రద్దు కాలేదని, ప్రజలకు ఉపయోగపడేలా మెట్రో విస్తరణ చేపడతామన్నారు. ఫార్మా సిటీలు కాదు. ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేస్తామని, అపోహలు వద్దు, మా ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందన్నారు. మాకు మేమే మేధావులమని భావించడం లేదని, అనుభవజ్ఞులు, నిపుణుల సలహాలతో ముందుకు వెళ్తామన్నారు. గతంలో సృష్టించిన సమస్యలను పరిష్కరిస్తూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తూ ముందుకు వెడతామన్నారు.

ఎన్నో వేలాది నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే అగ్నిమాపక శాఖకు భవనం లేకపోవడం సరికాదని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏ నగరంలో శాంతిభద్రతలు బాగా ఉంటాయో అక్కడ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఫార్మాసిటీ కట్టలేదని కొంత మంది ఆరోపణలు చేస్తున్నారని, అంతర్జాతీయ విమానాశ్రయం పక్కన ఫార్మా పరిశ్రమల ఏర్పాటు సరికాదని చెప్పారు. ఒకే చోట కాకుండా 10-15 ప్రాంతాల్లో ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేస్తామని,కానీ ఒకేచోట 25 ఎకరాల్లో ఫార్మాసిటీ ఉంటే నంగరం కలుషితం అవుతుందని తెలిపారు. అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకుంటే మేడిగడ్డ వలే అవుతుందని వ్యాఖ్యానించారు. రింగురోడ్ సమీపంలోని 25వేల ఎకరాల్లో హెల్త్,స్పోర్ట్స్ ,కాలుష్య రహిత పరిశ్రమలతో ఒక సిటీని ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాపై రేవంత్ సీరియస్

## మంత్రి సీతక్క పిఎపై సస్పెన్షన్ వేటు

### ఖమ్మం మంత్రి పిఎ హస్తం?.. భద్రాచలం వద్ద పట్టుకున్న 17 లారీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి18:** ఇసుక అక్రమ రవాణాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. రాష్ట్రంలో ఇసుక అక్రమరవాణాను అరికట్టేందుకు ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. ఇసుక అక్రమ రావాణను అరికట్టడంతో పాటు వాటికి మద్దతు ఇచ్చిన వారిపై కూడా చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా ఇసుక అక్రమ రవాణాకు ఓ మంత్రి పిఏ సహకరించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో మంత్రి సీతక్క పిఏ అజిత్‌రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సస్పెన్షన్ వేటు వేశారు. భద్రాచలం వద్ద ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 17 లారీలను మైనింగ్ అధికారులు పట్టుకోగా, ఆ లారీలను వదిలేయాలంటూ మంత్రి సీతక్క పేరు చెప్పి పిఏ ఆదేశించినట్లుగా సిఎం కార్యాలయానికి సమాచారం అందింది. దీంతో సిఎం రేవంత్ సీరియస్‌గా తీసుకున్నారు. మంత్రి సీతక్క ఎప్పటి నుంచో సిఎం రేవంత్ అనుచరులుగా ఉన్నప్పటికీ ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో ఎవరున్నారనేది చూడకుండా చర్యలకు ఆదేశించారు. ఏకంగా ఆమె పిఏను విధుల్లో నుంచి సస్పెండ్ చేయించారు. ఇసుక అక్రమ రవాణాకు ఖమ్మం జిల్లాకు చెందిన మరొక మంత్రి పిఏ కూడా సహకరించినట్లు సమాచారం. దీంతో సదరు ఖమ్మం జిల్లా మంత్రి పిఏపై కూడా త్వరలో వేటు పడే అవకాశం ఉంది. అక్రమంగా ఇసుక తరలింపు చేస్తున్న లారీల యజమానుల పేర్లతోపాటు ఈ వ్యాపారానికి సహకరించిన వారిలో ఎవరెవరున్నారనే సమాచారం ఇంటెలిజెన్స్ అధికారులు సిఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇలా ఉండగా, ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి ఒకరు ఇసుక అక్రమ రవాణా కేసులో తన పిఏ పేరును ఇరికించకుండా జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం. ఈనేపథ్యంలో కొందరు మైనింగ్ అధికారులకు ఆయన ఫోన్ చేసినట్లు సమాచారం. కాగా, సీతక్క తన పిఏ సస్పెండ్ కావడంపై స్పందించలేదు. ఆమె సమ్మక్క,సారక్క జాతరలో బిజీగా ఉన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ రాష్ట్రంలో పలు చోట్ల ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగు సాగుతున్న ఈ దందాకు సంబంధించి పలు అంశాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కట్టడి దిశంగా చర్యలకు శ్రీకారం చుట్టడంత ప్రస్తుతానికి ఫలితాలనిస్తోంది. ఇటీవల సిఎం సమీక్షలో తన అంచనా ప్రకాశం 25శాతం అనధికారికంగా ఇసుక తరలివెళ్తుందని అధికారులకు తెలిపారు. రీచ్‌ల దగ్గర సీసీ కెమెరాలు లేకపోవడం, ఉన్నవి పనిచేయకపోవడం వంటి అంశాలపై అధికారులతో మాట్లాడారు. వేబ్రిడ్జిలు లేకపోవడం,ఒక పర్మిట్‌తో మూడు,నాలుగు లారీల్లో ఇసుక తీసుకెళ్లడం వంటివి సమావేవంలో చర్చకు వచ్చాయి.రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం ఏడు జిల్లాల్లో మాత్రమే ఖనిజాభివృద్ధి సంస్థ ఇసుక రీచ్‌లు ఉన్నాయి. ఫలితంగా ఇసుక రీచ్‌లు లేనిచోట అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నట్లు క్షేత్ర స్థాయి పరిస్థితులు చెబుతున్నాయి.

# ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీ

## బిజెపి జాతీయ సమావేశాల్లో ఏకగ్రీవ నిర్ణయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** లోక్‌సభ ఎన్నికల గడువు సమీపిస్తున్న తరుణంలో బిజెపి కీలక సమావేశాలునిర్వహిస్తోంది. ఇందుకు సంబంధించిన ఎన్నికల అజెండాను కూడా ఖరారుచేసింది. అంతేకాకుండా ఎన్నికల్లో ప్రధాన అభ్యర్థిని కూడాప్రకటించింది. ముచ్చటగా మూడోసారి కూడా ప్రధాని అభ్యర్థిగా ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీనే నిర్ణయించింది. ఆయన ప్రచారకర్తగా వ్యవహరిస్తారు. ప్రగతిమైదాన్‌లోని భారత్‌మండప్ వేదికగా జరుగుతున్న బీజేపి జాతీయ కార్యవర్గ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల కార్యదర్శులు, పదాధికారులు పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా, వివిధ రాష్ట్రశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానిమోడీని సన్మానించారు.

కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్; అద్యక్షుడు జెపినడ్డాలు ఆయనకు నిలువెత్తుపూలమాలనువేసి సత్కరించారు. మోడీజీకి జైశ్రీరామ్ అంటూ నినాదాలుచేసారు. మోడీని తమ ప్రధానమంత్రి అభ్యర్థిగా నిర్ణయించినట్లు ఈ సమావేశాల్లో నేతలుప్రకటించారు. ఈ 75ఏళ్లలో దేశం 17 లోక్‌సభ ఎన్నికలు, 22 ప్రభుత్వాలు, 15 మందిప్రధానమంత్రులను చూసిందని, ఎప్పుడూ జరగని అభివృద్ధి ప్రధానిమోడీ హయాంలోనే జరిగిందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. మోడీప్రభుత్వం ప్రతి ఒక్క వ్యక్తి అవసరాలను తీర్చిందని, ఈ పదేళ్లలో మాత్రమే అది సాధ్యపడిందని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 19-02-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
దశమి ఉ.8.50, మృగశిర ఉ.10.32
వ.రా.7.31-9.14,దు.మ.12.53-1.39
2) మ.3.12-3.58, శతభిష కార్తె
శుభసమయం ఉ.9.10-9.45
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** వివాదాలలోకి మిమ్మల్ని లాగబడే యత్నాలు సాగుతాయి. జాయింట్ ఖాతాలను ప్రారంభిస్తారు.

**వృషభం :** టెండర్స్, జాబ్ వర్క్ ఎగుమతి ఆర్డర్లు అనుకూలిస్తాయి. స్నేహితుల సహకారం లభిస్తుంది.

**మిథునం :** గతంలో దూరమైన వర్గం తిరిగి చేరువవుతారు. ఇష్ట దైవదర్శనం చేసుకుంటారు.

**కర్కాటకం :** లిఖిత పూర్వక ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఆర్థికంగా అనుకూలంగా ఉంది.

**సింహం :** చతురోక్తులతో కూడిన సంభాషణలు సాగిస్తారు. విదేశీయాన యత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** న్యాయంగా మీకు రావలసిన ధనం చేతికందుతుంది. సందర్భోచితంగా వ్యవహరిస్తారు.

**తుల :** సంభాషణలు, చర్చలు, సంప్రదింపులతో జీవితభాగస్వామి సహకారాలను అందుకుంటారు.

**వృశ్చికం :** మీ అంచనాలు చాలా వరకు నిజమవుతాయి. కోర్టు వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి.

**ధనుస్సు :** సహోదర,సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ, సహకారాలను అందిస్తారు.

**మకరం :** వ్యాపారస్తులకు లాభాలు కలిసి వస్తాయి. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూలపడతాయి.

**కుంభం :** చెల్లింపుల విషయంలో మెలకువ అవసరం. ఆర్థిక విషయాలలో జాగ్రత్తలు అవసరం

**మీనం :** మీ వైఖరిలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 33% రిజర్వేషన్లు

>> 33శాతం రిజర్వేషన్ల అమలుకు నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో గతంలో ఉన్న విధానాలు, ఉత్తర్వులను రద్దు చేసింది. తొలుత మహిళా శిశు సంక్షేమ శాఖలో నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం అన్ని శాఖలకు ఈ విధానం వర్తింపజేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఇందుకు సంబంధించి జీవో 35ని జీఏడి విడుదల చేయగా, జీవో ఎంఎస్ నెంబర్ 3ని ఈ నెల 10న మహిళా శిశు సంక్షేమ శాఖ విడుదల చేసింది.

ఇదివరకు వర్టికల్ పద్ధతిలో కొన్ని పోస్టులను మహిళలకు రిజర్వ్ చేసేవారు. వీటికి మహిళలనే అభ్యర్థులుగా దరఖాసునత చేసుకోవడం, ఎంపిక కావడం జరిగేది. ఇకపై తాజా నిర్ణయం కారణంగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 33.333 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సి రానుంది. ఈ విధానాన్ని ప్రస్తుతానికి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగం సంస్థలు, రాజ్యాంగ నియామక సంస్థలు, ఎయిడెడ్ విద్యాసంస్థలు, స్థానిక సంస్థలలో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలు కానున్నాయి. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ జీవో 35ను విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1996లో సవరణలు చేసిన ప్రభుత్వం రూల్ 22, 22ఏలలో మార్పులు తీసుకొచ్చింది. ఇదే ఉత్తర్వుల్లో గతంలో అమలులో ఉన్న జీవో 41 ఆగష్టు 1, 1996, జీవో 56 అక్టోబర్ 28, 1996లో జారీ చేసిన జీవోలను రదునద చేసూనత నిర్ణయం తీసుకుంది. రొటేషన్ పాయింట్ల విభాగంలో మహిళలు అని చేర్చింది. దీంతో ఇకపై అన్ని ప్రభుత్వ విభాగాలు, శాఖల్లో నియామకాల్లో మహిళలకు 33.333శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

# నడ్డా పదవీకాలం పొడిగింపు

>> తెలిపింది. తాజాగా ప్రకటించిన నిర్ణయంతో జెపినడ్డాకు స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే అధికారాలుంటాయి. తర్వాత అందుకు పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. జెపి నడ్డా అధ్యక్షుడిగా బిజెపి పలు అసెంబ్లీఎన్నికల్లో విజయాలు సాధించింది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌లో పార్టీని ఆయన గెలిపించారు. ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల రెండోరోజైన ఆదివారం నడ్డా పదవీకాలం పొడిగింపుపైనే నిర్ణయం ప్రకటించారు. వేలాదిమంది పార్టీ కార్యకర్తలు,అగ్రనేతలు పాల్గొన్న సమావేశంలోనే నడ్డా పదవీకాలం పొడిగిస్తున్నట్లుప్రకటించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:18/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 815818
2nd Prize Rs.7000/- 02898
3rd Prize Rs.3500/-
07063 26508 34897 48087 49751
75426 82037 84272 88282 97842
4th Prize Rs.200/-
0018 0396 2140 3458 4107 4122 4581
5284 8181 9221
5th Prize Rs.100/-
1072 1247 2528 2539 2929 3207 5318
7188 9343 9644
6th Prize Rs.50/-
0008 1950 3047 4418 6522 7354 8738
0226 1962 3062 4542 6543 7534 8798
0401 1967 3108 4612 6680 7597 8813
0415 1979 3557 4624 6696 7802 8919
0483 2134 3670 4918 6701 7860 9012
0530 2152 3697 4927 6746 7958 9039
0654 2322 3815 4954 6778 7981 9167
0833 2338 3818 4968 6885 8014 9255
1165 2382 3863 4988 6911 8210 9597
1187 2555 3960 5212 7059 8224 9780
1334 2575 4159 5236 7072 8268
1425 2606 4183 5416 7100 8342
1552 2615 4344 5443 7241 8419
1766 2781 4345 5719 7308 8494
1830 2963 4359 5764 7319 8683

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 153545
2nd Prize Rs.7000/- 39205
3rd Prize Rs.3500/-
21485 29125 54253 58944 63309
68187 76540 83835 89386 99550
4th Prize Rs.200/-
0116 0504 1719 3532 3946 5085 8123
8303 8918 9470
5th Prize Rs.100/-
1879 3973 4721 5781 6556 7064 7419
7448 9306 9829
6th Prize Rs.50/-
0039 1778 3106 4928 6378 7744 8860
0051 2067 3426 5260 6661 7759 8862
0077 2296 3851 5348 6689 7947 9004
0186 2339 4187 5443 6692 8003 9098
0265 2564 4216 5466 6950 8031 9110
0472 2588 4280 5518 6980 8138 9270
0586 2666 4374 5535 7006 8164 9351
0627 2686 4400 5586 7014 8192 9502
0693 2690 4444 5631 7118 8234 9582
0840 2691 4606 5717 7139 8281 9630
1057 2825 4781 5815 7278 8477
1418 2869 4820 5833 7317 8600
1448 2870 4880 5948 7369 8602
1495 3049 4889 6130 7372 8630
1561 3089 4909 6182 7731 8682

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:18/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 272879
2nd Prize Rs.7000/- 28476
3rd Prize Rs.3500/-
27326 36077 48094 51670 62121
69758 70529 78900 82362 89431
4th Prize Rs.200/-
0287 2005 2063 4281 5107 7810 8181
8657 8811 9476
5th Prize Rs.100/-
0789 2021 3644 3868 4430 5358 5841
6319 6502 7172
6th Prize Rs.50/-
0016 1923 3295 5004 6233 7500 9084
0197 2161 3311 5043 6303 7678 9140
0329 2351 3569 5283 6389 7789 9313
0407 2377 3619 5348 6446 7844 9331
0633 2423 4167 5375 6554 7900 9352
0779 2460 4200 5449 6650 7909 9388
1001 2582 4365 5481 6664 8080 9586
1006 2716 4382 5527 6892 8148 9689
1053 2785 4457 5618 6977 8154 9792
1111 2834 4484 5630 7017 8234 9850
1155 2866 4504 5768 7069 8296
1260 2921 4800 5822 7084 8435
1273 2922 4802 5985 7255 8463
1355 2992 4925 6118 7285 8988
1520 3050 4934 6219 7487 9078

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 572999
2nd Prize Rs.7000/- 95534
3rd Prize Rs.3500/-
11455 21476 26860 38463 41679
58859 59044 64161 68802 82554
4th Prize Rs.200/-
1024 2997 4150 4968 5431 7202 7590
7824 7836 8904
5th Prize Rs.100/-
2097 2113 2401 2968 6941 6958 8333
8987 9038 9827
6th Prize Rs.50/-
0022 1658 3964 5417 6573 7949 8842
0207 1992 4152 5439 6728 8103 8914
0220 2069 4260 5441 6824 8112 9034
0300 2161 4327 5583 6913 8144 9065
0303 2267 4345 5710 6930 8178 9148
0377 2378 4408 5767 7010 8201 9243
0531 2382 4468 5791 7120 8271 9584
0732 2494 4495 5815 7313 8345 9777
0764 2793 4501 5973 7323 8516 9829
0794 2889 4519 6034 7401 8601 9867
0882 2896 4551 6037 7472 8619
0910 2971 4641 6059 7516 8630
1205 3045 4812 6186 7550 8674
1244 3153 4887 6212 7754 8745
1625 3202 5017 6536 7913 8823

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:18/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 499154
2nd Prize Rs.7000/- 54043
3rd Prize Rs.3500/-
00689 02323 02650 12633 24833
69544 74876 75354 76446 92820
4th Prize Rs.200/-
1992 2124 2222 2622 3039 3088 5132
5281 5585 7805
5th Prize Rs.100/-
0091 0600 5042 5591 6761 7150 7175
7999 9194 9874
6th Prize Rs.50/-
0000 1541 3090 5397 6297 7516 8955
0191 1626 3477 5571 6583 7608 9046
0270 1740 3617 5651 6592 7839 9081
0518 1802 3860 5677 6598 7850 9202
0603 1823 4033 5690 6757 7858 9413
0634 1879 4203 5716 6769 7991 9495
0765 2046 4430 5831 6783 8010 9651
0863 2063 4505 5994 6854 8108 9768
0871 2219 4570 6128 6986 8243 9910
0966 2233 4890 6138 7031 8359 9975
1122 2461 4942 6153 7052 8706
1149 2693 4977 6183 7105 8758
1186 2777 5065 6185 7122 8867
1349 3042 5268 6238 7124 8891
1378 3065 5308 6248 7172 8920

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 929712
2nd Prize Rs.7000/- 21640
3rd Prize Rs.3500/-
04265 15746 26488 31080 71071
77061 80787 81575 87353 92536
4th Prize Rs.200/-
1989 4312 4813 6398 6635 7849 7889
9282 9418 9865
5th Prize Rs.100/-
0203 1789 3181 3519 7619 8033 8098
8210 8786 9829
6th Prize Rs.50/-
0165 1370 2625 3831 4877 6761 8078
0313 1491 2707 4013 5272 6854 8386
0398 1520 2731 4034 5456 6938 8533
0555 1580 2749 4101 5459 7225 8671
0805 1656 2756 4103 5538 7243 8808
0811 1800 2875 4136 5541 7304 9076
1025 1822 3081 4388 5575 7435 9080
1070 1918 3168 4410 5709 7462 9126
1090 1934 3204 4454 6205 7531 9488
1129 2011 3216 4456 6433 7553 9804
1205 2022 3540 4469 6435 7608
1236 2182 3548 4621 6463 7872
1260 2263 3574 4735 6483 8030
1264 2344 3599 4865 6597 8070
1273 2468 3643 4872 6630 8076

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:18/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 351304
2nd Prize Rs.7000/- 86969
3rd Prize Rs.3500/-
24041 27473 29201 47138 49158
51982 64198 79773 82992 96001
4th Prize Rs.200/-
0226 0936 1852 3330 4139 4224 6410
7470 9360 9706
5th Prize Rs.100/-
0108 2171 4527 5489 5986 7687 8169
9193 9552 9731
6th Prize Rs.50/-
0060 1020 2219 4752 6654 7841 9041
0070 1027 2389 4764 6667 7897 9259
0107 1032 2484 4986 6691 7907 9282
0190 1046 2662 5016 6850 7981 9321
0253 1187 2854 5788 7003 8128 9392
0296 1252 2910 5826 7024 8238 9397
0330 1366 2915 5878 7036 8382 9634
0385 1441 3101 6065 7130 8391 9755
0458 1559 3508 6269 7266 8417 9763
0477 1678 3740 6274 7316 8579 9911
0516 1698 3961 6304 7382 8717
0559 1923 4061 6486 7591 8762
0574 1974 4613 6505 7622 8791
0744 1990 4692 6516 7650 8813
0899 2079 4728 6547 7837 8894

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 697687
2nd Prize Rs.7000/- 52935
3rd Prize Rs.3500/-
00788 18576 24949 51964 62905
64050 64261 76863 77325 96286
4th Prize Rs.200/-
0025 0088 0288 0603 1767 7338 7450
8506 8884 9911
5th Prize Rs.100/-
1082 2994 4437 4761 4790 5452 6305
6451 7313 9201
6th Prize Rs.50/-
0033 1582 3349 4997 6190 7614 9153
0153 1616 3391 5130 6225 7666 9217
0207 1710 3400 5220 6351 7750 9294
0238 1715 3478 5244 6358 8177 9339
0242 1822 3724 5455 6463 8249 9645
0366 1830 3908 5490 6540 8348 9671
0460 1940 3950 5528 6551 8468 9699
0508 1984 4051 5596 6687 8480 9835
0564 2029 4132 5910 6857 8546 9878
0770 2090 4144 5993 6916 8670 9907
0809 2264 4175 6004 7122 8689
0836 2731 4202 6009 7264 8694
1039 2737 4574 6057 7319 8850
1076 3246 4902 6163 7497 8857
1439 3333 4984 6177 7544 9098

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:18/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 722942
2nd Prize Rs.7000/- 35438
3rd Prize Rs.3500/-
03640 19048 25652 26404 48768
53036 61566 87869 89144 96802
4th Prize Rs.200/-
0137 0582 2058 3215 3684 4657 5691
6548 6611 7271
5th Prize Rs.100/-
0345 2721 3744 5264 5654 5945 6082
6381 7482 9841
6th Prize Rs.50/-
0027 1338 2839 4648 7017 7862 9347
0080 1661 2905 4909 7025 7865 9491
0083 1671 3033 5219 7045 8089 9530
0146 1726 3366 5389 7150 8127 9571
0218 1760 3489 5502 7189 8240 9787
0291 1799 3530 5508 7260 8297 9879
0590 1841 3573 5593 7339 8392 9904
0840 1931 3606 5912 7351 8439 9911
0928 2119 3696 6004 7395 8479 9955
0930 2481 3767 6580 7457 8511 9962
0941 2556 3807 6735 7475 8554
1153 2643 4081 6966 7523 8716
1158 2788 4165 6993 7632 8805
1251 2807 4195 7002 7774 8838
1254 2837 4285 7013 7836 9242

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 534158
2nd Prize Rs.7000/- 47375
3rd Prize Rs.3500/-
04563 25762 26555 31508 32997
34888 36513 36857 75194 88589
4th Prize Rs.200/-
1367 1405 1589 2296 2341 3070 4585
6727 8765 9867
5th Prize Rs.100/-
0171 0994 1015 2082 2544 4198 5683
7172 9352 9423
6th Prize Rs.50/-
0039 1133 2767 5278 6786 7953 8993
0109 1291 2789 5359 6824 8057 9263
0213 1305 3521 5372 6876 8122 9331
0223 1334 3561 5699 6899 8192 9347
0282 1702 3654 5808 6944 8241 9399
0296 1710 3717 5839 6959 8331 9616
0370 1719 3962 5895 7200 8357 9684
0572 1757 4031 5948 7356 8379 9690
0739 1899 4200 6037 7446 8420 9860
0754 1998 4477 6144 7561 8421 9864
0777 2088 4745 6259 7602 8423
0975 2216 4996 6368 7608 8843
1038 2445 5000 6373 7670 8895
1042 2466 5083 6394 7836 8901
1085 2614 5218 6684 7939 8917

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:18/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 454913
2nd Prize Rs.7000/- 76550
3rd Prize Rs.3500/-
19328 21455 21667 32187 43457
54404 65368 76226 87584 98704
4th Prize Rs.200/-
0195 0775 1902 2016 2408 4159 8409
8628 8945 9898
5th Prize Rs.100/-
1677 3756 4416 5533 5857 5860 6455
8135 8209 8966
6th Prize Rs.50/-
0025 1481 3191 4521 6536 7858 9078
0110 1723 3193 4556 6735 8018 9368
0144 1834 3309 4633 6777 8072 9475
0162 1918 3386 4778 6788 8112 9526
0166 1995 3476 5005 6908 8282 9548
0225 2003 3580 5059 6969 8352 9673
0326 2115 3670 5081 7049 8394 9717
0367 2195 3705 5093 7212 8456 9743
0381 2256 3771 5144 7337 8633 9842
0523 2313 3970 5185 7379 8661 9955
0640 2339 3981 5477 7535 8760
0739 2488 4014 5851 7548 8877
0867 2925 4378 6215 7575 8891
1083 3045 4418 6286 7713 8996
1305 3180 4425 6394 7812 9032

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 564204
2nd Prize Rs.7000/- 86448
3rd Prize Rs.3500/-
18402 29876 31271 42578 53477
53790 64862 75803 86532 97667
4th Prize Rs.200/-
1180 2423 3356 4325 6285 6292 6406
7273 7294 9021
5th Prize Rs.100/-
1212 2135 4598 4965 5064 5151 6199
6570 7017 7167
6th Prize Rs.50/-
0034 1272 2712 4326 6092 7323 8903
0256 1326 2926 4331 6098 7389 8960
0260 1332 2928 4437 6140 7849 9049
0294 1597 2988 4642 6241 7913 9118
0452 1669 3331 4852 6333 7922 9235
0454 1678 3376 4933 6385 7946 9277
0464 1859 3460 5182 6530 8093 9281
0647 1940 3561 5297 6559 8157 9484
0733 1983 3683 5305 6601 8339 9507
0821 2067 3786 5422 6606 8343 9702
0825 2199 3810 5771 6702 8505
0866 2250 3969 5788 6929 8636
1002 2369 4017 5804 7043 8654
1189 2487 4053 6021 7104 8741
1265 2488 4211 6047 7183 8743

# 'గొర్రెల నిధులు' రికవరీకి యత్నం

## గోల్‌మాల్ కేసు విచారణ ముమ్మరం చేసిన ఎసిబి

### బాధితులు, లబ్ధిదారుల వాంగ్మూలం ఆధారంగా విచారణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సర్కారు ఏలుబడిలో పశు సంవర్ధక శాఖలో గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన రెండు కోట్ల పది లక్షల రూపాయల గోల్‌మాల్ కేసుపై ఎసిబి అధికారులు విచారణను వేగవంతం చేశారు. ఈ కేసులో ఎపికి చెందిన గొర్రెల వ్యాపారులకు అందాల్సి న డబ్బులను కాజేసిన తెలంగాణకు చె ందిన ఓ కంపెనీ, వీరికి సహకరించిన పశు సంవర్ధక శాఖ అధికారుల నుంచి కాజేయబడ్డ సొమ్మును రికవరీ చేసేందుకు ఎసిబి అధికారులు ప్రయత్నాలు మొదలు పె ట్టారు. ఎపిలోని రైతులకు చేరాల్సి న సొమ్ము తెలంగాణ సర్కారు అప్పట్లోనే విడుదల చేయగా వీటిని కొందరు కాజేయడం తెలిసిందే. ఈ నిధులు ఎవరు కాజేశారనే వి షయాన్ని నిర్ధారించిన ఎసిబి ఇవి ఎవరి వద్దకు ఏ మార్గంలో చేరాయనేది కూడా తేల్చింది. ఈ సొమ్మును స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేయడంతో పాటు ని ందితులను అరెస్టు చేసేందుకు ఎసిబి రెడీ అవుతోంది. దీంతో పాటు అప్పట్లో ప్రభుత్వంలో చక్రం తిప్పిన ఓ మంత్రిని సైతం ఈ కేసులో ఎసిబి విచారించనుందని తె లుస్తోంది.

రాష్ట్ర పశు సంవర్ధక శాఖలో గత డిసెంబర్‌లో వెలుగు చూసిన గొర్రెల నిధుల గోల్‌మాల్ కేసులో నిందితులు కాజేసిన రెండు కోట్ల పది లక్షల రూపాయల నిధుల ను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఎసిబి ప్రయత్నాలు చేయసాగింది. గత ఏడాది జులై నెలలో తెలంగాణలో మంచి బ్రీడ్ గొర్రెలను రైతులకు అందించేందుకు అప్పటి బిఆర్ఎస్ సర్కారు కొత్త తరహా పథకం ప్రవేశపెట్టగా ఇందులో భాగంగా ఎపిలోని కొందరు రైతుల నుంచి మేలు రకంగా వున్న గొర్రెలను కొని ఇక్కడి రైతులకు సబ్సి డీగా అందించడం తెలిసిందే.. ఇందులో భాగంగా 2023 జులై, ఆగస్టు మధ్య కాలంలో పశు సంవర్ధక శాఖకు చెందిన ఇద్దరు ఎడిలు రవి కుమార్, కేశవచారిలతో పాటు కొండాపూర్‌లోని లోలోనా డిలైవ్ కంపెనీ అధిపతిగా వున్న కాంట్రాక్టర్ సయ్యద్ మోయిద్ ఎపిలోని పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో పర్యటించి అక్కడి 18 మంది రైతుల నుంచి 2793 గొర్రెలను కొనుగోలు చేసి వాటిని తెలంగాణ రైతులకు ఇచ్చారు. ఇంతవరకు బాగానే వున్నా దీని తరువాత ఈ 2793 గొర్రెలు అ మ్మిన రైతుల బ్యాంకు ఖాతాలలో నెల రోజుల్లోనే డబ్బులు జమా కావాల్సి వుండగా అవి జమాకాక పోవడంతో వివాదం రాజుకుంది.

దీనిపై ఎపి రైతులు విచారించగా తమ ఖాతాల్లో పడాల్సి న డబ్బులను కాంట్రాక్టర్ మోయిద్ బినామీలుగా వున్న వారి ఖాతాలో జమా అయినట్లు గుర్తించి గత డిసెంబర్ నెల 26వ తేదీన గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌కు వెళ్లి తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. వాస్తవానికి ఈ గోల్‌మాల్ అంతకు ముందు మూడు నెలల ముందుగానే వెలుగు చూడగా అప్ప ట్లో ఎన్నికల నేపథ్యంలో అధికారులు బిజీగా వుండడంతో పెద్దగా పట్టించుకోలేదు. ఎన్నికలు ముగిశాక ఈ దీనిపై వివాదం ముదరడంతో ఈ కేసు విచారణ బాధ్యతలను సర్కారు ఎసిబికి బదిలీ చేసి తెలంగాణ రైతులకు గొ ర్రెలను అందించిన ఎపి రైతులకు న్యాయం చేయాలని ఆదేశించింది. సర్కారు ఆదేశాలు వెలువడక ముందే ఎసి గార్డ్స్‌లోని పశు సంవర్ధక శాఖ ప్రధాన కార్యాలయం నుంచి కొన్ని ఫైళ్లు గల్లంతు కావడం సంచలనం రేపింది. ఇందులో గొర్రెల నిధుల గోల్‌మాల్ కు సంబంధించిన ఫైల్ కూడా వుందని వార్తలు వచ్చాయి. దీనిపై నాం పల్లి పోలీసు స్టేషన్‌లో పశు సంవర్ధక శాఖ నాటి ఓఎస్‌డి కల్యాణ్ సహా మరికొందరిపై మరో కేసు నమోదు అయ్యింది.

ఈ కేసులన్నింటిని సర్కారు ఆదేశాల మేరకు ఎసిబి స్వాధీనం చేసుకుని విచారణ చేబట్టింది. ఈ కేసులో ఎసిబి అధికారులు నెల రోజుల పాటు క్షేత్రస్థాయిలో రికార్డుల పరిశీలన చేయగా ఇప్పుడు నిధులను కాజేసిన వారి భరతం పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కేసులో తెలంగాణ రైతులకు గొర్రెలను అందించిన ఎపి రైతులతో పాటు వాటిని తీసుకున్న ఇక్కడి రైతులను ఎసిబి విచారించి వారి వాంగ్మూలం తీసుకుంది. దీని ఆధారంగా ఈ కేసులో అసలు దొంగలు ఎవరన్నదానిపై ఎసిబి ఒక అంచనాకు వచ్చిందని సమాచారం. ఈ కేసులో ని ధులను కాజేసిన నిందితుల నుంచి కీలక వివరాలు సేకరించిన ఎసిబి వీటిని నిందితులు ఎక్కడికి మళ్లించారనే దానిపైనా అంచనాకు వచ్చిందని తెలిసింది. ఇక ఈ కేసులో కీలకంగా వ్యవహరించి పోలీసు రికార్డులకెక్కిన పశు సంవర్ధక శాఖ నాటి ఓఎస్‌డి కల్యాణ్‌తో పాటు అప్పటి అసిస్టెంట్ డైరక్టర్లు రవికుమార్, కేశవచారి, గొర్రెల కొనుగోలులో కాంట్రాక్టర్‌గా వున్న సయ్యద్ మోయిద్‌లను కస్టడీలోకి తీసుకుని విచారించాలని ఎసిబి అధికారులు భావిస్తున్నారు. దీనిపై ఎసిబి అధికారులు సర్కారుకు లేఖరాసి అనుమతి పొందేందుకు యత్నిస్తోందని సమాచారం.



## స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా రాజయ్య బాధ్యతలు స్వీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా సిరిసిల్లరాజయ్య ఆదివారం పదవిబాధ్యతలు స్వీకరించారు. ఎర్రమంజిల్‌లోని ఎస్ఎఫ్‌సి కార్యాలయం మాజీ ఎంపి ఉదయం 11:30కు ప్రమాణంచేశారు. ఆయనతోపాటు సంకెపల్లి సుధీర్‌రెడ్డి, రమేష్ ముదిరాజ్ ,నెహ్రూనాయక్ సభ్యులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ స్మితాసబర్వాల్ హాజరైనారు.రాజయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు బలోపేతం కావడానికి రాజీవ్‌గాంధీ స్టేట్‌ఫైనాన్స్ కమీషన్ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం ఫైనాన్స్ కమీషన్‌ను నిర్వీర్యంచేసిందని అన్నారు. నిధులు లేక గ్రామాలు మునిసిపాలిటీలు విలవిలలాడుతున్నాయని అనానరు. గ్రామపంచాయతీలు మునిసిపాలిటీలను బలోపేతం చేస్తామని చెప్పారు.

## త్వరలో మైనారిటీ ఇంజినీరింగ్ కాలేజీల తనిఖీలు!

### అనుబంధ గుర్తింపు కోసం ముగిసిన దరఖాస్తు ప్రక్రియ

### మైనారిటీ కాలేజీల యాజమాన్యాలతో జెఎన్‌టియు విసి సమావేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు 2024-25 విద్యా సంవత్సరంలో జేఎన్‌టీయూ అనుబంధ గుర్తింపు ఇవ్వడం కోసం దరఖాస్తుల ప్రక్రియ ఆదివారంతో ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చే ఏడాది గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఇంజనీరింగ్‌తోపాటు ఫార్మసీ కోర్సులు ఉన్న కాలేజీలు దరఖాస్తు చేసుకున్నాయి. అయితే త్వరలో రాష్ట్రంలోని మైనారిటీ ఇంజనీరింగ్ కాలేజీల తనిఖీలను చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం మైనారిటీ ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలతో జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. త్వరలోనే 2024-25 విద్యా సంవత్సరంకి సంబంధించిన అనుబంధ గుర్తింపు కోసం తనిఖీలను చేపట్టనున్నట్టు యూనివర్సిటీ అధికారులు యాజమాన్యాలకు తెలిపారు. అందుకు వారు కొంత సమయం కావాలని కోరారు. ఇప్పటికే ఉన్న కాలేజీల్లో కొత్త కోర్సులకు అనుమతి చేసుకున్నవారు ఆయా కోర్సులకు సంబంధించిన ఫ్యాకల్టీతోపాటు ల్యాబ్‌లు, లైబ్రరీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అటానమస్ కాలేజీలు, నాన్ అటానమస్ కాలేజీలు వేర్వేరుగా తనిఖీలను నిర్వహించాలని వర్సిటీ అధికారులు భావిస్తున్నారు. ఈ నెల 25 తరువాత నుంచి వర్సిటీ నుంచి తనిఖీలను చేపట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రతి ఏడాది కూడా ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలకు ఏఐసీటీఈ అనుమతి పొందడంతోపాటు.. స్థానియ యూనివర్సిటీ కూడా అనుమతిని ఇవ్వాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించి కాలేజీల్లో సౌకర్యాలు, అధ్యాపకులు ఇతర వసతులను పరిశీలించాక వర్సిటీ అనుబంధ గుర్తింపును ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 5నుంచి అనుబంధ గుర్తింపునకు సంబంధించి దరఖాస్తులను ప్రారంభించి ఈ నెల 18 వరకు స్వీకరించారు. త్వరలోనే తనిఖీలను నిర్వహించనున్నారు.

# లోక్‌సభ అభ్యర్థిత్వం కోసం పోటాపోటీ దరఖాస్తులు

### పారాచూట్‌తో లాండ్ అయ్యే గెలుపుగుర్రాల కోసం ఎదురుచూపులు

### మల్లాది పవన్ నేతృత్వంలో కాంగ్రెస్ వార్‌రూమ్ ఏర్పాటు

### 14 సీట్లు లక్ష్యంగా ముఖ్యమంత్రి కార్యాచరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగియడంతో కాంగ్రెస్ పార్టీ ఇక త్వరలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికలపై దృష్టిసారించింది. ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లి సభలో లోక్‌సభ ఎన్నికల కోసం టిపిసిసి అధ్యక్షుడు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుడుం మ్రోగించారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 17 నియోజకవర్గాల నుంచి 309 మంది దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ ఎంపి టికెట్లు ఎంత డిమాండ్ ఉందో వచ్చిన దరఖాస్తులు తెలుపుతున్నాయి. మహబూబ్‌నగర్ సీటుకోసం 48 మంది దరఖాస్తులుచేసుకున్నారు. ఎస్సీ,ఎస్టీ సెగ్మెంట్ నుంచి పోటీ చేసేందుకు ఉత్సాహం చూపేవారు ఎక్కువ ఉన్నారు. టిపిసిసి ఎన్నికల కమిటి కూడా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిఅధ్యక్షతన జరుగగా అందులో ఏఐసిసి కార్యదర్శి టిపిసిసిఇంచార్జి దీపాదాస్ మున్షీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీచైర్మన్ హరీష్‌చౌదరీ, ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు,దరఖాస్తుదారుల జాబితాను పరిశీలించారు. మరోవైపు ఇతర పార్టీల నుంచి ప్యారాచూట్‌ద్వారా లాండ్ అయ్యే గెలుపు గుర్రాల కోసం కూడా గాంధీభవన్ వేచిచేస్తూన్నది. ఈక్రమంలోనే తెలుగు సినీమా హీరో అల్లుఅరవింద్ మామ కంచర్లచంద్రశేఖర్‌రెడ్డి బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. చంద్రశేఖర్‌రెడ్డి నాగార్జునసాగర్ టికెట్టు ఆశిస్తూ బిఆర్ఎస్‌లో చేరగా ఆయనకు కెసిఆర్ టికెట్ నిరాకరించారు. ఇప్పుడు ఆయన పార్లమెంట్ సీటు కోసం ప్రయత్నిస్తున్నారు.నల్లగొండ టికెట్టు దాదాపు జానారెడ్డి కొడుకుకు రఘువీర్‌రెడ్డి ఖరారైందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయనకు మల్కాజ్‌గిరి స్థానంనుంచి బరిలో నిలిపే అవకాశం ఉందని వూహాగానాలు వెలువడు తున్నాయి. సర్వే సత్యనారాయణ,బండ్ల గణేష్ ఇక్కడ టికెట్ ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. అసెంబ్లీలో రేవంత్‌రెడ్డిని కలిసి చంద్రశేఖర్ శుక్రవారం ఆశిస్సులు కూడా తీసుకున్నారు. భువనగిరి ఎంపిసీటు కోసం కొమటిరెడ్డి ఇంటి నుంచి ఇద్దరు పోటి పడుతున్నారు. కొమటిరెడ్డి కొడుకు పవన్, బంధువు చల్లూరి మురళీధర్ అప్లికేషన్ సమర్పించారు. రేవంత్‌రెడ్డి సన్నిహితుడు పటేల్ రమేష్‌రెడ్డి, చామలకిరణ్‌కుమార్‌రెడినడ సైతం దరఖాస్తు చేసుకొని సీటు కోసం తీవ్రంగా ప్రయత్ని స్తున్నారు. పటేల్ రమేష్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికలలో తన సీటు త్యాగం చేశారు. ఖమ్మం హాట్‌టాపిగా మారింది. రేణుకచౌదరి రాజ్యసభకు నామినేషన్ వేయడంతో ఇక్కడ భట్టీ విక్రమార్క సతీమణి నందిని టికెట్ దాదాపు ఖాయంగా మారింది. అయితే పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి,మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ , వివిసి గ్రూప్ సంస్థల మేనిజింగ్ డైరెక్టర్ వంకాయలపాటిరాజేంద్ర ప్రసాద్ సైతం దరఖాస్తు చేసుకొని టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్టీ నియోజకవర్గమైన మహబూబాబాద్ నుంచి 48 మంది, ఎస్సీ రిజర్వునియోజకవర్గం వరంగల్ నుంచి 42 మంది దరఖాస్తుచేసుకున్నారు. ఖమ్మంలో రేణుకచౌదరిని రాజ్యసభ టికెట్ ఇచ్చిపక్కకు తప్పించినట్లు వరంగల్ లో సిరిసిల్ల రాజయ్యను కూడా స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా నియమించి ఎన్నికల బరి నుంచి తప్పించారు. ఆదిలాబాద్ నియోజకవర్గం టికెట్టుకోసం 22 మంది, పెద్దపల్లి నియోజకవర్గంకోసం 22మంది, కరీంనగర్ నియోజకవర్గంనుంచి 9 మంది జహీరాబాద్ నియోజకవర్గంనుంచి 6, మెదక్‌నుంచి 11, మల్కాజ్‌గిరి నుంచి 11 సికిందరాబాద్ నుంచి 16,హైదరాబాద్‌నుంచి 11 మంది, చెవెళ్ళ నుంచి 11 మహబూబ్‌నగర్ నుంచి 4, నాగర్‌కర్నూల్ నుంచి 26మంది, నల్లగొండ నుంచి 9, భువనగిరినుంచి 28, ఖమ్మం నుంచి 12 మంది దరఖాస్తులు చేసుకొన్నారు. పిఇసి వీటిపై సమావేశమై స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ హరీష్‌చౌదరీకి వారి బలాబాలపై నివేదిక ఇచ్చింది.అభ్యర్థుల ఎంపిక బాధ్యత అంతాఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున చేతిలో పెడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ ఎన్నికల కమిటీ తీర్మాణం కూడా చేసింది. మరోవైపు మల్లాది పవన్ చైర్మన్‌గా పది మందితో వార్‌రూమ్ ఏర్పాటు చేశారు. పది మంది ఇందులో సభ్యులుగా ఉన్నారు. సందేశ్‌సింగల్కర్ చామల కిరణ్‌కుమార్, సతీష్‌మానే రుద్రసంతోష్ కోచైర్మన్‌గా వ్యవహరిస్తారు. కుమ్మ రి శ్రీకాంత్ అనాలిస్, గిరిజాషెట్కర్ పెట్టం నవీన్ సోషల్ మీడియా ఇన్‌చార్జీలుగా మరో ఇద్దరిని యూత్ అండ్ ట్రెనింగ్ వార్ రూమ్‌లో నియమిస్తూ దీపాదాస్ మున్షీ సలహామేరకు తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 14 ఎంపి సీట్లు గెలుపొందాలనే కార్యాచరణతో ఉన్నారు. అందుకు అనుగుణంగా కరీంనగర్, నిజామాబాద్, వంటి కీలక పార్లమెంట్ స్థానాలనుంచి ఇతర పార్టీనుంచి వచ్చే కీలక ప్రజాబలం ఉన్న నేతలు వలసరావడానికి అభ్యర్థుల పేర్లు ప్రకటించకుండాని గ్రహం పాటిస్తున్నారు.

# అన్ని దారులు మేడారం వైపే..

### జాతర ప్రాంతామంతా భక్తజన సంద్రమే

### పెరిగిన పొరుగు దేశాల పర్యాటకుల సందడి

### తాడ్వాయి నుంచి కూడా పెరిగిన వాహనాల రద్దీ



**మేడారం, ప్రభాతవార్త :** దేవతలకు చెల్లించే మొక్కుబడులను సమర్పించి దర్శించుకునేందుకు లక్షలాది మంది తరలివస్తున్నారు. ఎటుచూసినా మేడారం వెళ్ళే వాహనాల రోడ్లపై ఆగి ఉండడం కనిపిస్తుంది. ములుగు జిల్లా కేంద్రం నుండి మొదలుకొని పస్ర, తాడ్వాయి, ఏటూరునాగారం, ఐటిడిఏ క్రాస్ రోడ్లలో వాహనాలు నిలుపుకొని అల్పాహారం చేస్తున్నారు. పిల్లాపాపలతో వచ్చిన పర్యాటకులు ఉదయం 6 నుండి 8 గంటలకు బయటి వైపునే అల్పాహారం చేసి మేడారం వెళ్తున్నారు. మేడారం జాతర ప్రాంతాల్లో అల్పాహారం అధిక ధరలకు లభించినందున భక్తులందరూ బయట గ్రామాల్లో లభించే అల్పాహారాన్ని తీసుకుంటున్నారు.

ఆదివారం సెలవుదినం కావడం మూలంగా వ్యాపారస్తులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు దైవదర్శనానికి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఇంకా జాతర నాలుగు రోజులే ఉంది. దేవతలను దర్శనం చేసి వెంటనే తిరుగు ప్రయాణం చేస్తున్నారు. మరికొందరు 21 రోజున బుధవారం జాతరమ్మ రావడం, అదేరోజు గోవిందరాజు, పగిడిద్దరాజు, గద్దెలకు చేరుకోనున్నారు. గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుండి సమ్మక్క దేవత గద్దెలకు రానుంది. మూడు రోజుల పాటు జాతర ప్రాంతాల్లోనే విడిది చేసి సమ్మక్క దర్శనం చేసుకునేందుకు ఉంటున్నారు. జాతర ప్రాంతం పరిసరాలన్ని భక్తజనమే. జాతర ప్రాంతం పరిసరాలలో భక్తజనమే ఉంటున్నారు.

**పస్ర నుండి నార్లాపురం, చింతలక్రాస్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు**

పట్టణాలు, పొరుగు రాష్ట్రాల నుండి మేడారం వచ్చే పర్యాటకులు వాహనాలలో వస్తున్నారు. పస్ర నుండి నార్లాపురం, చింతల క్రాస్ వరకు ఇబ్బందులు కలుగుతున్నాయి. రోడ్డుపై మూడు లైన్‌లలో వాహనాలు వెళ్తున్నాయి. ఈ రహదారిలో ఎక్కడ వాహనం ఆగినా వందల వాహనాలు నిలిచిపోతున్నాయి. ప్రైవేటు వాహనాలన్ని ఇటువైపుగానే పంపిస్తున్నారు. ఈ క్రమంలో పర్యాటకుల రద్దీ పెరుగుతుంది.

**మేడారంలో ప్రారంభమైన హెలికాప్టర్ సేవలు**

గత జాతరలా కాకుండా ఈ సారి జరిగే మేడారం జాతరకు భక్తుల కోసం ముందస్తుగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెలికాప్టర్ సేవలను అందించుటకు చర్యలు చేపట్టారు. ఇందుకోసం పర్యాటక శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజుల పాటు మేడారాన్ని సందర్శించిన పర్యాటక శాఖ అధికారులు హెలికాప్టర్ దిగేందుకు జిల్లా కలెక్టర్ పరిశీలించిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. గద్దెల సమీపంలో గల ప్రభుత్వ భూమిలో మూడు హెలిప్యాడ్‌లను ఏర్పాటు చేసి హెలికాప్టర్ దిగేందుకు అనుకూలంగా పనులను చేయించారు. పర్యాటక శాఖ అధికారులు ఆదివారం మధ్యాహ్నం గద్దెల ప్రాంతంలో విలేకర్లతో మాట్లాడారు.

ఈసారి జాతరకు భక్తుల సౌకర్యార్థం హెలికాప్టర్‌ను ముందస్తుగానే వినియోగించనున్నట్లు తెలిపారు. పొరుగు దేశాల నుండి, పొరుగు రాష్ట్రాల నుండి హైద్రాబాద్‌కు వచ్చిన పర్యాటకులు నేరుగా హన్మకొండలోని సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్ ఆవరణకు చేరుకోవాలని అన్నారు. హెలికాప్టర్ సర్వీసులను అందించే సమయాలను తెలిపారు.

# తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి ఒక్కటే!

### కాంగ్రెస్ పార్టీని గిల్లితే బిజెపి నేతలకు నొప్పి లేస్తున్నది

### బిఆర్ఎస్ నాయకులు,మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 18:** రాష్ట్రంలో కాంగ్రెస్,బిజెపి పార్టీలు ఒక్కటే అని బిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని గిల్లితే రాష్ట్రంలో బిజెపి నేతలకు నొప్పి లేస్తున్నదని విమర్శించారు. బిఆర్ఎస్,కెసిఆర్ మీద బురదజల్లిన బిజెపి పార్టీ హామీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లలేదని నిలదీశారు.ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 72 రోజులలో ఉచిత బస్సు తప్ప కొత్తగా రాష్ట్రంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో గత ప్రభుత్వం ఏం చేసింది? అంతకన్నా మేం మెరుగ్గా చేస్తాం అన్నది ప్రభుత్వం చెప్పకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సంబంధించి బడ్జెట్‌లో సరిపడ్డా కేటాయింపులు లేవు అని, 72 రోజులలోనే కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల అమలు సాధ్యం కాదని బడ్జెట్ ద్వారా తేల్చి చెప్పిందని పేర్కొన్నారు.మేడిగడ్డలో మూడు పిల్లర్ల కుంగుబాటును భూతద్దంలో చూపి గత ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనను బద్నాం చేసే ప్రయత్నం జరుగుతున్నదని ఆయన మండిపడ్డారు.

## ప్రమాదవశాత్తు రైలు కిందపడి సిఆర్‌పిఎఫ్ జవాన్ మృతి



**కమలాపూర్, ప్రభాతవార్త:** కమలా పూర్ మండలం గూడూరు గ్రామా నికి చెందిన తెప్ప శ్రావణ్‌కుమార్ సిఆర్‌పిఎఫ్ జవాన్ శనివారం రాత్రి ప్రమాదవశాత్తు రైలు కిందపడి మృతి చెందాడు. శ్రావణ్ కుమార్ సిఆర్‌పిఎఫ్ జిడి 143 బెటాలియన్ జవాన్ గా మణిపూర్ లో పనిచేస్తున్నాడు. కాగా శనివారం ప్రయాణంలో హసన్‌పర్తి మండలం కోమటిపల్లి గేట్ వద్ద కాలుజారి ప్రమాదవశాత్తు రైలు కిందపడి మృతి చెందాడు. ఆదివారం శ్రావణ్ కుమార్ అంత్యక్రియలను గూడూరు గ్రామంలో నిర్వహించారు. ఆర్మీ అధికారిక లాంఛనాలతో పార్థీవదేహం వద్ద కన్నీటి వీడ్కోలుతో పుష్పగుచ్ఛాన్ని పెట్టి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియలు పూర్తి చేశారు. శ్రావణ్ కుమార్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు కలిచివేశాయి. శ్రావణ్ కుమార్ కు ఒక కూతురు, ఒక కుమారుడు కలరు. శ్రావణ్ కుమార్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.

## మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లు

### నిజామాబాద్, కాగజ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవతో అందుబాటులోకి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం సమ్మక్క సారక్క జాతరకు ద.మ.రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపనుంది. నిజామాబాద్, సికింద్రాబాద్, సిర్పూర్ కాజగ్‌నగర్ నుంచి ఈ రైళ్లు నడుస్తాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో ఈ రైళ్లు మేడారం వెళ్లే భక్తులకు అందుబాటులోకి వచ్చాయి. ఈ రైళ్లు సికింద్రాబాద్ వరంగల్, నిజామాబాద్ వరంగల్, సిర్పూర్‌కాజగ్‌నగర్ వరంగల్ మార్గంలో నడుస్తాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బెల్లంపల్లి, మంచిర్యాల్, రామగుండం, పెద్దపల్లి, జమ్మికుంట, భువనగిరి, జనగాం, ఘన్‌పూర్, కామారెడ్డి, మనోహరాబాద్, మేడ్చల్, ఆలేరు తదితర ప్రాంతాల్లోని భక్తులకు ఈ రైళ్లు ఉపయోగపడతాయి. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గిరిజన సంస్కృతి, సంప్రదాయాల విషయంలో గిరిజన సమాజం, సంక్షేమం విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తోందనీ, అందులో భాగంగానే సమ్మక్క, సారక్క జాతరకు ప్రత్యేక రైళ్లు వేయడంతో పాటు జాతర ఏర్పాట్ల కోసం రూ.3 కోట్లను కేటాయించిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## హిడ్మా ఇలాకా పువ్వర్తిలో బేష్ క్యాంపు

### 40 యేళ్ల తర్వాత ఎగిరిన జాతీయ జెండా

### హిడ్మా తల్లితో మాట్లాడిన సుక్మా ఎస్‌పి కిరణ్ చౌహాన్

**చర్ల, ప్రభాతవార్త:** భారతదేశంలోనే మోస్టు వాంటెడ్ మావోయిస్టు నేతగా ఉన్న మడివి హిడ్మా ఇలాకా ఛత్తీస్‌ఘఢ్‌లోని సుక్మా జిల్లా పువ్వర్తి గ్రామం.. మావోయిస్టులకు పెట్టిన కోటలా ఉన్న ఈ ప్రాంతంపై క్రమక్రమంగా భద్రతా బలగాలు పట్టు సాధిస్తున్నారు. అంత్యంత దండకారణ్యం అయిన ఈ ప్రాంతంలో ఒకప్పుడు పోలీసుల ఉణికే ఉండేదికాదు. తాజాగా అక్కడ బేస్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుక్మా ఎస్‌పి కిరణ్ చౌహాన్ పువ్వర్తిలో నిర్మాణం అవుతున్న బేస్ క్యాంపును సందర్శించారు.



కట్టుదిట్టమైన భద్రత నడుమ గ్రామాన్ని ముందుగా చుట్టుముట్టారు. భద్రతా బలగాల రాకను గమనించిన గ్రామస్తులు యువకులు అటవిబాట పట్టారు. దీంతో భద్రతా బలగాలు వారిని నిలువరించి ఎటువంటి హామీ తలపెట్టామని గ్రామస్తులతో మాట్లాడారు. ఈ క్రమంలో పిపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్(పిఎల్‌జిఏ) నాయకత్వం వహిస్తున్న మావోయిస్టు అగ్రనేత మడివి హిడ్మా ఇంటిని పరిశీలించారు. ఎస్పీ అనంతరం హిడ్మా తల్లితో మాట్లాడారు. మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని సూచించారు. గ్రామంలో మౌళిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**నలబై యేళ్ల తర్వాత ఎగిరిన జాతీయ జెండా**

ఛత్తీస్‌ఘఢ్‌లో దండకారణ్యంలో నివసించే ఆదివాసీలకు స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకోని గ్రామాలు అనేకం ఉన్నాయి. అక్కడ వారు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండటం వారికి చదువుపట్ల అవగాహన లేకపోవడం ఇదే క్రమంలో దండకారణ్యంలోకి దశాబ్దాల క్రితం రంగ ప్రవేశం చేసిన మావోయిస్టులు ఆదేశాల మేరకు ఆ ప్రాంతంలో జాతీయ జెండా ఎగిరిన సందర్భాలు లేవు. సుమారు నలబై ఏళ్ల క్రితం పువ్వర్తిలో పోలీస్ క్యాంపు ఉండేదన సమాచారం. కాలక్రమేనా అది తీసివేయడం జరిగింది. తాజాగా నిర్మించిన బేస్ క్యాంపులో భద్రతా బలగాలు గ్రామస్తుల సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేసి జెండా విశిష్టత గురించి వివరించారు.

# ఆశాజనకంగా యాసంగి

### 22 జిల్లాల్లో 100 శాతం సాగు

### 60.89 లక్షల ఎకరాల్లో వేసిన పంటలు

### 46.28 లక్షల ఎకరాల్లో వరి నాట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో సాగు ఆశాజనకంగా సాగుతోంది. అయితే గత ఏడాది కంటే ఈ సారి 5 లక్షల ఎకరాల్లో తక్కుగా సాగయ్యాయి. ఇప్పటి వరకూ అన్ని పంటలూ కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 60.89 లక్షల ఎకరాల్లో వేశారు. గత ఏడాది ఇదే సమయానికి 65.93 ఎకరాల్లో సాగు చేశారు. ప్రస్తుత యాసంగి సీజనులో ప్రధాన ఆహార పంట వరితో సహా మొక్కజొన్న, జొన్న తదితర ఆరుతడి పంటల విస్తీర్ణం అంచనాలకు మించి సాగవుతున్నాయి. వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన తాజా నివేదికలో వీటి వివరాలను వెల్లడించింది. రాష్ట్రంలోని 22 జిల్లాల్లో 100 శాతం పంటలు సాగయ్యాయి. నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాల్లో మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో సాధారణ, అదనపు వర్షపాతం నమోదు కావడంతో యాసంగిపైర్ల సాగుకు ఢోకా లేకుండా పోయింది. గద్వాల, కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, సూర్యాపేట జిల్లాల్లో 76-100 శాతం సాగు జరుగుతోంది. మంచిర్యాల, భూపాలపల్లి, ఖమ్మం, రంగారెడ్డి, వనపర్తి జిల్లాల్లో 51 నుండి 75 శాతం ఏర సాగయ్యాయి. తెలంగాణలో సాధారణ సాగు విస్తీర్ణం 54,93,444 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 110.83 శాతం మేర 60,88,185 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో ప్రధానమైన ఆహార పంట వరి సాధారణ విస్తీర్ణం 40,50,000 ఎకరాలు కాగా, ఇంత వరకూ 46,28,000 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. మొత్తంగా వరి, జొన్న, శనగ, కంది, మినుము తదితర ఆహార పంటలన్నీ కలిపి 51,14,983 ఎకరాల సాధారణ విస్తీర్ణం కాగా, 112.75 శాతం మేర 57,67,364 ఎకరాల్లో సాగు జరిగింది. అలాగే 75 శాతంలోపు సాగైన జిల్లాల్లో మంచి ర్యాల, ములుగు, ఖమ్మం, రంగారెడ్డి, వనపర్తి జిల్లాలు ఉన్నాయి.

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్ డివిజన్ : మహబూబ్‌నగర్, టెండరు ప్రకటన
టెండరు ప్రకటన నం. 04/2023-24
టెండరు ప్రకటన
మహబూబ్‌నగర్, ఆపరేషన్ డివిజన్‌లో వివిధ ఎలక్ట్రికల్ పనులు నిర్వర్తించడానికి అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. జారీ చేయు చివరి తేది: 26.02.2024 సా.17.00గం. వరకు. దాఖలుకు చివరి తేది: 27.02.2024 సా.16.00గం. వరకు. వెబ్‌సైట్ : www.tssouthernpower.com నుండి మొత్తం సమాచారాన్ని పొందవచ్చును. ఫ్యాక్స్ నం.08542-272798 మరియు ఫోన్ నం. 08542-272924, 273138.
సం/-. డివిజనల్ ఇంజనీర్ ఎలక్ట్రికల్, ఆపరేషన్ :: మహబూబ్‌నగర్.
DIPR.No. 10554-PP/CL/Advt/1/2023-24 తేదీ: 17.02.2024

విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు. అందుకే విద్యావంతుడు అజేయుడు.

-మాక్సింగోర్కి

# కొత్త సర్కారుకు తప్పని రిగ్గింగ్ భయం!

ఎన్నికల్లో అక్రమాలు జరగడం, అధికారంలోకి వచ్చేందుకు అవసరమైన అన్ని అడ్డదారులు తొక్కడం ఇటీవలి కాలంలో కొన్ని రాజకీయ పార్టీలకు అలవాటుగానే మారిపోయింది. లేదా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చి తాము అధికారంలోకి రావడం తద్వారా విపక్ష గొంతును నొక్కివేయడం వంటివి ప్రపంచదేశాల్లో కొత్తేమీకాదు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతాయని చెపుతూనే అవసరమైనన్ని అక్రమాలు ఎన్నికల్లో జరుగుతుండటం ఇటీవలికాలంలో మనం చూస్తూనేఉన్నాం. అయినప్పటికీ కూడా స్వపక్షంమేలు కోసమో, లేక పార్టీ మెజార్టీకోసమో కానీ అవసరమైనన్ని అడ్డదారులన్నీ తొక్కుతున్నారు రాజకీయ పార్టీల నాయకులు. భారత్‌లో కొంతవరకూ నియంత్రణాత్మక వ్యవస్థలు కొనసాగుతున్నా ప్రస్తుత ప్రభుత్వం విపక్షాలను తొక్కిపెట్టేందుకు కేంద్ర దర్యాప్తుసంస్థలను ప్రయోగిస్తోందన్న వాదన పెరిగింది. సరిగ్గా మన పొరుగుదేశం పాకిస్థాన్‌లో కూడా ప్రస్తుతం ఇదే విధానం అమలవుతోందన్న వాదన అక్కడ కూడా వినిపిస్తోంది. మాజీ ప్రధాని పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ పార్టీ అద్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ పదవి నుంచి దిగిపోవడంతోపాటు ఆయన ఇప్పుడు సుమారు 175కిపైగా వివిధ అవినీతి,అక్రమాలు, అవకతవకలు కేసులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల్లోపోటీకి అనర్హత వేటుపడినప్పటికీ స్వతంత్ర అభ్యర్థులుగా ఆయన మద్దతుదారులు తమ సత్తాను చాటిచెప్పారు.సుమారు వందకు పైగా స్థానాలు గెలిచి ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించింది. అయితే సంకీర్ణం వైపు అడుగులు వేయడం, పాక్ సైన్యం కూడా సంకీర్ణానికి మద్దతు ఇచ్చే సంకేతాలు ఇవ్వడంతోఇప్పుడు పాక్‌లో పాకిస్థాన్ ముస్లింలీగ్ నవాజ్‌పార్టీ, బేనజీర్‌భుట్టో స్థాపించిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీలు సంయుక్తంగా సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసాయి. అంతవరకూ బాగానే ఉంది.ఎన్నికల్లో భారీఎత్తున అవకతవకలు జరిగాయని సాక్షాత్తూ ఒక ఉన్నతాధికారి ఆరోపించారు. అంతేకాకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్, పాక్ సర్వోన్నత న్యాయస్థానం ప్రధానన్యాయమూర్తిలప్రమేయం ఉందని చేసిన ఆరోపణలు సంచలనం కలిగించాయి. రావల్పిండి మాజీ కమిషనర్ లియాఖత్ ఆలీ ఛత్తా వ్యాఖ్యలు ఇటీవలి కాలంలో పాకిస్థాన్‌ను కుదిపేసాయి. అందులోనూ అధికార కూటమిని ఇబ్బందుల్లోకి నెట్టాయనే చెప్పాలి. ఎన్నికల్లో భారీఎత్తున రిగ్గింగ్‌కు పాల్పడ్డారని, ఈవారంలో జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ మద్దతుదారులనే లక్ష్యంగా చేసుకుని రిగ్గింగ్‌కు పాల్పడినట్లు ఆరోపిస్తూ పెద్దఎత్తున నిరసనలకు దిగిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థులు నిజానికి గెలవాల్సిన నేతలని లియాఖత్ ఆలి ఛత్తా పేర్కొనడం అధికార కూటమికి చిక్కులు తెచ్చింది. ఈ అవకతవకలన్నింటికీ తానే బాధ్యత వహిస్తానని ఇందులో చీఫ్‌జస్టిస్, ప్రధాన ఎన్నికల కమిషనర్ల ప్రమేయం ఉందని మరీ ఆరోపించారు. దేశానికి వెన్నుపోటు పొడవడం అనేది తనకు నిద్రపట్టని అంశంగా మారిందని చెపుతూ ఈ అన్యాయానికి తాను శిక్షార్హుడినేనని తనతోపాటు ఈ రిగ్గింగ్‌లో ప్రమేయం ఉన్న అందరిని కూడా శిక్షించాల్సిందేనని అన్నారు. ఎన్నికల్లో అవకతవకలకుగాను తనపై భరించలేని ఒత్తిడి వచ్చిందని, ఒకదశలో ఆత్మహత్యచేసుకోవాలనిపించిందని చెప్పాడంటే పాకిస్థాన్ ఎన్నికల్లో మొత్తం రిగ్గింగ్ భారీ ఎత్తున జరిగిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎన్నికల్లో పిటిఐ మద్దతిచ్చినస్వతంత్రులు 101 మందికిపైగా గెలిచారు. 265మంది ఉన్న నేషనల్ అసెంబ్లీలో పిఎంఎల్ ఎన్,పిపిపిలు ఇతర స్థానాలను పంచుకోగా మరికొన్ని చిన్నపార్టీలకు కొన్నిస్థానాలు లభించాయి. వీటన్నింటినీ ఏకంచేసి నవాజ్‌షరీఫ్ సోదరుడు షెహబాజ్‌షరీఫ్ ప్రభుత్వం ఏర్పాటుచేసారు.అయితే ఇప్పుడు ప్రభుత్వమనుగడ ఎలా ఉంటుందన్నదే చిక్కుప్రశ్నగా మారుతోంది.సాక్షాత్తూ ఒక కమిషనర్‌స్థాయి అధికారిచేసిన ఆరోపణలకు విలువ లేదా? వీటిపై ప్రభుత్వ వ్యవస్థలు ఎలా స్పందిస్తాయి? పాక్ సుప్రీం చీఫ్‌జస్టిస్‌పైనే చేసిన ఆరోపణలకు ఆధారాలున్నాయా? వీటిపై ప్రభుత్వం ఏరీతిన స్పందిస్తుందన్నది ఇప్పుడు అంతుబట్టకుండా ఉంది. పిఎంఎల్,పిపిపి, ఎంక్యూఎం పార్టీలు మద్దతుతో ఏర్పడుతున్న సంకీర్ణ ప్రభుత్వంలో ఇప్పుడు ఈ ఆరోపణలకు బలంఉంటుందా అన్నదే ప్రశ్నార్థకంగా మారింది. పాకిస్థాన్‌లో గత పీటిఐ ప్రభుత్వ హయాంనుంచి కూడా ఎన్నికల నిర్వహణపై సందేహాలు మిన్నంటాయి.ఒకదశలో సైన్యం మళ్లీ పాలన పగ్గాలుచేపడుతుందన్న ఊహాగానాలు కూడా మెండుగా వచ్చాయి. అందుకు తగినట్లుగానే మొత్తం 13 పార్టీలు కూటమిగా ఏర్పడి నాటిప్రధాని క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్‌ను గద్దెదించేందుకు అవిశ్వాసం అస్త్రం ప్రయోగించి విజయం సాధించాయి.తమ ప్రభుత్వం కూల్చివేతలో విదేశీ శక్తుల ప్రచ్ఛన్న హస్తం ఉందని చెపుతూ వచ్చిన ఇమ్రాన్‌ఖాన్ తనవంతుగా పార్టీఉనికి,మనుగడకోసం పోరాటాలుచేస్తూనే ఉన్నారు. జైలునుంచే తన మద్దతుదారులను నిరసన ప్రదర్శనలు,ర్యాలీలో ఆందోళనలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపును అనుసరించి చేసిన ఎన్నికలప్రచారానికిఇమ్రాన్ పై సానుభూతి పవనాలు కురిసినట్లు ఫలితాలు స్పష్టం చేసాయి.ఎన్నికలు ముగిసి,ఫలితాలు వెలువడి కొత్తప్రభుత్వం ఏర్పాటవుతున్న తరుణంలో ఒక కమిషనర్ చేసిన ఆరోపణలు ఇప్పుడు పగ్గాలుచేపట్టే పాలకులకు శిరోభారాన్ని పెంచేసాయి. ప్రభుత్వాన్ని నడిపించనున్న ఈ కొత్త పాలకులు ఈఆరోపణలపై ఏరీతిన స్పందిస్తారోకానీ, భవిష్యత్తులో విమర్శలతోనే కాపురం చేయాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయనడంలోఎలాంటి సందేహంలేదు.

ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా! ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి.



ఐన్‌స్టయిన్

అదును తెలిసి వ్యవహరించటమంటే ఎంతో శ్రమను, సమయాన్ని, వ్యయాన్ని ఆదా చేయటమే.



ఆస్కార్‌వైల్డ్

# ప్రజావాక్కు



### ఎన్నికల బాండ్లు రహస్య బంధాలు

ఎన్నికలబాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. ఇది పారదర్శక ఎన్నికలకు, ఓటరు హక్కులకు,పార్టీల మధ్యలెవెల్ ప్లేయింగ్‌కూ ఊతమిచ్చే మంచితీర్పు.ప్రజాస్వామ్యప్రియులు ఆహ్వానించదగ్గ పరిణామం. కేంద్రప్రభుత్వంప్రవేశపెట్టిన ఎన్నికల బాండు విధానం ఎన్నికల్లో నల్లధనం ప్రవాహాన్ని అరికట్టడానికి అంటూ ప్రవేశపెట్టబడింది. అయితే ఆ గమ్యానికి పూర్తి వ్యతిరేక దిశలో దాని గమనం సాగుతూ వచ్చింది. స్టేట్ బ్యాంకు ద్వారా వ్యక్తులు, సంస్థలు బాండ్లు కొని వాటిని తమకు నచ్చిన పార్టీకి ఎన్నికల విరాళంగా ఇవ్వడం ఈ విధానం.వారిపేర్లు, తీసుకున్నపార్టీపేరు రహస్యంగా ఉంటుంది. ఆ వివరాలు ఎవరికీ తెలియకపోయినా, ప్రభుత్వానికి అంటే పాలక పక్షానికి తెలుస్తుంది. అంటే ఎవరు ఎవరికి విరాళాలు ఇస్తున్నారో పాలక పక్షానికి ఎరుక అని తెలిసిన వాళ్లు సాధారణంగా ప్రతిపక్షానికి ఇవ్వడానికి భయపడతారు. లేదా పాలక పక్షానికి ఇవ్వడానికే మొగ్గు చూపుతారు.ఒకప్పుడు కంపెనీ లాభాల్లో ఏడున్నర శాతానికి మించి విరాళాలు ఇవ్వకూడదని ఉండేది. ఆ నిబంధన ఎత్తేసిననష్టాల్లో ఉన్నకంపెనీ అయినాఇవ్వొచ్చు. ఎంతైనా ఇవ్వొచ్చు. వివరాలు చెప్పక్కరలేదు అని మార్చారు.

-డా.డి.వి.జి శంకరరావు, విజయనగరం

### అతి విశ్వాసం

నరేంద్రమోడీ మూడోసారి గెలుస్తున్నారని హాట్రిక్ పి.ఎమ్‌గా ప్రయాణం చేస్తారని, చాలా నమ్మకంతో చెప్పుకుంటున్నారు. ఎన్నికలు జరిగిపోయి నరేంద్రమోడీ ప్రధాని అయిపోయినట్టే మాట్లాడుతున్నారు. అయితే ముందు ముందు ఏం జరగనుందో ఓటరు మనసులో ఏముందో ఎన్నికల సమయం వచ్చేసరికి పరిస్థితులు ఎవరికి అనుకూలంగా ఉంటాయో ఎవరు చెప్పగలరు?

- మిథునం, హైదరాబాద్

### అందలమెక్కడమే లక్ష్యం

స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న ఆనాటి కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులు నిస్వార్థపరులు. త్యాగబావులు, ప్రాణాలనుపణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టినవారు ప్రజానాయకులు. ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్న వారు ఫక్తు రాజకీయ నాయకులు. పదవులు, అధికారం కోసం ఏమైనాచేసేవారు.ఇలాంటివారిని ప్రజలు తిరస్కరించాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకం

ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగవిరుద్ధమంటూ పేర్కొంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం. రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు, సమాచార హక్కు చట్టంకి వ్యతిరేకం అని తీర్పు ఇవ్వడం అభినందనీయం. ఆయా పార్టీలకు ఇచ్చే విరాళాల జాబితా ఓటర్లు తెలుపాలని పేర్కొనడం ప్రజాస్వామ్య బలోపేతానికి మార్గం సుగమం అవుతుంది. పాలక పార్టీకి అజ్ఞాత కార్పొరేట్ దాతలు నిధులు అందించేందుకు ఉద్దేశించిన చిత్తశుద్ధిలేని, అనాలోచిత పథకం ఈ తీర్పుతో పూర్తిగా రద్దు అయింది. ఈపథకం అవినీతిని చట్టబద్ధం చేస్తున్నందున ఎన్నికల బాండ్లను ఆమోదించబోదంటూ ప్రారంభంలోనే. కొన్ని పార్టీలు ప్రకటించడం జరిగింది. ఇతర పిటిషనర్లతో కలిసి ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంలో సవాలు చేసింది. ఎట్టకేలకు సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం అభినందనీయం. ప్రతి ఒక్కరూ ఈ తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ముందుంది మరో ఓటమి

కోరిక తీరకపోయినా అనుకున్నది జరక్కపోయినా మనిషి తీవ్ర నిరాశకు గురవుతారు. స్థిమితంగా ఉండలేడు. తలకిందులైపోతాడు. ఇలాంటి పరిస్థితుల్లోనే బి.ఆర్.ఎస్ పార్టీ ఉంది. శాసనసభ ఎన్నికల్లో ఓడిపోవటంతో ఆ పార్టీ నాయకులు అయోమయంలోపడిపోయారు. అందుకే కాంగ్రెస్ రెండు నెలలపాటున వారికి అయో మయంగా కనబడుతూ అంతా ఉల్టాపల్టాగా అనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఓడితే వారి పరిస్థితి ఇంకెంత దారు ణంగా ఉంటుందో!

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### అల్లరి మూకలను శిక్షించాలి

ఊరి పెద్దలు తప్పు చేసే పిల్లలను దండించే రోజులు రావాలి. అప్పట్లో పెద్ద తప్పులు చేస్తే ఊరి నుండి బయటకు పంపించేవారు. ఆ రోజులు మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాంటి రోజులే గొప్ప రోజులు. నేడు తప్పు చేసే పిల్లలను మందలించే పెద్దలు కరవైనారు. అందుకనే పిల్లలు అల్లరి రౌడీలుగా తయారవుతున్నారు. ప్రతిఒక్కరు గమనిస్తున్నారు. అల్లరి పిల్లలు మోటార్ బైక్ దొంగతనాలు చేయడం, పెట్రోలు దొంగతనాలు చేయడం, దారిలో ఆడవారి మెడలో చైన్ లాగి ఇబ్బందికి గురి చేయడం, దారిలో పోతున్న చదువుకునే ఆడపిల్లలను ఎగతాళి చేయడం అత్యధికంగా దారుణంగా ఉంది.

-కె. సుబ్బరాయుడు, కడప

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# జల జగడాలు రాజకీయ ప్రయోజనాల కోసమా?

**రాష్ట్రంలో కృష్ణాజలాల పంపిణీకి సంబంధించిన ఒప్పందాలన్నీ గత పదేళ్లకాలంలో తెరసా పాలనలో చేసుకున్నవేనంటూ రాష్ట్రనీటిపారుదల శాఖమంత్రివర్యులు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శాసనసభ ముందుంచడంతో పాటు తెలంగాణ శాసనసభ కె.ఆర్.బి.యమ్ నిర్వహణను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించే ప్రసక్తే లేదంటూ తీర్మానం చేసి పంపడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శంగా భావించడంతప్పదు.ఐతే ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యను పరిష్కరించే అత్యున్నత రాజ్యాంగ వేదికగా గుర్తించబడిన చట్టసభకు ప్రతిపక్షనేత హాజరై తమపార్టీ వాదనను సాక్ష్యాధారాలతో రుజువు చేసే ప్రయత్నం చేయకపోగా మరుసటి రోజు రాష్ట్రంలోని ఓ జిల్లా కేంద్రంలోతమ పార్టీ జరపబోతున్న బహిరంగ సభలో పాలు పంచుకోవడం ద్వారా ప్రభుత్వ తప్పిదాలను బద్ధలు కొడతామని చెప్పడం ప్రజల సమస్యల పరిష్కారంపట్ల చిత్తశుద్ధితో కాకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం చేస్తున్నట్లుగా భావించక తప్పదనే భావన సర్వత్రా వెల్లివిరుస్తోంది.**



డాక్టర్ నీలం సంపత్

రాష్ట్రంలో గత డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో పదేళ్ళపాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన ఉద్యమ పార్టీని వివిధ కారణాల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కుద్వారా తిరస్కరించి అదే పదేళ్ల క్రితం తెలంగాణ రాష్ట్రాన్ని రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేసిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అధికారాన్నిచ్చిన నేపథ్యంలో అసెంబ్లీలోపల, బయటఅధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఓ యుద్ధ వాతావరణం నెలకొన్న వైనం బహిరంగ రహస్యమే. ఆరు దశాబ్దాలుగా సమైక్యవాదుల పాలనలో చిక్కి పూర్తి వివక్షకు గురై అభివృద్ధికి నోచుకోని తెలంగాణ రాష్ట్రం ఉద్యమ పార్టీ నేతృత్వంలో గత పదేళ్లకాలంలో అభివృద్ధితో పరవళ్లుతొక్కుతూ బంగారు తెలంగాణగా రూపాంతరం చెందిందని ఆ పార్టీ వాదిస్తోంది. కాదు పరాయి పాలకుల పాలనలో కన్నా గత పదేళ్లపాటు కొనసాగిన బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ పూర్తిస్థాయి విధ్వంసానికి గురైనందునే చైతన్యవంతులైన రాష్ట్ర ప్రజలు వారిని తిరస్కరించి అధికారాన్ని తమకు అప్పగించినారంటూ కాంగ్రెస్ పార్టీ వాదిస్తోంది. తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రెండింటిని ఇప్పటికే అమలు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లో మిగతా గ్యారంటీలను గ్యారంటీగా అమలు చేస్తామని చేసినహామీకి వందశాతం కట్టుబడి వుంటామని కుండ బద్ధలు కొడుతోంది. ఈ క్రమంలో ప్రారంభమైన నూతన ప్రభుత్వం తొలి అసెంబ్లీలో రాష్ట్రంలోని వివిధ శాఖల్లో గత పదేళ్లకాలంలో ఉద్యమపార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, అందుకు ఉదాహరణగా ఆ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరంతోసహా ఇతర అనేకశాఖల్లో పెట్టిన పెట్టుబడులపై శ్వేతపత్రాన్ని విడుదల చేయడం గతంలో దీనికి ప్రతిచర్యగా విపక్షం సైతం బ్లాక్ పేపర్‌ని విడుదల చేయడంద్వారా తమను తాము సమర్థించుకుంటూ అధికారపక్షం ఎన్నికల్లో గెలుపుకోసం చేసిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర వాగ్దానాలను 420 వాగ్దానాలేనంటూ వాటిని నెరవేర్చాల్సిన బాధ్యతను ఇంకా నెరవేర్చడం లేదంటూ గోల చేస్తోంది. దానితోపాటు సభా నాయకుడ్ని శాసనసభలోపలా,బయటా పరుష పదజాలంతో దూషిస్తుండడంతో పాటు ఆ ప్రభుత్వం ఆరు నెలల్లో కూలిపోతుందని, మళ్లీ బి.ఆర్.యస్ పార్టీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందంటూ ఆ పార్టీముఖ్యనేతలు ఘోషిస్తుండడం ప్రజాస్వామ్యంలో ప్రజాభీష్టాన్ని అవమానించడమేననే సాధారణ సత్యం. దశాబ్దాల పాటు చట్టసభల్లో సభ్యులుగా కొలువు తీరినవారికి తెలియకపోవడం విషాదమేనని చెప్పక తప్పదు. రాష్ట్ర బడ్జెట్‌లో సింహభాగాన్ని ఆక్రమించుకొన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, కోట్ల రూపాలయల అవినీతి, ఆర్థిక వనరుల దుర్వినియోగాన్ని, అందులో ఉద్యమనేత కుటుంబ జోక్యాన్ని ఎత్తిచూపుతూ ఒకప్పుడు ప్రధాన ప్రతిపక్షంతోసహా, మేధావులకు,బుద్ధిజీవులకు సైతం దానిని సందర్శించే వీలు లేకపోయిందని సత్యం లోకవిధితమే.కానీ నేడు పారదర్శకతకు పెద్దపీట వేస్తున్న రాష్ట్రపరిషత్తు సభ్యులతోపాటు ఎన్నికల్లో గెలిచి తమ ప్రతినిధులను చట్టసభలకు పంపలేని రాజకీయ పార్టీలు సైతం కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనలో పాలు పంచుకోవాలని ఆహ్వానాన్ని అందించడం గమనార్హం. ఈ చర్యలకు ప్రతిచర్యగా ప్రధాన ప్రతిపక్షం తెలంగాణ ప్రజల నీటి అవసరాలకు గండి కొట్టి విధంగా నేటి రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జలాల పంపణీలో




తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరగడానికి ఆస్కారంకలిగే ప్రజల నీటి అవసరాలకు గండికొట్టే విధంగా నేటి రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణలో రాష్ట్రానికి అన్యాయం జరగడానికి ఆస్కారం కలిగే విధంగా కె.ఆర్.బి.యమ్ నిర్వహణను బేషరతుగా కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ రహస్య ఒప్పందాలు చేసుకున్నదంటూ ఆరోపణలు ప్రారంభించింది. ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు నదీ జలాలకొరతలో సతమతమయ్యే ప్రమాదం ముంచు కొస్తుందంటూ గగ్గోలుపెడుతోంది.రాష్ట్రంలో కృష్ణాజలాల పంపిణీకి సంబంధించిన ఒప్పందాలన్నీ గత పదేళ్లకాలంలో తెరసా పాలనలో చేసుకున్నవేనంటూ రాష్ట్రనీటిపారుదల శాఖమంత్రి వర్యులు అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శాసన సభ ముందుంచడంతో పాటు తెలంగాణ శాసనసభ కె.ఆర్.బి.యమ్ నిర్వహణను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించే ప్రసక్తే లేదంటూ తీర్మానం చేసిపంపడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శంగా భావించడంతప్పదు.ఐతే ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యను పరిష్కరించే అత్యున్నత రాజ్యాంగ వేదికగా గుర్తించబడిన చట్టసభకు ప్రతిపక్షనేత హాజరై తమపార్టీ వాదనను సాక్ష్యాధారాలతో రుజువు చేసే ప్రయత్నం చేయకపోగా మరుసటి రోజు రాష్ట్రంలోని ఓ జిల్లా కేంద్రంలోతమ పార్టీ జరపబోతున్న బహిరంగ సభలో పాలుపంచుకోవడం ద్వారా ప్రభుత్వ తప్పిదాలను బద్ధలు కొడతామని చెప్పడం ప్రజల సమస్యల పరిష్కారంపట్ల చిత్తశుద్ధితో కాకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం చేస్తున్నట్లుగా భావించక తప్పదనే భావన సర్వత్రా వెల్లివిరుస్తోంది. మరోవైపు నేడు రాష్ట్రంలో,దేశంలో అమలులోవున్న రాజ్యాంగ నిబంధనల ననుసరించి ఒకసారి ఎన్నికల్లో గెలిచిన రాజకీయపార్టీ ఏదైనా నిస్సందేహంగా ఐదేళ్లపాటు అధికారంలో కొనసాగే వెసులుబాటు వున్నప్పటికీ దానిని తోసిరాజని ఈ రాష్ట్రంలోని ప్రధాన పక్షంతో సహా పొరుగు రాష్ట్రపార్లమెంట్ సభ్యుడొకరు ఈ ప్రభుత్వం ఏడాది లోపే కూలిపోతుందని ప్రకటన చేయడం భారత రాజ్యాంగాన్ని, ఎన్నికల కమిషన్‌ను అపహాస్యం చేసేదిగా భావించక తప్పదు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఆనాటి ఉద్యమనేత ఉపయోగించిన భాష ఉద్యమంలోపాలు పంచుకోవడానికి ప్రజలను సిద్ధం చేయడానికి ఎంతగానో ఉపయోగపడిందని అంగీకరించకతప్పదు.ఐతే ఆశ్చర్యకరంగా ఈధోరణి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పలు సందర్భాల్లో ఇటు రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీ నేతలను, అటు కేంద్రంలో మంత్రులనేకాదు.సాక్షాత్తు ప్రధానమంత్రిని సైతం ఉటంకిస్తూ ఉపయోగించేవరకూ దారితీసింది. దేశంలో ఉవ్వెత్తున ఎగసిపడిన రైతాంగ పోరాటంతోపాటు వరిధాన్యం కొనుగోలుపట్ల మన రాష్ట్రానికే చెందిన పార్లమెంటు సభ్యుడు, కేంద్ర మంత్రి నిష్క్రియాత్మక వైఖరిని ప్రశ్నిస్తూ ఆనాటి ముఖ్యమంత్రి ఉపయోగించిన ఓ అభ్యంతరకరమైన పదం కృష్ణాజలాల పంపిణీకి సంబంధించి కె.ఆర్.బి.యమ్ నిర్వహణను రాష్ట్ర ప్రజల ఆసక్తికి భంగం కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో ఒప్పందాలను చేసుకుందనే ఆరోపణల నేపథ్యంలో నేటి ముఖ్యమంత్రి నోటినుండి ఎలాంటి సవరణలు లేకుండా యధాతథంగా అదే పదం జాలువారడం జరిగింది.దీనికి స్పందనగా ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రభుత్వ విప్‌గా,ఎంపీగా పని చేసిన బిఆర్ఎస్‌కు చెందిన ఓ యువ రాజకీయ నాయకుడు ఓ ప్రెస్‌మీట్లో మాట్లాడుతూ అదే పదాన్ని అత్యంత పరుష పదజాలంలో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిని దూషించిన వైనంతో పాటు ఆయన గతంలో ఓ ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్‌లో చర్చాగోష్ఠి సందర్భంగా ప్రత్యర్థిపై విరుచుక పడిన సంఘటనను గుర్తుకు తెచ్చుకోవడం ద్వారా బుద్ధి జీవులేకాదు సామాన్య ప్రజలు సైతం ఆ భాషని అసహ్యించుకుంటున్నారు.ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో బహిరంగ సభల్లో, ప్రెస్‌మీట్లలో అధికార విపక్షపార్టీలకు చెందిన నాయకులు ఉపయోగిస్తున్న భాషను తప్పుపడుతూ కవులూ,సాహితీవేత్తలూ, బుద్ధిజీవులు అలాంటి అత్యంత అభ్యంతరకరమైన భాషను ప్రజాజీవనంలో నేతలు కొనసాగుతున్న వారెవ్వరూ ఉపయోగించకూడదంటూ తీవ్రంగా ఖండించడం గమనార్హం.మరోఅడుగు ముందుకేసి పత్రికలు,ప్రసారాల సాధనాలు సైతం నాయకులు ఉచ్చరిస్తున్న సదరు భాషను ప్రచురించకుండా, ప్రసారం చేయకుండా నిషేధించాల్సిందేనని చేసిన ప్రతిపాదన అభినందనీయమే ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో సామాన్య ప్రజలు సైతంవారిని ఈసడించుకుంటూ సదరు రాజకీయ నాయకులను నిర్ద్వంద్వంగా ప్రజా జీవనం నుండి వెలివేస్తారో లేదో కాలమే తేల్చిచెప్పాల్సి వుంది. ●

# పాక్‌లో ప్రభుత్వం మూన్నాళ్ల ముచ్చటేనా!


కనుమ ఎల్లారెడ్డి

మన పొరుగున ఉన్న దాయాది దేశం అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. మనం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనుసరిస్తే,దానికి విరుద్ధంగా పాక్‌లో సైన్యం పెత్తనం ఉంది. సైన్యానికి అన్ని అధికారాలు ఇవ్వటంతప్పు. అధ్యక్షుడే సైన్యాధికారి అయినా భారత్‌లో ప్రభుత్వ ఏర్పాటులో అధ్యక్షుడు ఎక్కడా జోక్యం చేసుకోడు. మెజారిటీ పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తాడు. అంతేకానఈ పాక్‌లో పేరుకు ప్రధాని అయినా అంతా సైన్యం అజమాయిషీలో జరుగుతుంది. ప్రస్తుతం పాక్‌లో ఎన్నికలు జరిగినా ఏ పార్టీకి సుస్పష్టమైన అధిక్యత లభించలేదు. పోటీ చేసిన ప్రధాన పార్టీలకు, మాదే అధికారం అని చెబుతున్న పార్టీలకు చుక్కెదురైంది. ఎన్నికల సర్వేలు పి.యం.యల్-యన్ పార్టీదే అధికారం అని చెప్పినా అది ఫలించలేదు. ఆ పార్టీకి కేవలం 75 స్థానాలే వచ్చాయి. ఫలితంగా ఇది ఇతర పార్టీలపై ఆధారపడవలసి వస్తోంది. ఈ దిశలో ఇమ్రాన్ పార్టీ 101 స్థానాలు గెలవడం గమనార్హం. అతిపెద్ద పార్టీఅదే. వాస్తవానికి ఇమ్రాన్‌పార్టీకి పి.పి.పి మద్దతు ఇచ్చి వుంటే పరిస్థితి మరోలాగా ఉండేది. కానీ అన్ని పార్టీలు ఇమ్రాన్ నేతృత్వంలోని తెహ్రీకు ఏ ఇన్సాఫ్ పార్టీని దూరం పెట్టాయి. ఆ పార్టీలు పాక్‌ను ఏ విధంగా సంక్షోభం నుంచి గట్టెక్కియాలి అని ఆలోచించడం లేదు అన్నట్లు కనిపిస్తోంది. అధికారం చేపట్టాలని ఆ పార్టీలు ఆసక్తి కనబరుస్తున్నాయి. పాక్‌లో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచినా అది ఎక్కువ కాలం మనజాలదు. అది తెలిసే నావాజ్ షరీఫ్ ప్రధాని పదవిపై ఆసక్తి కనపరచక అతని సోదరుడు అయిన షాబాజ్ షరీఫ్‌ను ప్రధాని చేయాలి అని ప్రతిపాదించాడు. ఇది కేవలం లోగుట్టే. నిజానికి నవాజ్ షరీఫ్ గద్దెనెక్కడం అటు బిలావల్ భుట్టో జర్దారీకి ఇష్టం లేదు. అందుకే తెరపైకి నవాజ్ తన సోదరుడిని ఎంపిక చేశాడు అనేది నిజం.సంకీర్ణం పాక్‌లో ఎక్కువ కాలం ఉండలేదు. మళ్లీ ఎన్నికలు రావచ్చు అనే సంకేతాలు కనిపిస్తున్నాయి. అదే నవాజ్‌కు కావాల్సింది.ఈసారి ఎన్నికల్లో మెజారిటీ సాధించవచ్చని అతని ఆలోచనగా ఉంది. ఇప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా పార్టీలను బుజ్జగించడం, వారి కోరికలు తీర్చడం, కుర్చీని కాపాడుకోవడంతోనే కాలం సరిపోతుంది. ఇంకా దేశ సంక్షేమం, పౌరుల క్షేమం గురించి ఆలోచించే సమయం ఉండదు. అది ఎప్పటికైనా విదేశీ సహాయం ఆర్జించవలసిందే.ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ధనవంతులు కాలం నెగ్గుకొస్తున్నారు. కాని సామాన్యులు గడ్డుస్థితిని ఎదుర్కొంటున్నారు.పెరిగిన నిత్యావసరాలు ఒక కొలిక్కి రావడం లేదు. భారత్ అన్ని రంగాలలో ముందంజలో ఉంటే అది చూసి పాక్ తాళలేకపోతోంది. అందుకే భారత్ సహాయం కోరడంలేదు.పాక్ ఎక్కువగా అమెరికా,చైనాలపై ఆధారపడుతోంది.అమెరికా కంటే చైనా పైఎక్కువగా ఆధారపడింది. మా పార్టీ అధికారంలోకి వస్తేపాక్‌లో సంస్కరణలు మొదలుపెడతామని, సంక్షోభం నుంచి సంక్షేమ బాట పయనిస్తామని, దౌత్య మార్గాల ద్వారా దేశాల సహాయసహకారాలు తీసుకుంటామని భారత్ అని చెప్పక దేశాలు అనే మాట ఉపయోగించడంఅంటే పరోక్షంగా భారత్ సహాయం లభిస్తుందనే.ఒంటరిగా మెజారిటీ సాధిస్తేనే ఏపార్టీ అయినా దేశాభివృద్ధిపై, ప్రగతిపైదృష్టి పెడుతుంది. పాక్‌లో సంకీర్ణం ఎక్కువ కాలం మనుగడ సాగించలేదు.కారణం ఏమంటే నాయకులు భావాలు,ధోరణి అభిప్రాయాలు రకరకాలుగా ఉంటాయి. ఒకవేళ సంకీర్ణ ప్రభుత్వం నిర్ణీతకాలం వరకుఉంటే దేశానికి క్షేమం.కాని ఐదేళ్లు ఉంటుందా? మున్నాళ్ల ముచ్చటనా అనేది త్వరలోనే తెలుస్తుంది. ●

# సమాజంలో కుల వ్యవస్థ అంతర్భాగం!

పాకల శంకర్ గౌడ్

కులం అనేది సమాజంలోని వ్యక్తులను వివిధ సామాజిక దొంతరలుగా విభజించే వ్యవస్థ. కులవ్యవస్థ వ్యక్తి పుట్టుకతో నిర్ణయించబడిన వర్గ నిర్మాణం.వ్యక్తిగత జీవనశైలి ద్వారా సాధించే సామాజిక గౌరవం ద్వారా కులం ప్రాథమికంగా నిర్వచించబడుతుంది. భారత ప్రభుత్వం పార్లమెంటులో తెలిపిన వివరాల ప్రకారం దేశంలో 3000 కులాలు 25000 ఉపకులాలు ఉన్నాయి. నిజానికి భారతదేశంలో పనిచేస్తున్న కుల వ్యవస్థను జాతి అంటారు.సామాజిక చారిత్రక సిద్ధాంతం ప్రకారం భారతదేశంలో కులవ్యవస్థ ఆర్యుల రాకతో ప్రారంభమైంది. భారతదేశం మొట్టమొదటిసారిగా 1872లో జనాభా లెక్కలు ప్రారంభం అయ్యాయి.సామాజిక ఆర్థిక, కులగణన -ఎస్ఇ సిసి మొట్టమొదట 1931లో నిర్వహించారు. ఇది గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని భారతీయ కుటుంబాల ఆర్థిక స్థితుగతులపై సమాచారాన్ని సేకరించడం, లేమి సూచికలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. 1941లో కూడా కులగణన చేయాలనే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించిన సమాచారం సేకరించింది. కానీ రెండో ప్రపంచ యుద్ధంవల్ల ఆ సమాచారాన్ని బయటపెట్టలేకపోయింది.1951 తర్వాత జాతీయ ఐక్యతను పెంపొందించడానికి కులగణన సేకరణను నిలిపివేయాలనీ అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. 1951నుండి 2011 వరకు స్వతంత్ర భారతదేశంలోని ప్రతీ జనాభా గణనలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన సమాచారం సేకరించి ప్రచురించారు. దేశవ్యాప్తంగా బిసిలు 52శాతం ఉన్నారన్న మండల్ కమిషన్ రిపోర్ట్‌కూడా 1931 కులగణనన ఆధారంగా చేసుకుని చేసినవే. రిజర్వేషన్లు 50 శాతం ఉన్నారన్న మండల్ కమిషన్ రిపోర్ట్‌కూడా 1931 కులగణనన ఆధారంగా చేసుకుని చేసినవే. రిజర్వేషన్లు 50% దాటకూడదని నిబంధన దృష్టిలో ఉంచుకొని ఓబిసిలకు 27శాతం రిజర్వేషన్లను మండల్ కమిషన్ సిఫారసు చేసింది. నేషనల్ శాంపిల్‌సర్వే 2011-12 లెక్కల ప్రకారం అగ్ర కులాలతో పోల్చినప్పుడు బీసీఎస్సీ ఎస్టీ చాలా వెనుకబడిన వారు ఉన్నారని తెలుస్తుంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2016-17 ప్రకారం దేశంలో 28 శాతం ప్రజలు మల్టీనైడైమన్షనల్ పార్టీ పరిధిలో ఉన్నారు. ఎస్టీలు 50%ఎస్సీలు 33% ఓబీసీలు27% పేదరికంలో ఉన్నారు. నేషనల్ శాంపిల్ సర్వే 2017-18 ప్రకారం విద్యారంగంలో ఎస్టీలు 3% ఎస్సీలు 4% ఓబిసిలు 6జనరల్ క్యాటగిరి 12 % గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్స్‌లో జనరల్ కేటగిరీ 3% ఓబిసిలో 1% మాత్రమే ఉన్నారు. ఉపాధి రంగం జనరల్ కేటగిరిలో 30%ఓబిసిలో 20%



ఎస్టీలు 12శాతం మాత్రమే స్థిరమైన ఉద్యోగాలు పొందుతున్నారు. రోజువారి కూలీలు ఎస్టీలు 29% ఎస్సీలు 38% ఓబీసీలు 20% జనరల్ కేటగిరీలో 11% మాత్రమే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 2021 లెక్కల ప్రకారం 52.7% మంది జనరల్ కేటగిరి చెందిన వారే ఉన్నారు. అందులో కూడా అధిక వేతనం అందుకునే ఉన్నత ఉద్యోగాల్లో 64% పైగా జనరల్ కేటగిరి వారు ఉన్నారు. ఈ గణాంకాలన్నీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సంస్థలు అధికారికంగా వెల్లడిం చినవే వీటిని క్షణ్ణంగా పరిశీలిస్తే అన్నిరంగాల్లో జనరల్ కేట గిరి వారితో పోల్చితే ఓబీసీలు ఎస్సీ ఎస్టీలు ఆర్థికంగా సామాజికంగా చాలా వెనుకబడ్డారని అర్థమవుతుంది. భార తీయ సమాజం సమగ్ర చిత్రాన్ని రూపొందిచాలన్న, సమా జంలో గల సామాజిక ఆర్థిక వెనుకబాటుతనాన్ని నిర్మూలిం చి అసమానతలు తగ్గించాలన్నా, దేశంలో కుల నిర్మూలన చేయాలన్నా వనరుల సమానపంపిణీ, పథకాల రూపకల్పనకు కులాల సమగ్ర సమాచారం అవసరం.ఆర్టికల్ 340 ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితులను పరిశోధించడానికి, ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలు సంబంధించి సిఫార్సులు చేయడానికి ఒక కమిషన్‌ను నియమించాలని ఆదేశించింది. 2018లో పార్లమెంట్ సాక్షిగా అప్పటి రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత కులగణనను వ్యతిరేకిస్తుంది.2021లో పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం రాబోయే జనాభా గణాల్లో ఎస్సీ ఎస్టీకుల గణన మాత్రమే చేస్తామనిస్పష్టం చేసింది. ఓబీసీలు కులగణన చేయబోమని స్పష్టంగా తెలియజేసింది.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లోతాము గెలిస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని బీసీల రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. 2011లో యుపిఎ హయాంలో కులగణన కోసం ప్రణాళికలు తయారుచేసే నిధులు కూడా కేటాయించింది. వామపక్ష పార్టీలైన సిపిఐ సిపిఎంలు కులగణ మద్దతుగా తీర్మానాలు చేశాయి.తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేస్తామని ప్రకటించారు. బీహార్ రాష్ట్రం జనవరి 2023లో మొట్టమొదట కులగణన చేసి ఫలితాలను ప్రకటించిది.రాష్ట్ర జనాభాలో మూడింట రెండు వందుల (63%) మంది 'వెనకబడిన' వర్గాలకు చెందిన వారున్నారని సర్వేలో తేలింది. కులగణన వల్ల సమాజంలో కుల వ్యవస్థనుబలోపేతం అవుతుందని,కులాల వారిగా ప్రజలను వర్గీకరించడం అంటే వ్యక్తిగత హక్కులు హరించడమే అని, కులాలను నిర్వచించడం కష్టమని ఇది సమాజంలో గందరగోళం,వివాదాలకు దారితీసి దేశ సమగ్రతకు భంగం కలిగిస్తుందనే వాదన కూడాఉంది.కుల గణనకు అనుకూలంగా, వ్యతిరేకంగా వాదనలు ఉన్నప్పటికీ, సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడానికి, వనరుల సమాన పంపిణీని నిరాధరించడానికి వెనుకబడిన కులజనాభా సమాచారం అవసరం. సమగ్రకులాల సమాచారం సామాజిక అసమానతలను పరిష్కరించడంలో,సమానత్వ సమాజాన్ని రూపొందించడంలో సహాయపడుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కులాల వివరాలు సేకరించింది. దీనికి చట్టబద్ధత లేకపోవడంతో న్యాయస్థానంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనపై చట్టం చేసి సర్వే ప్రారంభించాలి. ●

# కాంగ్రెస్‌నుంచే జార్ఖండ్ సిఎంకు తలపోటు!



## ఎనిమిది మంది ఎమ్మెల్యేలు నిరసనగళం

**రాంచి, ఫిబ్రవరి 18:** జార్ఖండ్‌లోమరోసారి రాజకీయ సంక్షోభం తలెత్తే అవకాశాలున్నాయి. మంత్రివర్గంలో చోటు ఆశించి భంగపడిన ఎనిమిది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీకి చేరడంతో మళ్లీ కథ మొదటికి వచ్చింది. జార్ఖండ్ సిఎం చంపై సోరెన్‌కు కొత్త తలనొప్పి వచ్చిపడింది. తమ డిమాండ్లుపూర్తికాకపోతే బడ్జెట్ సమావేశాలకు కూడా తాము హాజరుకాబోమని కొందరు ఎమ్మెల్యేలు హెచ్చరించడంతో జార్ఖండ్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఇడి కేసులో అరెస్ట్‌కావడానికి కొద్దిసేపటిముందే జార్ఖండ్ సిఎం పదవికి హేమంత్‌సోరెన్ రాజీనామాచేయడం ఆ తర్వాత చంపైసోరెన్ నేతృత్వంలో కొత్తసర్కారు జార్ఖండ్‌లో కొలువుదీరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సిఎం చంపై సోరెన్ మంత్రివర్గ విస్తరణచేసారు. మంత్రిపదవులు ఆశించి భంగపడ్డ కాంగ్రెస్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. జెంఎం, కాంగ్రెస్, ఆర్జేడి పార్టీలకూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. కొత్తగా ఏర్పడిన మంత్రివర్గంలో జెంఎంఎంపార్టీకి చెందిన నలుగురు మంత్రులను తొలగించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్‌చేస్తున్నారు. ఈనెల 23 నుంచి ప్రారంభం అయ్యే శాసనసభ సమావేశాలుకూడా బహిష్కరిస్తామని సుమారు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చంపైసోరెన్‌కు అల్టిమేటమ్ ఇచ్చారు. అంతేకాకుండాఎనిమిది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీ హైకమాండ్ వద్ద తమ నిరసన వ్యక్తం చేయాలని ఎమ్మెల్యేలు నిర్ణయించారు. జెంఎంఎంకు చెందిన ఆలంగిర్ ఆలమ్, రామేశ్వర్ ఒరోన్, బన్నాగుప్తా, బాదల్ పత్రలేఖ్‌లకు ఇటీవలే చంపై సోరెన్ తన కేబినెట్‌లో స్థానం కల్పించారు. ఈ నలుగురిపేర్లను ప్రకటించిన వెంటనే కాంగ్రెస్‌ఎమ్మెల్యేలు హెచ్చరికలుచేసారు. వారికి మంత్రిపదవులు ఇస్తే రాజ్‌భవన్‌లో జరిగే ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరిస్తామని హెచ్చరించారు. సంకీర్ణ ప్రభుత్వానికి 476 మంది ఎమ్మెల్యేల మద్దతుండగా వారిలో 29 మంది జెంఎంఎం ఎమ్మెల్యేలు ఉన్నారు. మరో 17 మంది కాంగ్రెస్, ఆర్జేడిపార్టీలకు చెందినవారున్నారు. మొత్తం జార్ఖండ్ అసెంబ్లీలో 81 స్థానాలంటే 47 మంది ఎమ్మెల్యేల మద్దతుతో చంపై సోరెన్ అధికారంలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ నేత గులాం అహ్మద్‌మిర్; జార్ఖండ్ ఫిసిసి చీఫ్ రాజేష్ అసంతృప్తి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సముదాయించే పనిలో ఉన్నారు. తమకు ఒక్కోడివిజన్‌నుంచి మంత్రిపదవికావాలని అసంతృప్త కాంగ్రెస్ ఎమ్మెల్యే కుమార్‌జైమంగళ్ స్పష్టంచేసారు. జార్ఖండ్‌లో ఐదు డివిజన్లను తాము కవర్‌చేస్తామని ఒక వ్యక్తికి ఒకేపదవి అన్న నిబంధన అమలుచేయాలని కోరారు. ఆలంగిర్‌ఆలం మంత్రివర్గంలో ఉంటే సీఎల్పీ పదవిని వదులుకోవాలని అన్నారు. రాష్ట్రకేంద్ర నాయకత్వం తమ మాటపట్టించుకోకపోతే రాజస్థాన్‌లోని జైపూర్‌కువెళ్లిపోతామని మరో ఎమ్మెల్యే అనూప్‌సింగ్ చెప్పారు. ఇప్పటికే 12 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ హైకమాండ్:కు లిఖితపూర్వకంగా డిమాండ్లకు సంబంధించిన లేఖను అందించారు.



# నంబర్‌వన్ పాపులర్ సిఎంగా నవీన్ పట్నాయక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** దేశంలో అత్యంత పాపులారిటీ ఉన్న ముఖ్యమంత్రుల జాబితాలో ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్ అగ్రస్థానంలో నిలిచారు. ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ ఒకర్యాంకు దిగువకుచేరారు. ఒక ఆంగ్లపత్రిక సర్వేలో ఆసక్తికర అంశాలు వెల్లడి అయ్యాయి. భారత్‌లో అత్యధిక కాలం సిఎంగా ఉన్న నవీన్ పట్నాయక్ 562.7శాతం ప్రజాదరణతో అగ్రస్థానంలో ఉన్నారు. 2000నుంచి ఆయన ఈ పదవిలో కొనసాగుతున్నారు. 51.3శాతం పాపులారిటీతో ఉత్తరప్రదేశ్ సిఎం ఆదిత్యనాథ్ రెండోస్థానంలో ఉన్నారు.

2017 నుంచి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. అసోం సిఎం హిమంత బిశ్వశర్మ 48.6 శాతం ప్రజాదరణతో మూడోస్థానంలో ఉన్నారు. 2021లో ఆయన బాధ్యతలు చేపట్టారు. 42.6శాతంతో గుజరాత్ ముఖ్య మంత్రి భూపేంద్రపటేల్ నాలుగోస్థానంలో నిలిస్తే త్రిపుర సిఎఓం మాణిక్‌సాహా 41.4శాతం ప్రజాదరణతో ఐదోస్థానంలో నిలిచారు. 2016లో కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరిన సాహా 2022లో సిఎం పీఠం ఎక్కారు.



## ఆధార్‌ను డీయాక్టివేట్ చేస్తోన్న కేంద్రం

### బెంగాల్ సిఎం మమత ఫైర్

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 18:** బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికలకుముందు పశ్చిమబెంగాల్‌లో ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేస్తోందని సిఎం మమతా బెనర్జీ ఆరోపించారు. దానివల్లప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరనీయడంలేదని విమర్శించారు. భీర్‌భూమ్‌జిల్లాలో నిర్వహించిన ఒక ప్రజాపంపిణ కార్యక్రమంలో సీఎం మమతా ఈమేరకు మాట్లాడారు. ఆధార్‌కార్డు లేకపోయినా లబ్దిదారులకు తమ ప్రభుత్వ పథకాలను అందిచేస్తామని స్పష్టంచేసారు. మీరు జాగ్రత్తగా ఉండాలని, బెంగాల్‌లోని అనేక జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధార్‌కార్డులను డీయాక్టివేట్ చేస్తోందని, ప్రభుత్వ పథకాలతో వాటిని డీలింక్ చేస్తోందని అన్నారు. అయితే ఏ ఒక్క లబ్దిదారుడికి కూడా సంక్షేమఫలాలను దూరంచేయబోమని దీదీ అన్నారు. హరియాణా, పంజాబ్‌లలో రైతులు చేపడుతున్న ఆందోళనలు ప్రస్తావిస్తూ బెంగాల్‌లోని అన్నిదాతలకు ఎటువంటి సమస్యలు లేవని చెప్పారు. కర్షకుల నిరసనకు సెల్యూట్‌చేస్తున్నానని వారిపై దాడులను ఖండిస్తున్నానని తెలిపారు.

# పాక్ ఎన్నికల్లో రావల్పిండి రగడ



## దేశవ్యాప్తంగా 'ఎక్స్' సేవలు బంద్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 18:** పాక్ ఎన్నికల్లో భారీగా రిగ్గింగ్ జరిగినట్లు ఆరోపిస్తూ.. సీనియర్ అధికారి రాజీనామా చేయడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. దీంతో సోషల్ మీడియాపై అప్రకటిత ఆంక్షలు అమలవుతున్నాయి. ఎన్నికల్లో అక్రమాల వ్యవహారంలో ఏకంగా సిఇసి, సిజె హస్తం ఉందని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఆ దేశ ఎన్నికల కమిషన్ వీటిని తోసిపుచ్చింది. వీటిపై దర్యాప్తు చేయడానికి ఓ అత్యున్నత స్థాయి కమిటీని ఎన్నికల కమిషన్ నియమించింది. ఈ అంశంపై చర్చించేందుకు జరిగిన సమావేశంలో ఇసి సికిందర్ సుల్తాన్ రజా పాల్గొన్నారు. దర్యాప్తు నిమిత్తం ఏర్పాటు చేసిన కమిటీ ఆయా జిల్లాల్లోని ఎన్నికల అధికారుల వాంగ్మూలాలను నమోదు చేసుకొని మూడు రోజుల్లో నివేదికను ఎన్నికల కమిషన్‌కు అందజేయనుంది.

మరోవైపు ఈ ఆరోపణలను రావల్పిండి కమిషనర్ సయిఫ్ అన్వర్ జప్పా పూర్తిగా తోసిపుచ్చారు. తమ ప్రాంత ఎన్నికల్లో కేవలం సమన్వయం వరకే పరిమితం అవుతుందన్నారు. ముఖ్యంగా సైనిక నాయకత్వం కొలువుదీరి ఉండే రావల్పిండిలో దాదాపు 13 మంది అభ్యర్థులను బలవంతంగా విజేతలుగా ప్రకటించామని రావల్పిండి మాజీ కమిషనర్ లియాఖత్ అలి ఛత్తా ఆరోపించడం సంచలం సృష్టించింది.

**'ఎక్స్' సేవలకు అంతరాయం**

పాకిస్థాన్‌లో సామాజిక మాధ్యమం 'ఎక్స్' సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిందని నెట్‌బ్లాక్స్ అనే సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం ఎన్నికల అవకతవకలపై దేశ వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో ఈ పరిస్థితి తలెత్తడం గమనార్హం. ఎన్నికల్లో అవకతవకలపై ఓ సీనియర్ అధికారి రాజీనామా చేసిన తర్వాత ఇలా జరిగిందని ఆ సంస్థ వెల్లడించింది. ఈసారి ఎన్నికల్లో ఇమ్రాన్‌ఖాన్ నాయకత్వంలోని పిటిఐ మద్దతున్న 93 మంది అభ్యర్థులు అత్యధికంగా విజయం సాధించారు. వాస్తవానికి తమకు పూర్తి మెజార్టీ వచ్చినా.. ఫలితాలను ప్రకటించకుండా జాప్యం చేసి ఆపై తారుమారు చేశారని ఆరోపించారు. తాజాగా వీటిపై పిటిఐ ఆందోళనలు చేపట్టింది.

# రష్యాలో పుతిన్ విమర్శకుల అంతుబట్టని మరణాలు!



**మాస్కో,ఫిబ్రవరి 18:** ప్రతిపక్ష నేత అలెక్సీ నవాల్ని మృతి ఇపుడుప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది ఆయన మృతికి పుతిన్ కారణమని ఆయన భార్య మద్దతురుల సహా అమెరికా, కెనడాదేశాలు ఆరోపించాయి. మరోవైపు రష్యాలో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు వరుసగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత మిస్టరీగా మారింది. పుతిన్ హయాంలో అనుమానాస్పద రీతిలోమృతిచెందిన వారు కోకొల్లలుగా ఉన్నారు. వారిలో ముఖ్యులు ఒకప్పుడు పుతిన్‌కు విధేయులు కూడా ఉన్నారు. రష్యన్ ఫెడరల్‌సెక్యూరిటీ ఏజెంట్‌గా పనిచేసిన అలెగ్జాండర్ లిట్వినెంకో 1999 మాస్కో అపార్టుమెంట్ బాంబు దాడులకు పుతిన్ కారణమని ప్రశ్నిస్తూ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించేవారు. 2006లో లండన్‌లో ఇద్దరు రష్యన్ ఏజెంట్లతో కలిసి టీ తాగిన తర్వాత ఆయన మరణించారు. అలెగ్జాండర్ తాగిన టీలో విషం కలిపారన్న వాదనలు అప్పట్లో వినిపించాయి. కిరాయి సైన్యంగాపేరుపొందిన వాగ్నార్ గ్రూప్ అధినేత యెవగినీ ప్రిగోజిన్ పుతిన్‌పై తిరుగుబాటుతో అంతర్జాతీయంగా పాపులర్ అయ్యాడు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో ఈ గ్రూప్ కీలకంగా ఉంది. గత ఏడాది చివరిలో రష్యా సైనిక నాయకత్వంపై ప్రిగోజిన్ తిరుగుబాటుచేయడం సంచలనం కలిగించింది. దీనిపై వెనక్కితగ్గిన ఆయన బెలారస్‌లో ఆశ్రయం పొందారు. పుతిన్ ప్రిగోజిన్‌మధ్య గొడవ సద్దుమణిగిందని బెలాంస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో ప్రకటించారుకూడా ఆ తర్వాత కొద్దిరోజులకే ప్రిగోజిన్ విమాన ప్రమాదంలో మరణించారు. పైలెట్లు సహా ఆతడి అంగరక్షకులు పదిమంది ఈ ప్రమాదంలో మరణించారు. అలాగే రష్యా ప్రధానిగా పనిచేసిన బోరిస్‌పై 2015లో క్రెమ్లిన్ దగ్గర్లోని మాస్కో వంతెన వద్ద కొంతమంది వ్యక్తులు కాల్పులుజరపడంతో మృతిచెందాడు. ఈ ఘటనలో చెచెన్‌కు చెందిన ఐదుగురిని రష్యాభద్రతా బలగాలు అరెస్టుచేసాయి. అయితే దీనివెనుక ఎవరున్నారనేది మాత్రం కనిపెట్టలేకపోయాయి. 2014లో క్రిమియాను ఉక్రెయిన్‌నుంచి రష్యా స్వాధీనంచేసుకోడంపై ప్రతిపక్షాలు చేపట్టిననిరసనల్లో బోరిస్ పాల్గొన్నాడు. అంతేకాకుండా పుతిన్ నిర్ణయాలను తరచూ విమర్శించేవాడు. ఇక రష్యా జర్నలిస్టు అన్నాను 2006లో ఆమె అపార్టుమెంట్‌లో కొందరు దుండగులు అతికిరాతకంగా హత్యచేసారు. దేశాధ్యక్షుడు పుతిన్, చెచెన్ నాయకుడు రంజాన్ కదిరోవ్‌లపై తరచూ విమర్శలుచేసేవారు. అప్పట్లో అన్నా మృతి తర్వాత రష్యాలో పత్రికా స్వేచ్ఛపై పలువురు ఆందోళన వ్యక్తంచేసారు. వీరు మాత్రమే కాకుండా ఎందరో నాయకులు, వ్యాపారవేత్తలు అనూహ్యంగా ఆత్మహత్యలుపాలవగా మరికొందరు ప్రమాదాల్లోప్రాణాలు కోల్పోయారు.

రష్యా వ్యాపారవేత్త ఎంపీ ఆంటోవ్ 2022 డిసెంబరులో ఒడిశాలోని రాయగడ హోటల్‌లో మరణించారు. అంతకు కొద్దిరోజులముందు నౌకారంగ దిగ్గజ వ్యాపారవేత్త అలెగ్జాండర్ బుజకోవ్ ఒక సబ్‌మెరైన్ ఫ్లోటింగ్ ఫంక్షన్‌లో హఠాత్తుగా మరణించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరినలుక్ ఆయిల్ ఛైర్మన్ రావిల్ మాగ్నోవ్ గది కిటికీనుంచి దూకి ప్రాణాలు తీసుకున్నాడు. ఉక్రెయిన్‌తో యుద్ధంమొదలైన రెండోరోజే గ్యాజ్‌ప్రామ్ యూనిఫైడ్‌సెటిల్మెంట్ డిప్యూటి డైరెక్టర్ అలెగ్జాండర్ ట్యూల్కోవ్ అనుమానాస్పద స్థితిలోమరణించారు.

## హర్యానా, రాజస్థాన్‌లకు యమునా నదీజలాల సరఫరా

**ఛండీఘర్, ఫిబ్రవరి 18:** యమునా నదీజలాలను రెండు రాష్ట్రాలు పంచుకునేందుకు వీలుగా ఒప్పందం చేసుకున్నాయి. హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలు ఇందుకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను రూపొందించుకున్నాయి. రాజస్థాన్ వాటా యమునా నదిని హత్నికుండ్ రిజర్వాయరునుంచి రాజస్థాన్‌కు పంపించేందుకు నిర్ణయించారు. జుంఝును, చురు ప్రాంతాలకు ఈ నీటిని సరఫరాచేస్తారు. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మలు ఇందుకు సంబందించి ఒప్పందంపై సంతకాలుచేసారు. కేంద్ర జలశక్తిమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమక్షంలో ఈచర్చలు ఒప్పందాలు జరిగాయి. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ నదీజలాల వాటా పంపిణీసమస్యకు పరిష్కారం లభించిందని, రాజస్థాన్‌లోని చురు, సికర్, ఝుంఝును ప్రాంతాలకు తాగునీటిని సరఫరాచేసేందుకు కూడా వీలవుతోందన్నారు. భూగర్భపైపులైన్ల ద్వారా ఈ నదీజలాలను పంపిణీచేయాలని నిర్ణయించారు. జులై నుంచి అక్టోబరు వరకూ 577 మెట్రిక్ క్యూబిక్ మీటర్లు పంపిణీచేస్తారు. 24వేల క్యూసెక్కుల జలాలు పూర్తిగా వినియోగించుకున్న తర్వాత ఢిల్లీ వాటాను హత్నికుండ్ మొదటిదశ ప్రాజెక్టుద్వారా పంపిణీ అవుతాయి. నాలుగునెలల్లోనే ఈ పంపిణ ఈప్రాజెక్టులకు సంబంధించి సమగ్ర నివేదికలు, డిపిఆర్‌లు తయారుచేయాలని నిర్ణయించారు.

ఎగువ యమునా బేసిన్, రేణుకాజీ, లఖ్వార్ కిషౌ వంటిప్రాంతాల్లో నీటిని స్టోరేజి చేయాలని నిర్ణయించారు. రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలు యమునా జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకునేందుకు ఈ ఒప్పందం జరిగిందని అధికారవర్గాలు తెలిపాయి.

## పోర్చుల్ ప్రధాని 'కోస్టా' రాజీనామా



**లిస్బన్, ఫిబ్రవరి 18:** పోర్చుగల్‌లో తక్షణ రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఆదేశ ప్రధాన మంత్రి ఆంటోనియా కెఓస్టా రాజీనామాచేసారు. తనపై అవినీతి ఆరోపణలు వచ్చిన తరుణంలో ఆయన ఈ సంచలన నిర్ణయం ప్రకటించారు. గ్రీన్‌హైడ్రోజెన్ ప్రాజెక్టు, లిథియం గనుల కుంభకోణాలకు సంబందించి పోలీసులు ఆయన ఇంటిపై దాడులుచేసారు. ఆయనవద్ద ఉన్న చీఫ్ ఆఫ్ స్టాఫ్ సన్నిహిత సలహాదారుడిని కూడా అదుపులోకి తీసుకుని విచారణచేస్తున్నారు. ఈకేసులో భాగంగా తనపై దర్యాప్తు జరుగుతుండటంతో అవమానంగా భావించిన కోస్టా ప్రధానిపదవికి అకస్మాత్తుగా రాజీనామాచేసారు. అదేసమయంలో చట్టవిరుద్ధంగా తాను ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని నిజాయితీగానే ఉన్నానని చెప్పారు. దర్యాప్తులో ఏంతేలినా తాను మళ్లీప్రధాని పదవిని చేపట్టనని తేల్చిచెప్పారు. మరోవైపు ఆయన రాజీనామాను ఆమోదించడం జరిగిందని పార్లమెంటును రద్దుచేసేప్రక్రియను కూడాప్రారంభించినట్లు దేశ అధ్యక్షుడు మార్సెలో రెబెలో తెలిపారు. ఆంటోనియా కోస్టా ఆధ్వర్యంలో పోర్చుగల్ యూరోపియన్ ఎంతో అభివృద్ధిని సాధించింది. దేశ ఆర్థికవ్యవస్థ ఐరోపా లోనే అత్యుత్తమ పనితీరుచూపింది. ఈ ఏడాది రెండుశాతం వృద్ధితో ముగుస్తుందని కూడా అంచనావేసారు. పర్యాటకరంగంతో పాటు సాంకేతికరంగాలుకూడా పరుగులు తీసాయి. దీనితో పెట్టుబడిదారులు పోర్చుగల్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిచూపుతున్నారు. ఇదంతా కోస్టా హయాంలోనే జరిగింది. కానీ అవినీతి ఆరోపణలు ఆయన్ను చుట్టుముట్టాయి. అందుకే అవమానభారంతో ప్రధాని పదవినుంచి తప్పుకున్నారు. కాగా 2015నుంచి అధికారంలో ఉన్న కోస్టా తొలుత వామపక్ష పార్టీలతో సంకీర్ణానికి నాయకత్వం వహించారు.

అనంతరం మైనార్టీప్రభుత్వం నడిపించారు. 2022లోజరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీకి సంపూర్ణ మెజార్టీని సాధించి ఏకైక అతిపెద్దపార్టీప్రభుత్వంగా పదవినిచేపట్టారు.



## ఖరీదైన కారులో వచ్చి బిజెపినేత మేక చోరీ

**నయారాయ్‌పూర్, ఫిబ్రవరి 18:** ఖరీదైన కారులో వచ్చిన కొందరు దుండగులు బిజెపి నేతకు చెందిన మేకను చోరీచేసారు. మటన్‌షాపు వ్యక్తికి దానిని అమ్మేశారు. అయితే అదృశ్యమైన తన మేకకోసం ఆ బిజెపి నేత పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్‌లో ఈసంఘటన జరిగింది. ఈనెల 8న 18 లక్షల విలువైన కారులో కొందరు వచ్చారు. బిజెపి నేత సురేష్‌గుప్తాకు చెందిన మేకను ఆయన ఇంటి నుంచి చోరీచేసారు. అనంతరం ఖరీదైన ఆ కారులో పారిపోయారు. దీనిపై సురేష్‌గుప్తా ఆయన కుటుంబానికి ఆమేకతో చాలా అనుబంధం ఉంది. కుటుంబంలో ఒకసభ్యుడి మాదిరిగా దాన్ని పెంచారని, అంత అనుబంధం ఉన్న 120 కిలోల బరువున్న మేక అదృశ్యంపై సురేష్‌గుప్తా పోలీసులకు ఫిర్యాదు చేసాడు. స్థానిక పోలీసులు అంతగా పట్టించుకోకపోవడంతో కొందరితో కలిసి అదనపు ఎస్పీని కలిసాడు.

దీనితో మేకను వెతికేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసారు. మరోవైపు ఆప్రాంతంలోని సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలించిన పోలీసులు ఖరీదైన కారులో వచ్చిన వ్యక్తులు మేకను చోరీచేసినట్లు గుర్తించారు. 120 కిలోల బరువున్న మేకను మటన్‌షాపు వ్యక్తికి 27 వేలకు అమ్మేయగా దానిని కోసి మాంసంగా విక్రయించినట్లు దర్యాప్తులో తేలింది. మేకచోరీకి సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసారు. అయితే తమ మేకను మటన్‌షాపులో అమ్మేయడందానిని కోసి మటన్‌గా విక్రయించినట్లు తెలుసుకున్న సురేష్‌గుప్తా కుటుంబం తల్లిడిల్లిపోయింది.

# జైనముని విద్యాసాగర్ మహరాజ్ కన్నుమూత

## ప్రధాని మోడీ సంతాపం



జైనముని ఆశీస్సులందుకుంటున్న ప్రధాని మోడీ (ఫైల్)

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 18:** జైనమత గురువు, నగ్నముని ఆచార్య విద్యాసాగర్‌జీ మహరాజ్ ఇకలేరు. చత్తీస్‌గఢ్ రాష్ట్రం దొంగార్‌గఢ్‌లోని చంద్రగిరి తీర్థంలో మూడురోజుల క్రితం సజీవ సమాధి అయిన ఆయన శనివారం మధ్యాహ్నం 2.35 గంటలకు తన దేహాన్ని విడిచివెళ్లారు. సజీవసమాధిలోకి వెళ్లినప్పటి నుంచి దేహాన్ని విడిచే వరకు ఆయన నిరంతరాయ నిశ్శబ్దాన్ని పాటించారు. ఆచార్య విద్యాసాగర్ మహరాజ్ మరణవార్త ఆదివారం ఉదయం వెలుగులోకి రావడంతో జైనమతానికి చెందిన ప్రజలు తండోపతండాలుగా ఆయన సమాధిని దర్శించేందుకు తరలివెళ్తున్నారు.

విద్యాసాగర్ మహరాజ్ గురువు జ్ఞాన్‌సాగర్ మహరాజ్ కూడా తన 77వ యేట చంద్రగిరి తీర్థంలోనే సజీవంగా సమాధిలోకి వెళ్లి మూడు రోజులకు దేహాన్ని విడిచారు. సజీవ సమాధికి మూడు రోజుల ముందే విద్యాసాగర్ మహరాజ్ కూడా జ్ఞాన్‌సాగర్ మహరాజ్ జైనమత గురువు స్థానాన్ని కట్టబెట్టారు. అప్పటికి విద్యాసాగర్ మహరాజ్ వయసు 26 యేళ్లు. ఇప్పుడు విద్యాసాగర్ మహరాజ్ కూడా సజీవ సమాధికి ముందు తన శిష్యుల్లోంచి ఒకరిని తదుపరి ఆచార్యగా ప్రకటించారు. నిర్యాపక శ్రామన్ ముని సమయ్‌సాగర్‌కు ఆచార్య హోదా కట్టబెట్టారు.

కాగా, గత యేడాది నవంబర్ 5న ప్రధాని నరేంద్రమోడీ విద్యాసాగర్ మహరాజ్‌ను దర్శించుకుని ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యాసాగర్ మహరాజ్ 1946 అక్టోబరు 10న కర్ణాటక రాష్ట్రం బెల్గాం జిల్లాలోని సదల్గా గ్రామంలో జన్మించారు. ఆయనతో ముగ్గురు అన్నలు, ఇద్దరు అక్కలు ఉన్నారు. అందరూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే గడిపారు. దాదాపు 500 మందికిపైగా ఆయన దగ్గర శిష్యరికం చేశారు. కాగా, విద్యాసాగర్ మహరాజ్ మరణవార్త తెలియగానే ఛత్తీస్‌గఢ్ సిఎం విష్ణుదేవ్ సాయ్ సోషల్ మీడియా ద్వారా తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

**ప్రధాని మోడీ సంతాపం**

ఆచార్య విద్యాసాగర్ మహరాజ్ మరణవార్త తెలుసుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంతాపం వ్యక్తం చేశారు. 'ఆచార్య విద్యాసాగర్ మహరాజ్ మరణం దేశానికి తీరనిలోటు. ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కోసం ఎంతో కృషి చేశారు. ఆయన సేవ చిరస్మరణీయం. పేదరిక నిర్మూలన, సమాజ ఆరోగ్యం, విద్యను ప్రోత్సహించడానికి జీవితాన్ని అంకితం చేశారు. గతేడాది ఆయనను కలిసి ఆశీస్సులు తీసుకోవడం నా అదృష్టం. సమాజాభివృద్ధికి ఆయన అందించిన సహకారం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిస్తుంది' అని 'ఎక్స్' వేదికగా ప్రధాని పేర్కొన్నారు.

## మాజీ బాయ్‌ఫ్రెండ్‌ను కాల్చి చంపిన యుఎస్ మహిళా జడ్జి

**వాషింగ్టన్,ఫిబ్రవరి 18:** అమెరికాలోనిపెన్సిల్వేనియాలో మహిళా జడ్జి ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ నిద్రిస్తుండగా ఆతని తలలోకి కాల్పులు జరపినట్లు పోలీసులు అభియోగాలు మోపారు. కేపు అఫిడవిట్‌ప్రకారం ఈ సంఘటన ఈనెల 9వ తేదీ జరిగింది. హ్యారిస్‌బర్గ్‌లోని ఒక ఇంట్లో బాధితుడు మిచెల్ మెక్‌కాయ్ మెజిస్ట్రియల్ జిల్లాజడ్జి సోన్యా మెక్‌నైట్‌తో ఏడాదిపాటు చేసిన సంబంధానికి ముగింపు పలికేందుకు సిద్ధం అయ్యాడు. 54 ఏళ్ల మెక్‌కాయ్ తన బాయ్‌ఫ్రెండ్‌తో సంబంధం ముగిసిన తర్వాత మెక్‌నైట్‌ను తన ఇంటినుంచి వెళ్లిపోవాలని పదే పదే కోరింది. రెస్టారెంట్‌నుంచి ఆతడు ఇంటికి వచ్చాడని, ఆమెను ఇంటినుంచి పంపించేసేందుకు ఆమె తల్లి సాయం తీసుకుంటున్నట్లు చెప్పడంతో మెక్‌కాయ్ ఆగ్రహంతోఊగిపోయింది. అయితే తాను నిద్రపోతున్నానని, మెక్‌నైట్ పెద్దగాఅరుస్తు కేకలుపెడుతున్నాడని, గాయంతో ఉండటంతో 911కి కాల్‌చేసినట్లు చెప్పింది. అంతేకాకుండా పరీక్షల్లో వైద్యులు మెక్‌నైట్‌కు బుల్లెట్ గాయంతగిలిందని, ఆ కాల్పులవల్లనే ఆతడు ఒకకంటికి పూర్తిగా గుడ్డి వాడుగా మారిపోయాడని తెలిపారు. బాధితుడు తనకు తాను కాల్చుకోలేదని, మెక్‌కాయ్ చేతికి గన్‌షాట్ అవశేషాలు ఉన్నాయని గుర్తించారు. అందువల్లనే ఆమెను అరెస్టుచేసి ఫస్ట్‌డిగ్రీ హత్య ఆరోపణలు నమోదుచేసామని, హింసాత్మకంగా వేధించిందన్న ఆరోపణలతో కేసులు నమోదుచేసినట్లు పోలీసులుతెలిపారు. డాఫిన్‌కౌంటీకి ఎంపికయిన జడ్జిగా ఆమె హోదాను సస్పెండ్‌చేసారు.

## ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై కేంద్రానికి నోటీసులు

**భోపాల్, ఫిబ్రవరి 18:** ఆర్థికంగా వెనుకబడిన తరగతులు అంటే ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలుచేసింది. ఆర్థికంగా వెనుకబడిన జనరల్ కేటగిరీ కులాల వారికి మాత్రమే ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు వర్తిస్తాయా అని కేంద్రాన్ని ప్రశ్నించింది.

ఇతర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు వర్తించడంలేదని అడ్వకేట్స్ యూనియన్ ఫర్ డెమొక్రసీ అండ్ సోషల్ జస్టిస్ సంస్థ మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఆపిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.

ఈ డబ్ల్యుఎస్ రిజర్వేషన్లు కేవలం జనరల్‌కేటగిరీ అభ్యర్థులకే వర్తిస్తాయా లేదంటే ఇతర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి కూడా వర్తిస్తాయా అనే విషయంలో స్పష్టత ఇవ్వాలంటూ చీఫ్‌జస్టిస్ రవి విజయమలిమత్ జస్టిస్ విశ్‌మిశ్రాలతోకూడిన ధర్మాసనం కేంద్రప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఆరువారాల్లో స్పందన తెలియజేయాలని కోరింది.



శంకుస్థాపక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

# పదేళ్ల నాటి పాఠశాలలకు కనీస సౌకర్యాలు కరవు

## ఇదేనా బంగారు తెలంగాణ అంటే?

## మంత్రి దామోదర్ రాజనర్సింహా

**టేక్మాల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిర్మించిన పాఠశాలలకు కనీస సౌకర్యాలు సమకుర్చక గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శమని, దీన్ని బంగారు తెలంగాణ అంటారా అంటూ వైద్య ఆరోగ్య, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎద్దేవా చేశారు. ఆదివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఆయా గ్రామాల్లో అభివృద్ధి నిర్మాణ పనులను ప్రారంభించి ఈ సందర్భంగానఆయన మాట్లాడారు. పదేళ్ల క్రితం నిర్మించిన ఆదర్శ, కాస్తూర్బా, గిరిజన ఆశ్రమ పాఠశాలలకు కనీస సౌకర్యాలు సమకూర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన చాలా బాధాకరమన్నారు. పైగా బంగారు తెలంగాణ అంటూ గొప్పలు చెప్పుకోవడం ఏమిటోనంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయంలో నిర్మించిన పనులను అసంపూర్తిగా ఉంచారని తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి నిధులు మంజురు చేసి అభివృద్ధి చేస్తున్నమన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ద్యేయంగా కాంగ్రెస్ ప్రూభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం ఆరోగ్యం, విద్యార్థులందరికి విధ్య అందించటంమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు. ఇందులో భాగంగానే ఎల్లుపేటలో రూ,2.కోట్ల లక్షల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మంజురు చేయడం జరిగిందన్నారు. గత పాలకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో వెనక్కిపడేశారన్నారు. నియోజకవర్గంలో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని మరమ్మతు చేయించామన్నారు. సమావేశంలో మెదక్ ఆర్డీఓ అంబదాస్, ఎంపిపి అధ్యక్షులు స్వప్న, జడ్పీటీసీ సరోజ, ఎంపిటిసి వాణి తదితరులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీలో 24వేల టీచర్‌పోస్టులు భర్తీ చేయండి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి మెగా డిఎస్సీ ప్రకటించడం హర్షణీయమని.. ఈ డిఎస్సీలో 24వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆదివారం పలు అంశాలతో కూడిన లేఖను సిఎంకు రాశారు. పోస్టుల సంఖ్య విషయంలో ఉద్యోగ, ఉపాధ్యా య, నిరుద్యోగ సంఘాలతో చర్చించి తేల్చాలన్నారు. గత పదేళ్లకాలంలో దాదాపు 6 వేలపాఠశాలలు మూసివేశారని వాటిని కొనసాగించి టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అలాగే చాలా పాఠశాలల్లో సబ్జెక్ట్ బోధించే టీచర్లు లేరని అలాంటివన్నీ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ సంక్షేమాలపై అవగాహన కల్పించండి

## మీడియా సంస్థలతో ప్రసార మంత్రిత్వ కార్యదర్శి సంజయ్‌జాజూ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని కేంద్ర మీడియా సంస్థలకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్‌జాజూ ఆదేశించారు. సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంజయ్ జాజూ తెలంగాణ రాష్ట్రంలో తొలి సారిగా పర్యటించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని దూరదర్శన్ తదితర కార్యాలయాలను పరిశీలించారు. అలాగే నాంపల్లి డివిజన్‌లోని గోకుల్‌నగర్‌లో విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర (అర్బన్) 2వ దశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని తెలియచేసే మెటీరియల్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ (సిబిసి) డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లికేషన్స్ డివిజన్ (డిపిడి), దూర దర్శన్ (డిడి), ఆల్ ఇండియా రేడియో (ఎఐఆర్), సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సి)ల అధిపతులతో సంజయ్‌జాజూ సమావేశమయ్యారు. రాష్ట్రాల్లోని మిడియా యూనిట్లను సమన్వయం చేసుకుని కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ సమాచారం ప్రాముఖ్యతను గూర్చి పబ్లిస్ అయ్యేలా చూడాలన్నారు.

# నిధుల సమీకరణకు టిఎస్ఆర్టీసి ప్రత్యేక చర్యలు

## బస్టాండ్లలోని స్టాళ్లు, హోటళ్లు, పార్కింగ్‌ల కోసం టెండర్లు.. మార్చి 15 తుదిగడువు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** టీఎస్ఆర్టీసీ ఆదాయ మార్గాల అన్వేషణ ప్రారంభించింది. ఇందులో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. దీంతో కోల్పోయిన ఆదాయాన్ని తిరిగి సమీకరించడంలో భాగంగా ప్రభుత్వం ఆర్టీసీ బస్టాండ్లలో ఉన్న స్థలాలను లీజుకు ఇచ్చేందుకు సిద్ధమైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్ రీజనల్ పరిధిలో ఉన్న జేబీఎస్, సికింద్రాబాద్ బస్టాండ్లలో స్థలాలు, స్టాళ్లు, షాపులను లీజుకు ఇచ్చేందుకు ఆర్టీసీ యాజమాన్యం వేర్వేరుగా టెండర్ నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఎంబీబీఎస్, కోఠి బస్టాండ్లలో కూడా టెండర్లను గతంలోనే పిలిచారు. తాజాగా, మరోసారి టీఎస్ఆర్టీసీ యాజమాన్యం టెండర్ల దాఖలుకు ఆహ్వానం పలికింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని కాచిగూడ, మేడ్చల్, శామీర్‌పేట్, హకీంపేట్ వంటి ప్రధాన ప్రదేశాల్లో భూములు అందుబాటులో ఉన్నందున అద్దెకు ఇచ్చేందుకు సంస్థ యాజమాన్యం సిద్ధమైంది. ఆ భూముల్లో అన్ని రకాల షాపులు, హోటళ్లు, ఫుడ్‌స్టాళ్లు, పార్కింగ్, లాజిస్టిక్స్, డార్మిటరీ, ఆటో మొబైల్ సర్వీస్ సెంటర్లు, షోరూమ్‌లతో పాటు ఇన్‌సిటి వేర్‌హౌస్‌లు ఏర్పాటు చేయాలనే నిబంధనలతో ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులను కోరుతోంది. ఇందులో భాగంగా కాచిగూడలో 4.14 ఎకరాలు, మేడ్చల్‌లో 2.83 ఎకరాలు,. శామీర్‌పేటలో 3.26 ఎకరాలు, హకీంపేటలో 2.91 ఎకరాలు, రషీద్‌గూడలో 4.75 ఎకరాలు, తుర్కయాంజాల్‌లో 12 ఎకరాలు భూమిని లీజుకు ఇవ్వనున్నట్లు టీఎస్ఆర్టీసీ పేర్కొంది. టెండర్ ప్రక్రియ, దరఖాస్తుకు సంబంధించిన వివరాల కోసం ఆసక్తి ఉన్న వారు డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్‌ను సంప్రదించాలనీ, ఆన్‌లైన్‌లో ఈ టెండర్లను దాఖలు చేయడానికి మార్చి 15 చివరి తేదీగా నిర్ణయించినట్లు టీఎస్ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

# నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయండి

## కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన వ్యవసాయ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన జాతీయ పసుపు బోర్డును తెలంగాణలోని నిజామాబాద్‌లో ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు. దీనికి సంబంధించి మంత్రి కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది.

తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటుకు గత ఏడాది అక్టోబరు 4న కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. అయితే అందులో రాష్ట్రంలో ఎక్కడ పసుపు బోర్డును ఏర్పాటు చేస్తారనే ప్రాంతం, అందుకు అవసరమైన బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు లేకుండా కేవలం కమిటీ సభ్యుల నియామకాలకు సంబంధించి మాత్రమే విడుదల చేసిందని తెలిపారు. ఈ క్రమంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కార్ స్పందించి తెలంగాణ రాష్ట్ర పసుపు రైతుల ప్రయోజనాలపై సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసే విషయం గూర్చి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో పసుపు పండించే జిల్లాల్లో నిజామాబాద్ ప్రధానమైనదన్నారు. రాష్ట్రంలో 1,39,698 ఎకరాల్లో పసుపు సాగవుతుండగా, తద్వారా 3,35,425 టన్నులు ఉత్పత్తి అవుతోందని వివరించారు. ఈ నేపథ్యంలో పసుపు రైతులను బలపేతం చేసేందుకు, వాటి ధరల స్థిరీకరణ, సాగు విస్తీర్ణం పెంచడంతో పాటు, అనుబంధ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి ఎగుమతి అవకాశాలు పెంచడానికి జాతీయ బోర్డును నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు మంత్రి నాగేశ్వరావు వెల్లడించారు.

# కవ్వాల్ టైగర్ రిజర్వ్ నుంచి గ్రామాల తరలింపు వేగవంతం

## వేగంగా పునరావాస కాలనీ నిర్మాణం.. త్వరలో లబ్ధిదారులకు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** కవ్వాల్ పులుల అభయారణ్యం నుంచి గ్రామాల తరలింపు ప్రక్రియ వేగవంతమైంది. అటవీ ప్రాంతం కోర్ ఏరియా నుంచి గ్రామాల తరలింపు, పునరావాసం కాలనీ పనుల పురోగతిని కవ్వాల్‌లో అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్‌ఎం డోబ్రియాల్ ఆదివారం సమీక్షించారు. స్థానిక అధికారులతో కలసి పునరావాస కాలనీని సందర్శించడంతో పాటు లబ్దిదారులతో సమావేశం అయ్యారు. పులుల అభయారణ్యం నుంచి గ్రామాల తరలింపుపై ఇటీవల సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరా తీశారు. తరలింపు ప్రక్రియ పారదర్శకంగా ఉండటంతో పాటు మిగతా గ్రామాలకు ఆదర్శంగా ఉండాలని మంత్రి సూచించారు. దీంతో పీసీసీఎఫ్ ఆదివారం క్షేత్ర పర్యటన చేశారు. మొదటి దశలో పునరావాసానికి రాంపూర్, మైసంపేట గ్రామాలు స్వచ్ఛందంగా అంగీకరించాయి. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండు ప్రతిపాదనలతో అటవీ శాఖ పనులను చేపట్టింది. గ్రామాల తరలింపులో భాగంగా ఒక్కో కుటుంబానికి ఏకమొత్తంగా 15 లక్షల రూపాయల పరిహారం అందించడం ఒక ప్రతిపాదన. దీనికి 48 కుటుంబాలు అంగీకరించి ఆ మేరకు పరిహారం స్వీకరిస్తున్నాయి. ఇక రెండో ప్రతిపాదనకు అంగీకరించిన 94 కుటుంబాలకు అవే 15 లక్షల పరిహారంలో భాగంగా ఒక ఇల్లు నిర్మాణంతో పాటు సాగు భూమిని కూడా ప్రభుత్వం సమకూర్చుతోంది. కవ్వాల్ సమీపంలోనే అటవీ ప్రాంతం బయట కొత్త మద్ది పడగలో అన్ని వసతులతో పునరావాస కాలనీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. మొత్తం 12.36 ఎకరాల్లో కాలనీ నిర్మాణం అవుతోంది. ఒక్కో కుటుంబానికి 333 చ.గజాల్లో ఇల్లు 2.81 ఎకరాల సాగు భూమిని అందిస్తున్నారు. కాలనీలో సామాజిక ఏర్పాట్లు పనుల తీరుగా లబ్దిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. పనులన్నీ పూర్తి కాగానే ప్రభుత్వ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేసి లబ్దిదారులకు అందజేస్తామని పీసీసీఎఫ్ తెలిపారు. పర్యటనలో కవ్వాల్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# థర్మల్ పవర్‌కు నిధుల బ్రేక్

## పెండింగ్‌లో యాదాద్రి అదనపు రుణం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి నిధులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. అదనపు రుణాన్ని మంజూరు చేయాల్సిన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ దాన్ని పెండింగ్‌లో పెట్టడంతో విద్యుత్ ఉత్పత్తి కేంద్ర నిర్మాణం పనులకు అంతరాయం ఏర్పడే ప్రమాదం నెలకొంది. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ టిఎస్ జెన్కో తన వాటా నిధులను విడుదల చేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలియవచ్చింది. యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణానికి సంబంధించిన రుణం కోసం కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో టిఎస్ జెన్కో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అనుసరించి 7.500 కోట్ల రూపాయల మేర అదనపు రుణాన్ని విడుదల చేయాల్సి ఉంది.

# పెండింగ్ అనుమతుల సాధనకు దృష్టి సారించండి

## ఢిల్లీలో అధికారులకు మల్లు రవి ఆదేశాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావాల్సిన పెండింగ్ అనుమతులపై దృష్టిసారించాలని ఢిల్లీలోని తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి మల్లురవి ఆదేశాలు జారీచేశారు. ఆదివారం తెలంగాణభవన్ రెసిడెంట్ కమీషనర్ గౌరవ్‌ఉత్పల్ అధ్యక్షతన జరిగిన సమావేశంకు ఆయన ముఖ్యఅతిథిగాహాజరైనారు. కేంద్రం వద్ద ఉన్న పెండింగ్ పనుల పూర్తిపై ప్రత్యేక కార్యాచరణ తయారు చేయాలని ఆయన అధికారులను కోరారు. నీటిపారుదల, మునిసిపల్, పట్టణాభివృద్ధి తదితరశాఖలతో సమీక్ష జరిపి వాటి కేంద్ర నిధులు వెంటనే రాబట్టాలని కోరారు. అధికారులు ఫైల్స్ తర్వగా కదిలేందుకు తగిన సమాచారం సిద్ధం చేసుకోవాలని కోరారు.

# ఐటిడిఎ సమావేశాలు సకాలంలో నిర్వహించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఐడీటీఏ సమావేశాలు సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి మూడు నెలలకొకసారి జరగాల్సి న పాలకమండలి సమావేశాన్ని యేళ్ల తరబడి జరపడం లేదని ఇకనుంచి అయినా సమయానికి గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఐటీడీఏ పాలక మండలి సమావేశాన్ని నిర్వహించాలని కూనంనేని అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటడీఏలో నిర్వహించిన పాలక మండలి సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఐటీడీఏ పరిదీధిలోని అనేక ఏజెన్సీ మండలాలోలన సమస్యలు తిష్టవేసి ఉన్నాయని వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. పోడు భూములకు పట్టాలిచ్చినప్పటికీ సాగు చేసుకునేందుకు బోరు బావులు వేసుకోవడానికి అటవీ శాఖ అనుమతులు రావడం లేదని.. దీనిపై ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించాలని కూనంనేని కోరారు. అటవీ అనుమతుల మూలంగా అనేక అభివృద్ధి పనులు ఆగి పోతున్నాయని ప్రతిదానికి రూల్స్, అనకుండా సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి కూనంనేని సాంబశివరావు కోరారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేవిధంగా కొత్తగూడెం కేంద్రంగా న్యాక్ సెంటర్ ఏర్పాటు కోసం కసరత్తు చేస్తున్న తరుణంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సెంటర్ ఏర్పాటుకు చొరవ చూపడం అభినందనీయమని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

# పెరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాలు!

## గత యేడాది కంటే పెరిగిన విద్యార్థుల సంఖ్య

## 48 కేంద్రాలు అదనంగా ఏర్పాటు

## నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు కోసం అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఏడాది గత ఏడాది కంటే 48 పరీక్షా కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయనున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 33,021 మంది విద్యార్థులు ఎక్కువ మంది పరీక్షలకు హాజరు కానున్న నేపథ్యంలో గతం కంటే ఎక్కువ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి వస్తున్నట్టు అధికారులు తెలిపారు. గత ఏడాది రాష్ట్రంలో 9,47,699 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరు కాగా వారికోసం రాష్ట్రంలో 1473 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే ఈ ఏడాది 9,80,720 మంది పరీక్షలకు హాజరవుతున్న నేపథ్యంలో అదనంగా మరో 48 పరీక్షా కేంద్రాలను కలిపి 1521 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. వార్షిక పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నేటి(సోమవారం) నుంచి హాల్ టికెట్లను ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 28 నుంచి ప్రారంభమై.. మార్చి 19 వరకు కొనసాగ నున్నాయి. పరీక్షల కోసం రాష్ట్రంలో 1521 కేంద్రాలను ఏర్పాటు చేయను న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 9,80,720 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 1 నుంచి 15 వరకు మూడు స్పెల్స్‌లో ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించగా.. 16న ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పరీక్షకు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షను పూర్తి చేశారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న వారిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 4,78,608 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4,44,112 మంది ఉన్నారు. వారు కాకుండా 58000 మంది ప్రైవేటు విద్యార్థులు ఉన్నారు.

# మరో 62 మంది డిఎస్‌పిల బదలీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో డిఎస్‌పిల బదిలీల పరంపర కొనసాగెతూనే వుంది. ఇప్పటివరకు రెండు రెండు విడత లుగా 180 మంది డిఎస్‌పిలను బదిలీ చేసిన సర్కారు తాజాగా ఆదివారం నాడు మరో 62 మందికి స్థాన చలనం కలిగించింది. దీంతో బదిలీ అయిన డిఎస్‌పిల సంఖ్య 242కు చేరింది. దీంతోపాటు 51 మంది అదనపు ఎస్‌పిలను కూడా రెండు విడతలుగా బదలీ చేశారు. పోలీసు శాఖలో జరిగిన ఈ బదిలీలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరగడం గమనార్హం. బదిలీ అయిన డిఎస్‌పిలు, అదనపు ఎస్‌పిలు సివిల్‌తోపాటు ఇతర విభాగాలకు చెందిన వారు వున్నారు. వీరికన్నా ముందు వారం రోజుల క్రితం 12 మంది ఐపిఎస్ అధికారులను కూడా సర్కారు బదిలీ చేయడం తెలిసిందే.

# జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి ప్రత్యేక కమిటీ



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) కార్యవర్గం

## గ్రామీణ క్రికెట్ అభివృద్ధికి అగ్రతాంబూలం

## హైదరాబాద్ పరిసరాల్లో నాలుగు శాటిలైట్ అకాడమీలు

## ఓటుహక్కు కోల్పోయిన 57 క్లబ్‌లపై సస్పెన్షన్ ఎత్తివేత

## హెచ్‌సిఎ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రసవత్తరంగా, నాటకీయంగా జరుగుతుందని భావించిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) ఎలాంటి హంగామా, హడావిడి లేకుండా ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం హెచ్‌సిఏ అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన 86వ ఎజిఎంలో రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీమిండియా మాజీ క్రికెటర్లు మహ్మద్ అజారుద్దీన్ ,శివలాల్ యాదవ్, అర్షద్ ఆయూబ్, హెచ్‌సిఏ మాజీ అధ్యక్షులు జి.వినోద్, అనిల్, సినీయర్ సభ్యులు జాన్ మనోజ్, వి.హను మంతరావు, ఛాముండేశ్వరి నాథ్, శేష్‌నారయణ్ , అమరనాథ్, వంకా ప్రతాప్ ఆగం రావు తదితరులు ఏజిఎంలో తమ అమూల్య మైన సూచనలు, సలహాలన కొత్తపాలక వర్గానికి అందించారు.

**ఎజిఎంలో తీసుకున్న కీలక నిర్ణయాలు ..**

హైదరాబాద్‌లో సమాంతరంగా జిల్లాల్లోనూ క్రికెట్ అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు డిస్ట్రిక్ట్ క్రికెట్ దెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఉమ్మడి పాత జిల్లాల్లో డిస్ట్రిక్ట్‌కు ఒక మినీ స్టేడియం నిర్మించాలని తీర్మానించారు. ఉప్పల్ స్టేడియంలో 250మందితో బోర్డింగ్ సదుపాయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ ఎక్సలెన్స్ అకాడమీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో 100మందితో మహిళలకు ప్రత్యేక అకాడమీ, అలాగే జిహెచ్‌ఎంసి పరిధిలో నాలుగు శాటిలైట్ అకాడమీలు ఏర్పాటు చేయాలని తీర్మాణించారు. మహిళా క్రికెటర్ల సంక్షేమం కోసం ఒక ప్రత్యేక కమిటీని నెలకొల్పారు. రూ.100కోట్ల వ్యయంతో హైదరాబాద్ పరిసరాల్లో ఒక అంతర్జాతీయ స్టేడియం నిర్మాంచాలనే ఒక ప్రతిపాదనను కూడా ఏజీఎంలో చేశారు. బిసిసిఐ నుంచి హెచ్‌సిఏకు రావా ల్సి న పెండింగ్ నిధులను సత్వరం విడుదల చేయించేందుకు అపెక్స్ కౌన్సి ల్ కృషి చేయాలని తీర్మానిం చారు. త్వరలో కొత్తజిల్లాల క్రికెట్ సంఘాలకు గుర్తింపును ఇచ్చే ప్రక్రియను కూడా ప్రారంభించాలని నిర్ణయిం చారు.

**జగన్మోహన్‌రావును ప్రతిపాదించిన అమర్‌నాథ్..**

బిసిసిఐ సమావేశాలకు హెచ్‌సిఏ ప్రతినిధిగా ఎవరిని పంపించాలనే విషయంలో జరిగిన చర్చలో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. కొద్దినెలల కిందట అధ్యక్ష ఎన్నికల్లో జగన్మోహన్‌రావుతో పోటీపడి ఒక్కఓటు తేడాతో ఓడిన అమర్నాథ్ హెచ్‌సిఏ ప్రతినిధిగా జగన్మోహన్‌రావును ప్రతిపాదించడం విశేషం. దీంతో ఒక్కసారిగా సమావేశం హర్షం వ్యక్తం చేసింది. మొత్తానికి సభ్యులందరి ఆమోదంతో అధ్యక్ష, కార్యదర్శులు ఇరువురు రొటేషన్ పద్ధతిలో బిసిసిఐ సమావేశాలకు హాజరయ్యేందుకు అంగీకరించారు. ఈసమావవేశంలో ఐసిఏ నుంచి ఆర్ఏ స్వరూప్, వంకా రోమాసింగ్, హెచ్‌సిఏ క్లబ్ సెక్రటరీలు, జిల్లా క్రికెట్ సంగాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# భవ్య, వైష్ణవి మరణంపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి

## రౌండ్‌టేబుల్ సమావేశంలో కుటుంబసభ్యులు, ప్రజాసంఘాల డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** భువనగిరి ఎస్సీ హాస్టల్‌లోని భవ్య, వైష్ణవిలది ఆత్మహత్య కాదని, అది ముమ్మాటికీ హత్యేనని వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘనటపై ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం భవ్య, వైష్ణవి న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించగా.. దీనికి చైతన్య మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె యాదవ్ అధ్యక్షత వహించారు. దీనికి ప్రగతిశీల మహిళా సంఘం, పౌర హక్కుల సంఘం, మానవ హక్కుల వేదిక, పియుసిఎల్, తెలంగాణ ప్రజా ఫ్రంట్‌ల నుంచి పలువురు ప్రతినిధులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 2న భువనగిరిలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో పదో తరగతి చదువుతున్న భవ్య, వైష్ణవి అనుమానాస్పద మరణం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపితే దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి, మహిళా మంత్రులు కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు. తమకు పిల్లల మరణంపై అనుమానం ఉందని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వార్డెన్, ఇతర సిబ్బందిపై ఫిర్యాదు చేసినా పోలీసులు వారిని అరెస్ట్ చేయకుండా తమని ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైష్ణవి ఆ రోజు సాయంత్రం ఐదున్నరకు తండ్రి నాగరాజుతో ఫోన్‌లో మాట్లాడిందని.. రాత్రి 9 గంటలకు చనిపోయిందని వార్త చెప్పారని వైష్ణవి తండ్రి నాగరాజు తెలిపారు. ఈ ఘనటపై సమగ్ర విచారణ జరిపి నిందితులకు కఠినశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని లేకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బాధిత కుటుంబసభ్యులు, వివిధ సంఘాల నేతలు

### డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పోస్టుకు ఎంపికైన వారికి

# రేపు సర్టిఫికెట్ వెరిఫికేషన్

### టిఎస్‌పిఎస్‌సి ఆఫీసులో ఉ. 10.30 గంటలకు ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలోని డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు షార్ట్‌లిస్టు చేయబడిన అభ్యర్థులకు రేపు(మంగళవారం) సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ కోసం 2022లో డిసెంబర్ 8న నోటిఫికేషన్ నంబర్ 21-2022ను తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) జారీ చేసింది. అనంతరం పరీక్షలను నిర్వహించి ఫలితాలను పక్రటించి.. వారిలో షార్ట్‌లిస్టును కూడా కమిషన్ ప్రకటించింది. షార్ట్‌లిస్టులో ఉన్న అభ్యర్థులకు ఈ నెల 20న(మంగళవారం) కమిషన్ ఆఫీసులో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు కమిషన్ కార్యదర్శి ప్రకటించారు. ఈ నెల 20న ఉదయం నాంపలిలోని కమిషన్ కార్యాలయంలో 10.30 గంటలకు షార్ట్‌లిస్టు చేయబడిన అభ్యర్థులు కమిషన్ వెబ్‌సైట్‌లో కోరిన సర్టిఫికెట్‌లకు సంబంధించి అటెస్టేషన్‌ను చేయించి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు హాజరు కావల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

## బిజెపి నేత అందెల శ్రీరాములు నివాసంలో ఐటీ సోదాలు

### బిజినెస్ పార్ట్‌నర్ ప్రతిమారెడ్డి ఇంట్లో కూడా..

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** బీజేపీ తెలంగాణ నేత, మహేశ్వరంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి అందెల శ్రీరాములు నివాసంలో ఆదాయపు పన్ను శాఖ సోదాలు జరిపింది. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన మహేశ్వరం నియోజకవర్గంనుంఇ బీజేపీ తరపున పోటీ చేశారు. అయితే ఆదివారం ఉదయం శ్రీరాములు నివాసంతోపాటు, పర్సనల్ అసిస్టెంట్ నివాసంలో, ఆయన వ్యాపార భాగస్వామి ప్రతిమారెడ్డి ఇంట్లో కూడా దాడులు జరిగాయి. ఐటీస్ సిబ్బందితో కలిసి ఐటీ బృందాలు ఉదయంనుంచి సోదాలు నిర్వహిస్తున్నాయి. ఎల్‌బీ నగర్‌లోని ఆయన గృహంతోపాటు, ప్రతిమారెడ్డి ఇంట్లో సోదాలు జరిపారు. రియల్ వెంచర్లు, పలు నిర్మాణ కంపెనీల్లో పెట్టుబడులు, నగదుపై ఐటీ ఆరా తీసినట్లు తెలిసింది. మళ్లీ ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఐటీ అధికారులు ఆదేశించినట్లు సమాచారం.

## మళ్లీ ప్రధాని మోడీనే : బిజెపి నేత సుధాకర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** దేశ ప్రధానిగా మరోసారి మోడి బాధ్యతలు చేపడతాని బిజెపి సీనియర్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి వెల్లడించారు. బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాలు ఢిల్లీలో 17, 18 తేదీలలో హైకమాండ్ నిర్వహించిందని తెలిపారు. సమావేశం అనంతరం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ పరిస్థితులు, పదేళ్లలో జరిగిన అభివృద్ధిపై చర్చ జరిగిందన్నారు. ఫిర్ ఏక్ బార్ మోడి సర్కార్, ఇంటింటికి కమలం అనే నినాదంతో ఎన్నికలకు వెళ్తున్నామని తెలిపారు. బిజెపి నేతలంతా ప్రజల దగ్గరకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలని చెప్పారన్నారు. 370 స్థానాలే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారన్నారు. ఇండియా కూటమి విఫల కూటమి అయిందన్నారు. దేశానికి మోడి రక్షకుడిగా, ప్రధానిగా మరోసారి మోడీ బాధ్యతలు చేపడతారన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 18:** వక్ఫ్ బోర్డు నూతన చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా, బోర్డు సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వారి నివాసంలో ఆదివారంనాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి వెంట ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ ఉన్నారు.

# ఐటిడిఎలకు పూర్వవైభవం!

### విద్యావ్యవస్థ బలోపేతానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### భద్రాచలంలోని గోదావరి కరకట్ట పెంపునకు కృషి: డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

### మ్యాక్స్ సంస్థ ద్వారా అన్ని వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళిక: మంత్రి కోమటిరెడ్డి

### గిరిజన సంక్షేమానికి సేవ చేసే అవకాశం కల్పించడం శుభసూచకం: మంత్రి తుమ్మల

**భద్రాచలం, ప్రభాతవార్త :** గిరిజన కుటుంబాలకు మేలు జరిగే విధంగా విద్యా, వైద్యం, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఐటిడిఏ పాలకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ముఖ్యంగా గిరిజన గ్రామాలలో నివసించే ఆదివాసీ గిరిజనులకు గిరిజన పిల్లలకు విద్యా, వైద్యం, ఉపాధికి బాటలు వేసే విధంగా ఐటిడిఏ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఐటిడిఏ పరిధిలో గిరిజన జీవన స్థితిగతులు మెరుగుపడాలంటే విద్య అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. రెసి డెన్సి యల్ ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలల్లో 10వ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఉన్నత చదువులకు అవసరమైన సహాయ, సహాకారాలు అందిస్తామని చెప్పారు. ఇట్టి విషయమైన విద్యార్ధిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని, జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని, ఇంటర్ నుండే ఉన్నత చదువులకు వెళ్ళని విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో పోడు భూముల సమస్యలు అధికంగా ఉన్నందున 2005వ సంవత్సరం ఆగస్టు 9న మూడున్నర లక్షల ఎకరాలకు సోనియాగాంధీ, అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఉన్న సమయంలో దివంగతులైన రాజశేఖర్‌రెడ్డి, సీఎం హాయంలో పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే ఆ రోజులలో పాఠశాలలు, హాస్టల్స్‌ను స్వయంగా పర్యటించి వాటి సమస్యలన్ని తెలుసుకుని చాలా వరకు అన్ని మౌళిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలోని రైతులకు పాసుబుక్కుల విషయంలో చాలా సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలు తీర్చడానికి ధరణి కమిటీని వేశామని, కమిటీ ద్వారా రిపోర్టు రాగానే భూ సమస్య అనేది పరిష్కారం చేస్తామని, మహిళా సంఘాల గ్రూపులకు వడ్డీ లేని రుణాలు అందించి సంఘాలు బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

**మ్యాక్స్ సంస్థ ద్వారా అన్ని రకాల వసతులు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళిక**

నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులకు జీవనోపాధి పెంపొందించుకొని జీవించడానికి ఐటిడిఏ ద్వారా వృత్తి శిక్షణలు ఇప్పించడంతో పాటు మ్యాక్స్ సంస్థ ద్వారా వారికి అన్ని రకాల వసతులు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ఐటిడిఏ పాలకవర్గ సమావేశానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పై చదువులు చదవలేక డిగ్రీ, ఇంటర్, 10వ తరగతి వరకు చదువుకున్న గిరిజన యువతి, యువకులు శిక్షణ తీసుకుని వారి కుటుంబాలను పోషించడానికి జిల్లా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఐటీడీఏ, వైటీసీ ద్వారా వివిధ రకాల శిక్షణలో ఇవ్వడం చాలా సంతోషమని దానిలో ముఖ్యమైనది న్యాక్ సంస్థ ద్వారా నిష్ణాతులైన ఫ్యాకల్టీలచే ప్రత్యేక శిక్షణలు ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని అన్నారు. దీనిలో భాగంగా భద్రాచలం, మధిర, కొత్తగూడెం, ఖమ్మం, ఇల్లందు మండలాలలో యువతకు శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించాలని ఆయన అన్నారు.

**గిరిజన సంక్షేమానికి సేవ చేసే అవకాశం కల్పించడం శుభసూచకం**

గిరిజన సంక్షేమానికి గిరిజనుల అభివృద్ధికి చాలా రోజులుగా సేవ చేసే అవకాశం ప్రజాప్రతినిధులకు, అధికారులకు కల్పించడం చాలా శుభసూచకమని ఆ దిశగా మనం గిరిజన కుటుంబాల సంక్షేమానికి పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో తాగునీరు, కరెంటు, రోడ్డు సౌకర్యం, గిరిజన విద్యార్థిణి, విద్యార్థులకు నాణ్యత గల విద్య అందిస్తే గిరిజన కుటుంబాలు అభివృద్ధిలోకి వస్తాయని ఆ దిశగా అధికారులు చాలా కష్టపడి పనిచేసి గిరిజనుల మెప్పు పొందినప్పుడే మీరు చేసే పనికి సంతృప్తికరంగా ఉంటుందని ఆయన అన్నారు.



**ప్రభుత్వ పథకాలు అర్హులైన గిరిజనులకు అందేలా కృషి చేస్తున్నాం**

భద్రాచలం ఐటిడిఏ ద్వారా గిరిజనుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ద్వారా చేపట్టే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందే విధంగా కృషి చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. ఆదివాసీ గిరిజన గ్రామాలలో ముఖ్యంగా విద్యా, వైద్యం, పోడు భూముల సమస్యలు, గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. భద్రాచలం పరిధిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఒకటి, సాధారణ ఆసుపత్రి ఒకటి ఏరియా ఆసుపత్రి 2, సామాజిక ఆసుపత్రిలో 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల 38 ఆరోగ్య ఉప కేంద్రాలు 329 పల్లె దవాఖానాలు 193బస్తీ దవాఖానాలు అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్స్ నాలుగు గిరిజన నర్సింగ్ ట్రైన్ స్కూల్ ఒకటి పనిచేస్తున్నాయని, అత్యవసర వాహనాలు 108 వాహనంలో 27102 వాహనం 24 గిరిజనుల అత్యవసర సేవలకు వినియోగిస్తున్నామని అన్నారు.

# సమ్మక్క జగిత్యాల ప్రాంత బిడ్డ

### 12వ శతాబ్దంలో పొలాస ప్రాంతం గిరిజన దొర మేడ రాజు పాలన

### పగిడిద్దరాజు-సమ్మక్కలకు సారలమ్మ, నాగులమ్మ ఇద్దరు కూతుళ్లు

### ఇప్పటికీ పొలాసలో సమ్మక్కసారలమ్మ దేవాలయం

### 21 నుండి 24 వరకు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర




**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** సమ్మక్క జగిత్యాల ప్రాంతంలోని పొలాస గ్రామానికి చెందినదని ఇప్పటికీ, గ్రామస్తులు, వయోవృద్దులు చెబుతుంటారు. రాష్ట్రంలో పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ఈనెల ఫిబ్రవరీ 21 నుండి 24 వరకు నిర్వహిస్తున్నారు. అడవి తల్లులను దర్శించుకుంటే చాలూ అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం.

**సమ్మక్క జగిత్యాల జిల్లా పొలాస వాసియే..**

సమ్మక్క సారలమ్మకు సంబంధించిన జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామస్తులు వయోవృద్దుల కథనం ప్రకారం ఇలా ఉంది. ప్రస్తుత జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస అప్పటి పొలవాసను 12 శతాబ్దంలో గిరిజన దొర మేడరాజు పాలించాడు.(ఈ గ్రామంలో సమ్మక్క సారలమ్మల గుడి ప్రాచీనకాలం నుంచి ఉంది) ఆ రాజు వేటకు వెళ్లినప్పుడు అక్కడ పులుల సంరక్షణలో దివ్యకాంతులతో ఉన్న పసిపాపను చూసి గ్రామానికి తీసుకువచ్చి సమ్మక్క అని పేరు పెట్టారు. ఆ పసిపాప గ్రామంలో అడుగుపెట్టినప్పటి నుంచి అన్ని శుభాలే జరిగాయి. యుక్త వయస్సు వచ్చిన సమ్మక్కను మేడారం పాలించే పగిడిద్ద రాజుతో వివాహం జరిగింది. పగిడిద్ద రాజు మేడ రాజుకు మేనల్లుడు, పడిగిద్దరాజు సమ్మక్కలకు సారలమ్మ నాగులమ్మ కూతుర్లు జంపన్న కుమారుడు గోవింద రాజులతో సారలమ్మకు పెళ్లి చేశారు. మేడారం ప్రాంతం గోదావరి నదికి దగ్గరగా ఉంటుంది. ఈ ప్రాంతంలో ఉన్న సారవంతమైన భూములను ఆక్రమించేందుకు కాకతీయ రాజు రుద్రదేవుడు మేడారంపై దండెత్తాడు. మాఘ శుద్దపౌర్ణమి నాడు కాకతీయుల శక్తికి పగిడిద్ద రాజు ,సారలమ్మ నాగులమ్మ గోవింద రాజులు వీరమరణం పొందారు. శత్రువుల చేతికి చిక్కి చావడం ఇష్టం లేని జంపన్న అక్కడికి సమీపంలోని సంపెంగ వాగులోకి దూకి మరణించాడు. అప్పటి నుంచి ఈ వాగుని జంపన్న వాగుగా పిలుస్తున్నారు. భర్త, కొడుకు, అల్లుడు, కూతురుల మరణ వార్త విన్న సమ్మక్క ఆందోళనకు లోను కాకుండా యుద్ద భూమిలో వీరోచితంగా పోరాడింది. సమ్మక్క దాటికి తట్టుకోలేక శత్రు వర్గంలో ఒకడు వెనుక నుంచి బల్లెంతో బలంగా పొడిచిండు. తన రక్తంతో తడిస్తే ఈ ప్రాంతమంతా కరువు కాటకాలతో నిండి పోతుందని ఉద్దేశ్యంతో తన గాయానికి కట్టుకుని శత్రువులను హతమార్చుతూ మేడారం సమీపంలో ఉన్న చిలుకల గుట్ట వైపు పోతూ మార్గ మద్యంలోనే అదృశ్యమైనది. గిరిజనులు సమ్మక్క కోసం అడవి అంతా గాలించగా నాగ వృక్షం నీడలో ఉన్న పాము పుట్ట దగ్గర పసుపు కుంకుమల భరిణ కనిపించింది. గిరిజనులు ఈ భరిణను సమ్మక్కగా భావించి తమ కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకుంటూ జాతర చేసుకుంటున్నారు. మేడారం జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేస్తారు. ఈ తరువాత సమ్మక్క సారలమ్మ మహాజాతరలో పాల్గొని పూజలు చేస్తారు. రెండేళ్లకోసారి నాలుగు రోజుల పాటు ఈ మహా జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతుంది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ మహాజాతరకు ఆరు వేల ప్రత్యేక ఆర్టీసి బస్సులు ఏర్పాటు చేసినట్లు మేడారం జాతర కోసం ప్రత్యేకంగా 60 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన బస్టాండ్ ఏర్పాటుచేసి ప్రారంభోత్సవంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని ప్రారంభించారు. అంతే కాకుండా భక్తుల కోసం 30 ప్రత్యేక రైళ్లు, ప్రత్యేక, హెలికాప్టర్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సమ్మక్క సారలమ్మ జాతరకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి అధికసంఖ్యలో లక్షలలో భక్తులు వస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు ఐఎఎస్ అధికారులతో పాటు, ప్రత్యేక రవాణా సౌకర్యంతో పాటు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

# నిరర్థక ఆస్తులుగా రూ.7,050 కోట్ల వ్యవసాయ రుణాలు

### రాష్ట్రంలో 6.37 లక్షల రైతుల బ్యాంకు ఖాతాలు బంద్

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** వ్యవసాయం నిమిత్తం తీసుకున్న రుణాలు చెల్లించడం లేదని తెలంగాణలోని 6.37 లక్షల మంది రైతు ఖాతాలను నిలుపుదల చేస్తూ సహకార, వాణిజ్య బ్యాంకులు కీలక నిర్ణయం తీసుకున్నాయి.

ఈ రైతులందరి ఖాతాలను నిరర్థక ఆస్తులుగా నమోదు చేశాయి. వ్యవసాయం నిమిత్తం తీసుకున్న రుణాలను దీర్ఘకాలంగా చెల్లించడం లేదనే కారణంతో ఈ ఖాతాలను నిరర్థక ఆస్తులు (నాన్ పెర్ఫార్మింగ్ ఎసెట్స్ (ఎన్‌పిఏ))గా ప్రకటించాయి. ఈ జాబితాలోని రైతుల ఆస్తులను జప్తు చేయనున్నాయి. అంతేకాకుండా మళ్లీ కొత్తగా ఎటువంటి రుణాలు ఇవ్వడానికి అవకాశం లేకుండా చేశాయి.

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో నాన్ పెర్ఫార్మింగ్ ఎసెట్స్ అయిన రైతుల వివరాలపై బ్యాంకులు నివేదిక సమర్పించాయి.

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 75,61,395 మంది రైతులకు వివిధ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నాయి. ఇందులో గత సెప్టెంబరు నెల వరకూ 5.64 శాతం మేర 6,37,694 మంది రైతులు దీర్ఘకాలంగా రుణాలు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచేశారు. వీటిపై పలుమార్లు సంబంధిత రైతులపై వత్తిడి తెచ్చినా వారు స్పందించకపోవడంతో వీరందరిపై చర్యలు తీసుకున్నట్లు తాజాగా బ్యాంకర్లు ప్రకటించాయి. ఈ రైతుల నుండి అసలు, వడ్డీ కలిపి మొత్తంగా 7,050 కోట్ల రూపాయల మేరకు బకాయిలు రావాల్సి ఉన్నట్లు లెక్క తేల్చాయి. కాగా బ్యాంకులు తీసుకున్న ఈ నిర్ణయంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది. ప్రకృతి వైపరీత్యాలు, పంటల బీమా లేకపోవడం, గిట్టుబాటు ధరలు రాకపోవడం తదితర కారణాలతో పంటలు దెబ్బతిని నష్టపోయామని పలువురు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో అప్పులు తీర్చలేని పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. దీనికి తోడు రుణ మాఫీ కాకపోవడంతోనే తాము తీసుకున్న అప్పులు పెరిగిపోయాయని పలువురు రైతులు వాపోతున్నారు.

వ్యవసాయ రుణాలు మాఫీ అవుతాయని ఎదురు చూడటంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటనేది అర్థకం కావడం లేదని అంటున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# నేడు బల్దియా సర్వసభ్య సమావేశంపై సర్వత్రా ఆసక్తి

### బడ్జెట్ రూ.7,937 కోట్లు?.. సమావేశం సాఫీగా సాగేనా!

### హాజరు కానున్న బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) కౌన్సిల్ సర్వసభ్య సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కౌన్సిల్ సమావేశం సాఫీగా సాగుతుందా? లేదంటే గతంలో మాదిరిగా మళ్లీ రచ్చరచ్చగా మారుతుందా? అన్నది ప్రస్తుతం పార్టీ వర్గాల్లో చర్చనీయాశంగా మారింది. మరోవైపు సభలో అవిశ్వాస తీర్మానం ఉంటుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే అవిశ్వాసతీర్మానం పెడితే కాంగ్రెస్ పార్టీకి బలం లేదు. పలువురు కార్పోరేటర్లు పార్టీలోకి చేరిన తరువాత అవిశ్వాసం తీర్మానం పెట్టాలని భావిస్తున్నారు. రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ కావడంతో మేయర్ స్థానం కాంగ్రెస్ అయితే బాగుంటుందని నేతలు అంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ సీటు కాంగ్రెస్‌కే ఉండాలన్న ఆలోచనతో పార్టీ పావులు కదుపుతోంది. ఈ క్రమంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలా? వద్దా?న అన్న అంశంపై నేతలు చర్చిస్తున్నారు. ఈ సారి బల్దియా సమావేశం రాజకీయ కోణంతో పాటు బడ్జెట్ పద్దు సైతం ఉంది. ప్రధానంగా బల్దియా కౌన్సిల్ సమావేశం ప్రతి మూడు నెలలుకు ఒకసారి జరగాల్సి ఉంది. కానీ సమావేశం జరగగక ఆరునెలలు దాటింది. సమావేశాలు నిర్వహించడం లేదని మల్కాజిగిరి కార్పోరేటర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు చివాట్లు పెట్టి, ఆదేశాలు ఇవ్వడంతో ఆదేశాల మేరకు సమావేశం జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఈ నేపథ్యంలో సమావేశం ఎలా నిర్వహిస్తారన్నది ఆసక్తి నెలకొంది. ఇటీవల మేయర్ గద్వాల విజయలక్ష్మి సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వచ్చారు.

### కోల్‌కత్తా హైకోర్టులో విహెచ్‌పి పిటిషన్

### నేడు విచారణకు వచ్చే అవకాశం

## అక్బర్, సీత పేర్లు గల సింహాల ఎన్‌క్లోజర్లు మార్చండి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** పశ్చిమబెంగాల్‌లోని శిలిగుడి సఫారి పార్కులో అక్బర్, సీత పేర్లు ఉన్న సింహాల ఎన్‌క్లోజర్లు మార్చాలని కోల్‌కతా హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై సోమవారం విచారణ జరగనుంది. విశ్వహిందూ పరిషత్ ఈ నెల 16 న ఈ పిటిషన్ దాఖలు చేసింది.

త్రిపురలోని సిపాహిజలా జంతుప్రదర్శన శాల నుంచి రెండు సింహాలను తీసుకువచ్చారని, వాటికి అక్బర్, సీత అనే పేర్లు పెట్టి ఒకే ఎన్‌క్లోజర్‌లో పెట్టారని, ఇలా పెట్టడం సరికాదని వెంటనే వాటిని వేర్వేరు ఎన్‌క్లోజర్లలో పెట్టాలని నివేదించింది. జంతువులకు దేవీ, దేవతల పేర్లు పెట్టడంతో పాటు మతపర పేర్లు పెట్టడం సరికాదని కూడా పిటిషన్‌లో నివేదిం చారు. ఈ పిటిషన్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

# రాష్ట్రంలో ఆగని గంజాయి స్మగ్లింగ్

### కఠిన చట్టాలు లేకపోవడంతో పేట్రేగుతున్న నేరగాళ్లు


### స్మగర్లు పట్టుబడుతున్నా త్వరగా బెయిలు, శిక్షల శాతం తక్కువే

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గంజాయి మాఫియా పెట్రేగి పోతోంది. గంజాయి స్మగ్లర్ల భరతం పట్టేందుకు కఠిన చట్టాలు లేపోవడంతో స్మగ్లర్లు ప ట్టుబడుతున్నా ప్రయోజనం లేకుండా పోతోంది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో గంజాయి స్మగ్లర్లపై సాదాసీదా చట్టాలను అమలు చేస్తుండడంతో స్మగ్లర్లు ఇలా అ రెస్టయితే అలా బెయిలుపై విడుదలవుతున్నారు బెయిలుపై వస్తున్న వారు మళ్లీ స్మగ్లింగ్ కొనసాగిస్తూనే వున్నారు. గంజాయి మాఫియాను సమూలంగా రూపుమాపాలం టే సిఆర్‌పిసి చట్టాలలో మార్పులు తెచ్చి, ఒకసారి పట్టుబడ్డ స్మగ్లర్లకు ఏడాది నుంచి రెండేళ్ల వరకు బెయిలు రాకుండా చూసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి నేర గాళ్లకు కనీసం ఐదారేళ్ల జైలు శిక్ష పడేలా చేయాలని విశ్రాంత పోలీసు అధికారులంటున్నారు. ఇక గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నేరగాళ్లకు శిక్షలు పడుతున్న ఉదం తాలు కూడా అతి తక్కువగా అంటే ఐదు శాతం లోపేనని నిపుణులు చెబుతున్నారు.

తెలంగాణలో గంజాయిని సమూలంగా నాశనం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి పోలీసు, అబ్కారీ విభాగాలకు ఆదేశించడం తెలిసిందే. గంజాయి స్మగ్లర్లు ఎంతటి వారై నా ఉపేక్షించవద్దని, కటకటాల్లో నెట్టాలని కూడా సిఎం ఆదేశించారు. సిఎం ఆదేశాల మేరకు పోలీసు, అబ్కారీ విభాగాల అధికారులు నిత్యం వందలాది ప్రాంతాలలో దా డులు చేస్తూ పదుల సంఖ్యలో నేరగాళ్లను పట్టుకుంటూ వందలాది కిలోల గంజాయిని జప్తు చేస్తూనే వున్నారు. ఇంతవరకు బాగానే వున్నా గంజాయితో పట్టుబడుతున్న నేరగాళ్లు జైల్లో బెయిలు కోసం ఎంతకాలం వుంటున్నారని పరిశీలిస్తే అందరు ఆశ్చర్యపోతారు. వంద నుంచి 500 గ్రాముల లోపు గంజాయితో పట్టుబడుతున్న నేరగా ళ్లు నెల రెండు నెలలలోపే బెయిలుపై విడుదలవుతున్నారు. భారీ మొత్తంలో గంజాయితో దొరికిపోతున్న వారే ఐదారు నెలల పాటు జైల్లో వుంటున్నారు. ఈ టెక్నిక్ ఆ ధారంగా జంట నగరాలు, శివార్లలో పదుల సంఖ్యలో గంజాయి స్మగ్లర్లు తక్కువ మొత్తంలో గంజాయిని స్మగ్లింగ్ చేస్తూ తమ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. జంట నగరాలు, శివార్లతో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలలో ఇప్పుడు గంజాయి నిత్యావసర సరుకుగా మారిందంటే అతిశయోక్తి కాదు. గంజాయి స్మగ్లర్లకు కఠిన శిక్షలు పడాలంటే సిఆర్‌పిసి చట్టాలను మారిస్తే సరిపోతుందని వారంటున్నారు. గంజాయి ఎంత మొత్తం అయినా సరే మొదటిసారి ఏడాది, రెండవ సారి రెండేళ్లు, మూడవసారి ఐదేళ్ల వరకు బెయిలు లభించకుండా చేయడంతో పాటు ఈ కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ల్లో విచారణ చేయించి నేరగాళ్లకు కనీసం ఐదు నుంచి ఏడేళ్ల పాటు జైలు శిక్ష పడేలా చేయాలని విశ్రాంత పోలీసులతో పాటు నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల గంజాయి స్మగ్లర్ల భరతం పట్టవచ్చని వారంటున్నారు. ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రాల్లో గంజాయి స్మగ్లర్ల భరతం పట్టేందుకు కఠిన చట్టాలు లేవని వా రంటున్నారు. గంజాయి స్మగ్లర్ల భరతం పట్టేలా కఠిన చట్టాలు చేసి, డ్రంకన్ డ్రైవ్ తరహాలో ప్రచారం చేసి, ఆనక చట్టాలను అమలు చేస్తే మంచి ఫలితాలుంటాయని వా రంటున్నారు. రాష్ట్రంలో డ్రంకెన్ డ్రైవ్ ప్రారంభమైన తొలినాళ్లలో అందరు ఎగతాళి చేయగా ఇప్పుడు ఇది విజయవంతంగా అమలుతున్న విషయాన్ని వారు ఉదహరిస్తు న్నారు. అనేక రంగాలకు చెందిన వారు ఒకప్పుడు మద్యం తాగి వాహనాలు నడపడం ఫ్యాషన్‌గా భావించేవారు. గంజాయి స్మగ్లర్ల భరతం పట్టేందుకు డ్రంకన్ డ్రైవ్ తర హాల్లో స్పెషల్ డ్రైవ్‌లు చేబట్టి, ఈ సందర్భంగా దొరికిన వారికి కఠిన శిక్షలు పడేలా చేస్తే గంజాయిపై ఉక్కుపాదం మోపాలన్న సర్కారు సంకల్పం చాలావరకు నెరవేరి నట్టేనని నిపుణులు అంటున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్




**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి దిగుతున్నామని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడి నేతృత్వలో మరోసారి దేశంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని, మోడి ప్రధాని అవుతారన్నారు.

కాంగ్రెస్ పార్టీ దిక్కులేని పార్టీగా మారిందని, ఇండియా కూటమి ఎక్కడికో పోయిందన్నారు. రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలలో పోటీ చేస్తున్నామని, ఎవరితో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకుంటున్నామని తప్పుడు ప్రచారంచేస్తున్నారని మండిపడ్డారు. తాను కూడా పోటీ చేయాలా? వద్దా? అన్నది అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు.

**బిజెపి 3.0 ప్రభుత్వం రాబోతుంది: కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

దేశంలో రాజకీయ పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో బిజెపి 3.0 ప్రభుత్వం రాబోతుందని మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆధ్వర్యంలో ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు గత 9.5 సంవత్సరాలలో దేశం అన్ని రంగాల్లో సాధించిన మహత్తర విజయాలు అందరూ చూడదగినవే అన్నారు.

తాను బిజెపి వీడి కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు బిఆర్‌ఎస్ నేత కెటిఆర్ తప్పుడు ప్రచారం చేశారన్నారు. పింక్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

**ఒంటరిగానే పోటీ చేస్తాం: రాష్ట్రష ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి**

బిఆర్‌ఎస్‌తో బిజెపి పొత్తు పెట్టుకునే అవకాశం ఉందని మాజీ మంత్రి మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలను బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి ఖండించారు. తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేయాలని అధిష్టానం నిర్ణయించిందని స్పష్టం చేశారు. లోకసభ ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తుపెట్టుకోమని, జనసేతో పొత్తు ఉండదన్నారు. అసెంబ్లీ ఎన్నికల పరిస్థిలు, పార్లమెంటుఎన్నికల పరిస్థితులు వేరన్నారు.

# నందమూరి నటవారసుడు కొత్త లుక్!



'నటసింహ' నందమూరి బాలకృష్ణ నటవారసుడిగా మోక్షజ్ఞ ఎంట్రీ ఎపుడా అని అభిమానులు వెయిట్ చేస్తున్నారు.. ఈ విషయం ఎప్పటికపుడు సస్పెన్స్ క్రియేట్ చేస్తూనే ఉంది.. కాగా 'ఆదిత్య 999 మ్యాక్స్' అనే చిత్రంలోమోక్షజ్ఞ తెరంగేట్రం ఉంటుందని గతంలో ప్రకటన వచ్చింది. ఆయన స్లిమ్‌లుక్‌లోకి మారి కొన్నాళ్ల క్రితం ఫ్రెష్‌గా కన్పించేసరికి అసలైన ప్రిపరేషన్ మొదలైందని నందమూరి అభిమానులు సంబరంలో ఉన్నారు.. అంతేకాదు ఆయన నటన, డ్యాన్సులు, ఫైట్స్‌లో శిక్షణ పొందుతున్నారని టాక్ వచ్చింది కూడ. తాజాగా మోక్షజ్ఞ లుక్ మరింత షార్ప్‌గా క్రిస్పీగా కన్పించ టంతో ఇపుడు ఇక సమయం ఆసన్నమైందని భావిస్తున్నారు. మోక్షజ్ఞ కొత్త లుక్ ఇపుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారు తోంది.. ఇది బాలయ్య సినిమా సెట్స్‌కి వచ్చినప్పటి ఫొటోనా? లేక ఏదైనా ఫంక్షన్ నుంచిక్రాప్ చేసిన ఫొటోనా? అన్నది తెలియాల్సి ఉంది.



మెగాస్టార్ చిరంజీవి తన బిజీ షెడ్యూల్‌లో కొంత విరామం తీసుకుని భార్య సురేఖతో సమయాన్ని ఆస్వాదించటానికి వెకేషన్ కోసం అమెరికా వెళ్లారు.. ఆ ఇద్దరూ కలిసి దిగిన ఓ సెల్ఫీని కూడ షేర్ చేయటం అభిమానుల్లో ఆనందం నింపింది.మెగా ప్రాజెక్టు విశ్వంభర షూటింగ్‌కు తిరిగి వస్తాననని, అభిమానులకు భరోసా ఇసూనత అందరికీ మెగాస్టార్ ప్రేమ, ఉత్సాహాన్ని పంచుతూ ప్రేమికుల దినోత్సవ శుభాకాంక్షలు కూడ తెలిపారు.. ఇంతలోనే ఇపుడు మరోకొత్త ఫొటోను షేర్ చేశారాయన.. ఇందులో తన భార్యనుద్దేశించి అద్భుతమైన కవిత రాశారు.. 'నా జీవనరేఖ .నా సౌభాగ్య రేఖ.. నా భాగస్వామి సురేఖ!.. అంటూ చిరు ఎమోషనల్‌గా పోస్ట్‌చేశారు.. నా జీవితరేఖ నా శక్తిని గొప్ప మూలస్తంభం సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు . మెనీ మెనీ హ్యాపీ రిటర్న్స్ అంటూ.. హార్ట్ ఈమోజీని షేర్ చేశారు. ఇటీవల చిరు షేర్ చేస్తున్న ప్రతిఫ్యామిలీ ఫొటో అభిమానుల్లో వైరల్ అవుతున్న సంగత తెలిసిందే.. ఇదిలా ఉండగా, 'విశ్వంభర' విడుదల తేదీని 2025 జనవరి 10గా నిర్ణయించారు.. మీనాక్షి కీలకపాత్రలో నటిస్తున్న ఈచిత్రంలో త్రిష ఉన్నికృష్ణన్, తమన్నా భాటియా, శ్రీలీల కూడ నటిస్తున్నారని తెలిసింది. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి 'ఆస్కార్' గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



# శ్రీమతి పుట్టిన రోజున 'చిరు' కవిత

# 'రాబిన్‌హుడ్' కీలక షెడ్యూల్



హీరో నితిన్, టాలెంటెడ్ మేకర్ వెంకీ కుడుములతో చేస్తున్న చిత్రంలో 'రాబిన్ హుడ్'గా అందరినీ అలరించ బోతున్నారు. ఈ సక్సెస్‌కాంబోయూనిక్ క్రేజీ ప్రాజెక్టుతోరాబోతోంది.. టైటిల్ గ్లింప్స్ అందరి దృష్టిని ఆకర్షిం చింది.. నితిన్ పాత్రను పరిచయం చేసిన గ్లింప్స్ ఫన్నీగా ఉంది.. ఇదే అదే సమయంలో కాన్సెప్ట్, ప్రజెంటేషన్ పరంగా సరికొత్తగా ఉంది.. విజయవంతమైన నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది..రాబిన్‌హుడన కీలక షెడ్యూల్ తాజాగా మున్నార్‌లో పూర్తయింది.. ఈ షెడ్యూల్‌లో ముఖ్యమైన టాకీ పార్ట్స్, నితిన్, ఇతర నటీనటులపై భారీ యాక్షన్ బ్లాక్ చిత్రీకరించింది. త్వరలోనే సినిమా తదుపరి షెడ్యూల్ ప్రారంభం కానుంది.. నితిన్ సరికొత్త పాత్రలో కన్పించ నున్న ఈసినిమాలో ట్రెండీ లుక్‌లో అలరించ నున్నారు.. నటకిరీటి రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈచిత్రానికి అత్యున్నత సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జీవి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు.

జడలో మల్లెల చెండు.. సన్నజాజి నడుమునకు అందమైన వడ్డాణం.. పసుపు రంగు కోకా రవికెలో.. అందంగా వేషధారణ చూస్తుంటే మతి చెడకుండా ఉంటుందా?... చూడగానే బుట్టబొమ్మ అనే సాంగేసుకోకుండా కుర్రకారు ఉండగలదా?.. ఆ అందాల బుట్టబొమ్మ పూజా హెగ్డే...అమె సొగసైన అందం యువతరం గుండెల్లో గుబులుపెంచేలా ఫోజులిచ్చింది. కొన్ని ఫొట్లో అయితే బ్యాక్‌లెస్ ఫోజులతో మరింత అగ్గి రాజేసింది. ప్రస్తుతం పూజాహెగ్డే ఫొటోషూట్ ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. అమ్మడి కెరీర్ పరంగాచూస్తే ఇటీవల తెఉగు సినిమాలకు సంతకాలు చేయటం లేదని ఒకింత టాక్ విన్పిస్తోంది.. అయితే ఈ విషయాన్ని అమ్మడు ఖం డించింది. ఏళ్లతరబడి తన గురించి చాలా రాశారంటూ ఆమె పేర్కొంది.. తాను ప్రైవేట్ జెట్ కొన్నానని రాశారని, ఆ విషయాన్ని అమ్మడ చదివి అది నిజమేనా? అని అడిగిందని అంటూ తేలికగా నవ్వేసింది. నేను మాత్రం సినిమాల గురించి ఉఉత్సాహంగా ఉంటేనే ఎంపిక చేసుకుం టానని, ఎందుకంటే నన్ను సెట్స్‌కి బలవంతంగా లాగటం ఇష్టం లేదని చెప్పింది.. ఒక ఆర్టిస్టుగా నేను విభిన్నమ పనులు చేయటానికి ఇష్టపడతానని, ప్రేక్షకులు, అభిమానులను ఎగ్జయిట్ చేసేలా ఏదైనా చేయాలనుకుంటున్నాను.. అని చెప్పింది.. కొన్ని కథలను విన్నానని, కానీ అవి నాకు నచ్చలేదని, కాబట్టి వేచి ఉండి సరైన చిత్రాన్ని ఎంచుకుంటానని ఈ 'బుట్టబొమ్మ' చెప్పుకొచ్చింది.

# చీరలో 'బుట్టబొమ్మ' అందం

# పదిరెట్లు ఎక్కువే: బన్నీ




క్రేజీ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో జాతీయ ఉత్తమ నటుడు అల్లు అర్జున్ హీరోగా రూపొందుతున్న పుష్ప2పై రోజురోజుకీ అంచనాలు పెరిగిపోతున్నాయి.. పుష్ప1 సినిమా పాన్‌ఇండియా రేంజ్‌లోభారీ విజయం సొంతం చేసుకోవటంతోపాటు మ్యూజిక్ అంతర్జాతీయ స్థాయిలో సోషల్‌మీడియాలో ట్రెండ్ అయిన సంగతి తెలిసిందే. అయితే పుష్ప2 కోసం అల్లు అర్జున్ చాలా కష్టపడుతున్నారు. దర్శకుడు సుకుమార్ ఏడాది పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ నిర్వహించి షూటింగ్ స్టార్ట్ చేశారు.. ఆగస్టులో ఈ సినిమా విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు కూడ.. సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది..ఇదిలా ఉంటే తాజాగా 74వ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అల్లు అర్జున్ పాల్గొన్నారు.. ఆ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అల్లు అర్జున్ పుష్ప2పై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. పుష్ప 1తో పోల్చితే పుష్ప2లో పుష్పరాజ్ పాత్ర ఓ రేంజ్‌లో ఉంటుందని, 10 రెట్లు ఎక్కువ అన్నట్టుగా క్యారెక్టర్ స్కేల్, ప్రజెం టేషన్ ఉంటుందని బన్నీ తెలిపారు. పుష్ప ది రూల్..లో తన పాత్ర చాలా కొత్తగా ఉంటుందని, పుష్ప ది రైజ్..తో పోల్చితే చాలా విభిన్నంగా ఉంటుందని అల్లు అర్జున్ వ్యాఖ్యానించారు. పాత్ర స్వభావం పూర్తిగా మార్చి కథను రూపొందించినట్టు తెలిపారు. పుష్ప1లోని నటనకు గాను అల్లు అర్జున్ జాతీయ ఉత్తమ నటుడు అవార్డును సొంతం చేసుకున్న విషయం విదితమే. ఇందులో బన్నీ పాత్ర పార్ట్1 కంటే పది రెట్లు ది బెస్ట్ అన్నట్టుగా ఉంటుంది కనుక వసూళ్లు కూడ అదేస్థాయిలో ఉండే అవకాశాలున్నాయని అంటున్నారు. మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించగా, ఫాహద్ ఫాజిల్ కీలకపాత్రలో కన్పించనున్నారు.

# ఇండియన్ సినిమాలో తొలి ఎ1 లిరికల్ వీడియో

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్దం భాస్కర్ నారాయణ.. అద్భుతమైన ప్రమోషనల్‌న కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు.. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి స్పందన రాబట్టుకుంది. ప్రేక్షకుల్లో ఈచిత్రంపై క్యూరియాసిటీని పెంచేసింది.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం టైటిల్ సాంగ్ వైరల్ అయ్యింది.. మార్చి 1న చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈచిత్రం నుంచి శివ ట్రాప్ ట్రాన్స్.. పాటనురిలీజ్ చేశారు. ఆస్కార్ విజేత కీరవాణి ఈ పాటను లాంచ్ చేశారు. శ్రీచరణ్ పాకాల కంపోజ్ చేసిన ఈ పాట గూస్ బంప్స్



తెప్పించింది. ఇండియన్ సినిమాలో మొదటి ఎ1 జెనరేటెడ్ లిరికల్ వీడియో ఇదే కావటం విశేషం.. హీరో సుహాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. దర్శకుడు విజయ్ కనకమేడల, హీరోయిన్ వర్ష బొల్లమ్మ పాల్గొన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ, నిర్మాతలు స్నేహాల్, శశిధర్, కార్తీక్ గారికి, దర్శకుడు పురుషోత్తం రాజ్‌కు అభినందనలు అని తెలిపారు. ప్రొడక్షన్ వాల్యూస్ చాలా అద్భుతంగా ఉన్నాయన్నారు.. శివ జెన్యూన్ పర్సన్ అని, రాశి చాలా మంచి నటి అని అన్నారు. తప్పకుండా ఈచిత్రాన్ని అందరూ చూడాలని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కనకమేడల విజయ్, హీరో వర్ష బొల్లమ్మ, హీరో శివ కందుకూరి, దర్శకుడు పురుషోత్తమ్ రాజ్, రాజ్‌కందుకూరి, హీరోయిన్ రాశిసింగ్, సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, నిర్మాతలు స్నేహాల్, శశిధర్, కార్తీక్ మాట్లాడుతూ, ట్రైలర్ అద్భుతమైన స్పందనతో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసిందన్నారు. ఈపాటను లాంచ్ చేసిన కీరవాణి గారికి కృతజ్ఞతలు అని తెలిపారు..మార్చి 1న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు.




# మరణం నుంచి తప్పించుకున్నాం: రష్మిక పోస్ట్

ఇటీవల యానిమల్ మూవీతో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న నేషనల్ క్రష్ రష్మికమందన్నా ప్రస్తుతం పుష్ప2 సహా చేతినిండా పలు ప్రాజెక్టులతో బిజీగా ఉంది. సౌత్‌తోపాటు నార్త్‌లో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది.. బాలీవుడ్ లో వరుస ఆఫర్స్ దక్కించు కుంటోంది.. తాజాగా ఈ భామ ప్రమాదం నుంచి తృటిలో బయటపడింది .ఇటీవల ఓసినిమా షూటింగ్‌లో పాల్గొనేందుకు ముంబయికి వెళ్లింది. అయితే ముంబయి నుంచి హైదరాబాద్‌కు ఓ విమానంలో బయలుదేరింది.. ఆ సమయంలో ఆమెతో మరో నటి శ్రద్ధాదాస్ కూడ ఉంది.. వారిద్దరూ ప్రయాణిస్తున్న ఎయిర్ విస్తారా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది.. దీంతో ఒక్కసారి విమానం షేక్ అయ్యిందట.. ఇద్దరు హీరోయిన్లతోపాటు ప్రయాణి కులం తాభయా నక అనుభవం ఎదుర్కొ న్నారు.. బయలు దేరిన అరగంటోలోనే మళ్లీ ఆ విమానం వెనక్కి తిరిగి ముంబయికి చేరుకుంది. ఈ విష యాన్ని రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ లో ఒక పిక్ షేర్ చేస్తూ పంచుకుంది.. ఈ రోజు మరణం నుంచి తప్పించు కున్నాం.. అంటూ కాస్త వ్యంగ్యం గా పోస్ట్ పెట్టింది. కాగా ఆమె ఫాన్స్ ఏమైందో అని ఒకింత కంగారు పడ్డారు.. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు ప్రకటించంతో అంతా ఊపిరి పీల్చు కున్నా రు. మరికొందరైతే థాంక్ గాడ్.. మా బ్యూటీకి ఏం కాలేదంటూ.. పోస్టులు పెట్టారు.




న్యూ ఫొటో లుక్: ప్రణీత సుభాష్

# వేదిక సస్పెన్స్ థ్రిల్లర్ 'ఫియర్'

హీరోయిన్ వేదిక లీడ్‌రోల్‌లో నటించి చిత్రం ఫియర్.. ఈచిత్రం షూటింగ్ పూర్తయింది.. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి, సామ సురేందర్‌రెడ్డి కో ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు హరిత గోగినేని ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు.. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కన్పించనున్నారు. చిత్రీకరణ పూర్తయిన సందర్భంగా ఈసినిమాకు గుమ్మడికాయ కొట్టారు. షూటింగ్



ప్రారంభించుకుని సింగిల్ షెడ్యూల్‌లో పూర్తిచేసుకోవటం విశేషం.. డైరెక్టర్‌గా మొదటి సినిమా అయినా హరిత గోగినేని ఎంతో క్లారిటీతో ఫియర్ చిత్రాన్ని తెరకెక్కించారు.. వేదిక కోఆపరేషన్, ఇతర ఆర్టిస్టుల సపోర్ట్ మూవీ టీం పక్కా ప్లాన్ చేశారు కాబట్టే ఇంత తక్కువ సమయంలో షూటింగ్ కంప్లీట్ చేయగలిగారు.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు స్టార్ట్ అయ్యాయి.. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చిందని, త్వరలో థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తామని మేకర్స్ తెలిపారు.

# సూపర్ ఉమెన్ మూవీ 'ఇంద్రాణి'



యానీయా భరద్వాజ్, కబీర్ దుహాన్‌సింగ్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం ఇంద్రాణి. అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో వినూత్నమైన టైమ్ ట్రావెల్ కాన్సెప్టుతో తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈమూవీ రూపొందుతోంది.. ఈ మూవీ ద్వారా స్టెఫన్ పల్లం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. వెరోనికా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై స్టాన్లీ సుమన్‌బాబు నిర్మాణ సారథనయంలో సుధీర్ వేల్పుల , కెకె రెడ్డి, జైసన్ సహా నిర్మాతలుగా వ్యవహరిస్తు న్నారు.. సాయి కార్తీక్ సంగీత దర్శకత్వం వహించారు.. ప్రనయిత జిజిన, గరీమా కౌశల్, ప్రతాప్‌సింగ్, అజయ్, సప్తగిరి తదితరులునటించారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కుమంచి స్పందన వచ్చింది.. తాజాగా మూవీ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ప్రదర్శించారు.. మెలొడీ బ్రహ్మ మణిశర్మ , ప్రముఖ నిర్మాత అనీల్ సుంకర ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మణిశర్మ మాట్లాడుతూ, ఇంద్రాణి ట్రైలర్ చాలా బాగుందన్నారు. సాంగ్స్ కూడ బాగున్నాయనితెలిపారు. టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ అని తెలిపారు. ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ, అమెరికాలో ఉంటూ కూడ ఇక్కడ మూవీ నిర్మించిన కెకె రెడ్డి, ఆయన మిత్రులకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. సినిమా మీద ప్యాషన్ ఉంటే తప్ప ఇది సాధ్యం కాదన్నారు. వారు నామిత్రులు అనిచెప్పుకోవటానికి గర్వపడుతున్నానని అన్నారు. ఇంద్రాణి పేరులోనే క్రియేటివిటీ ఉందన్నారు. పోస్టర్‌ను చూడగానే డైరెక్టు విజన్ అర్థమైందన్నారు. ఏప్రిల్ 5న రిలీజ్ చేస్తున్నామని అన్నారు.

# శిరోజాలకు వంట సోడా



ఆయా సీజన్లకు తగ్గట్లు శరీరమెలా స్పందిస్తుందో, జుట్టు ఆరోగ్యం కూడా మారుతూ ఉంటుంది. చలికాలంలో చుండ్రు సమస్య వేధిస్తుంది. దీన్ని దూరంగా ఉంచాలంటే కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు.

★ చలికాలంలో మాడుపై చర్మం పొడారి, చుండ్రు ఎక్కువగా పెరగడానికి కారణమవుతుంది. దీనివల్ల దురద, ఇన్ఫెక్షన్లూ వస్తాయి. నిర్లక్ష్యం చేస్తే శిరోజాలు రాలే ప్రమాదాన్ని ఆపలేం. అందుకే, ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి. అలాగని గాఢత ఎక్కువగా ఉన్న షాంపూల వినియోగం సమస్యను రెట్టింపు చేస్తుంది.

★ వంటసోడాలో తగినన్ని నీళ్లు కలిపి మాడుకి రాసి అయిదు నిమిషాలుంచాలి. ఆ తర్వాత మృదువుగా చేతులతో రుద్దుతూ గోరువెచ్చని నీటితో శుభ్రపరిస్తే మృతకణాలు దూరమవుతాయి. చుండ్రు సమస్య వదిలిపోవడంతో దురద, శిరోజాలు రాలడం వంటివాటికీ చెక్ పెట్టొచ్చు.

★ తలస్నానానికి ముందు తాజా కలబంద గుజ్జును మాడు నుంచి చివర్ల వరకే రాసి అరగంట ఆరనివ్వాలి. తరువాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లైనా చేస్తే.. చుండ్రు దూరమవుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి జుట్టు రాలడాన్ని అరికడుతుంది. కలబంద గుజ్జులోని యాంటీ ఫంగల్ గుణాలు పొడారడం, దురద వంటివన్నీ దూరం చేస్తాయి.

★ తలస్నానానికి పది నిమిషాల ముందు నిమ్మరసాన్ని రాసి తర్వాత శుభ్రపరిస్తే చాలు. ఇందులోని ఎసిడిటీ మాడుపై పిహెచ్ స్థాయిలను సమన్వయం చేస్తుంది. చుండ్రు పోవడానికి దోహదపడుతుంది.

★. పెరుగును తలకు పట్టించి అరగంట ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపుతో తలస్నానం చేస్తే చాలు. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చుండ్రును తరిమికొడుతుంది. జుట్టుకు మాయిశ్చరైజర్‌లా పనిచేసి మృదుత్వాన్నిస్తుంది.

**చెలి చిట్కా**

బజ్జీలు కరకరలాడాలంటే శనగపిండిని బియ్యపు పిండిని తీసుకోండి దానిలో తగిన మోతాదులో ఉప్పు కారం వేయండి తర్వాత చిడికెడు సోడా ఉప్పు కొద్దిగా బేకింగ్ పౌడర్ కొద్దిగా బొంబాయి ర్వ, వేడినీరుపోసి బాగా కలపాలి ఆ మిశ్రమంలో బంగాళాదుంప అరటికాయ నేతిబీరకాయ కాలీఫ్లవర్ ముక్కలను ముంచి దోరగా వేయించండి.

# చీకటి నిండిన కళ్లలో వెలుగులు..




**ఏడు కోట్ల మందికి కంటి పరీక్షలు.. అరకోటిమందికి శస్త్ర చికిత్సలు.. 160 దేశాలకు ఎగుమతవుతోన్న నేత్ర సంరక్షణ ఉత్పత్తులు.. సాధారణ పల్లె యువతులే అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా వైద్య నిపుణులుగా మారుతున్న వైనం.. డాక్టర్ జి.నాచ్చియార్ సంకల్ప ఫలాల్లో ఇవి మచ్చుకు కొన్నే. 'అరవింద్ ఐకేర్ సిస్టమ్'ని ముందుండి నడిపిస్తున్న నాచ్చియార్ పద్మశ్రీ అందుకున్న సందర్భంగా పంచుకున్న అనుభవాలివి..**

చీకటి నిండిన కళ్లలో వెలుగులు నింపాలనే సంకల్పం.. తమిళనాడులోని మా సొంతూరు వడమలాపురంలో మొదలైంది. మాది రైతు కుటుంబం. చిన్నతనంలోనే నాన్నని కోల్పోవడంతో.. అన్నయ గోవిందప్ప వెంటకస్వామే అన్నీ అయి పెంచారు. మొదట్లో పిల్లల డాక్టర్ అవ్వాలనేది నా కల. ఓ రోజు అన్నయ్య నన్ను పిలిచి.. నీతోపాటు చదువుకోవాల్సిన ఆ పిల్లలు.. చూపులేక ఎలా కర్రల సాయంతో నడుస్తున్నారో చూశావా? నవ్వు ఆప్తల్మాలజిస్ట్ అయితే వాళ్ల కళ్లల్లో వెలుగు నింపొచ్చు అన్నారు. ఆయానా కంటి వైద్య నిపుణుడే. డాక్టర్ వి'గా పేరొందిన ప్రజా వైద్యుడాయన. అలా అన్నయ్య సలహాతో.. ఎంబిబిఎస్, ఎంఎస్ చేశా. చికాగో వెళ్లి ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. అప్పటికే అన్నయ్య ఆధ్వరనయంలో 12 పడకల అరవింద్ ఐ ఆసుపత్రి నడుస్తోంది. లక్షలమంది అంధత్వంతో బాధపడుతుంటే మా ప్రయత్నం చిన్నదనిపించింది నాకు. అందుకే కంటి-మెదడు సమస్యల అధ్యయనం కోసం హార్వర్డ్ యూనివరిసటీకెళ్లి న్యూరో ఆప్తల్మాలజీలో ఫెలోషిప్ చేశా. దేశంలోనే తొలి న్యూరో-ఆప్తల్మాలజిస్ట్‌ని నేను.

**మహిళా సైన్యంతో...** గ్రామాల్లో చూపులేనివారు లక్షల్లో ఉన్నారు. మా సిబ్బంది చూస్తే తక్కువ. అప్పుడే నాకు పారామెడికల్ ప్రోగ్రామ్ ఆలోచన వచ్చింది. పెద్ద చదువులు చదువుకునే స్తోమతలేక ఇంటిపట్టునే ఉన్న యువతులని నా బలంగా మార్చుకోవాలనుకున్నా. అంధత్వంపై మే చేస్తోన్న పోరాట యజ్ఞంలో భాగమవ్వాలని వాళ్లకు పిలుపునిచ్చా. మరో పక్క ఆసుపత్రులూ, అనుబంధ పరీక్షా కేంద్రాలూ పెంచుకుంటూ అందుకనుగుణంగా ఏటా 500 మంది యువతులకు ఉద్యోగాలిస్తూ వచ్చాను. ప్రతి ఒక్కరికీ రెండేళ్లు శిక్షణ అందించి, మిడ్‌లెవెల్ ఆఫ్తాల్మిక్ పర్సనల్ (ఎంఎల్‌ఓపి)గా మార్చాం. వీరంతా కంటి పరీక్షలు, ఆపరేషన్లప్పుడు సహకరిస్తారు. గ్రామాల్లో క్యాంపులు పెట్టడం, అవగాహన పెంచడం లోనూ వీళ్లే కీలకం. అలా తమిళనాడు, ఎపిల్లో 14 స్పెషాలిటీ ఆసుపత్రుల్నీ, ప్రపంచ వ్యాప్తంగా 400 కంటిపరీక్ష తెరిచాం. ఈ మొత్తం వ్యవస్థలో ఆరువేలమంది సిబ్బంది పనిచేస్తుంటే అందులో 90 శాతం మహిళలున్నారు.

ఈ సైన్యమే మా అరవింద్ ఐకేర్ వ్యవస్థకి బలం, బలగం, రోగులని ఎంతో ప్రేమగా చూసుకుంటారు. మా ఆసుపత్రుల్లో పేద మధ్యతరగతి వర్గాలకు వైద్యం ఉచితం ఇప్పటివరకూ 7.78 కోట్ల మంది రోగుల్ని పరీక్షించి.. 87 లక్షల మందికి సర్జరీలు చేశాం.



అందులో 48 శాతం మందికి ఉచిత, సబ్సిడీ విధానంలో శస్త్ర చికిత్సలు చేశాం. ప్రపంచవ్యాప్తంగా 4వేల మందికి పైగా కంటివైద్యులు మాతో కలిసి పనిచేస్తున్నారు. అరో ల్యాబ్‌ని ప్రారంభించి.. తక్కువ ధరకే కంటి సంరక్షణా ఉత్పత్తులు తయారుచేసి 160 దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. ఆసక్తి ఉన్నవారు పిజి మొదలుకుని వివిధ కోర్సులు చేసే అవకాశమూ మా సంస్థలో ఉంది.

**80 ఎకరాల్లో సాగు చేస్తూ...** డైరెక్టర్‌గా ఓ పక్క సంస్థను నడిపిస్తూనే.. మరోపక్క నా కిష్టమైన వ్యవసాయాన్నీ చేస్తున్నా. 80 ఎకరాల్లో సేంద్రియసాగు చేస్తూ ఇక్కడ పండిన పండ్లు, కూరగాయలు, ధాన్యాలని ఆసుపత్రి సిబ్బందికీ, క్యాంటీన్‌కీ పంపిస్తున్నా. సేంద్రియ సాగులో శిక్షణ ఇచ్చే 'అరోఫామ్'నీ ఏర్పాటుచేశా. ఇక్కడా యువతులకే ప్రాధాన్యం. అన్నట్టు నా వయసు ఎంతో చెప్పనే లేదు కదూ! 84 ఏళ్లు. ప్రపంచవ్యాప్తంగా ఇంకా ఎన్నో కంటి ఆసుపత్రులు తెరవాలనీ, నాణ్యమైన ఆహార ఉత్పత్తుల్ని అందివ్వాలన్నదే నా లక్ష్యం. ఆ కల నెరవేరేవరకూ నేను అలసిపోను.

# కాల్షియం అందించే ద్రాక్ష..

**సీజన్‌తో సంబంధం లేకుండా దొరికే పండ్లలో ద్రాక్ష ఒకటి! పండైనా, ఎండినదైనా ఇది మనకు అందించే పోషకాలెన్నో! శారీరకంగానే కాదు.. మానసికంగానూ ఆరోగ్య ప్రయోజనాలు అందించే దీని గురించి తెలుసుకుందాం..**



★. 30 దాటాక కొందరు మహిళల్లో ఎముక బలం తగ్గుతుంది. ద్రాక్షను తరచూ తీసుకోండి. దీనిలో క్యాల్షియం పొటాషియం, మెగ్నీసియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండి, ఎముకలను దృఢంగా చేయడంలో సాయపడతాయి. పాలిఫినాల్ రక్తంలోని చెడుకొవ్వులను కరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

★. ద్రాక్షలోని మెలటోనిన్ ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. దీనిలోని పోషకాలు అల్జీమర్స్‌నీ దరి చేరనీయవు.

★ యాంటీఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్, ఎండవల్ల జరిగే నష్టం నుంచి కాపాడతాయి. విటమిన్ సి చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా తయారయ్యేలా చేయడమే కాదు. రోగనిరోధకతనూ అందిస్తుంది.

★ కెలోరీలు తక్కువ, నీటి శాతం ఎక్కువ. అధిక మోతాదులో ఉండే

# కరివేపాకుతో పచ్చడి

కావలసినవి

: కరివేపాకులు- రెండు కప్పులు, ఎండుమిర్చీ-10, చింతపండు-పెద్ద ఉసిరికాయ అంత పరిమాణం, పొట్టు తీసిన మినపగుళ్లు - ఒకటిన్నర టేబుల స్పూను, నువ్వులు, టీ స్పూను, ఉప్పు రుచి సరిపచడా, పచ్చికొబ్బరి తురరుము-ముప్పావు కప్పు, బెల్లం-టేబుల్ స్పూను,



తయారీ :

★ బాణలిలో నూనెవేసి కాగనివ్వాలి. కాగిన నూనెలో మినపగుళ్లు, ఎండు మిర్చి వేయించి పక్కన పెట్టుకోవాలి.

★ ఇదే బాణలిలో నువ్వులు వేసి దోరగా వేయించాలి. ఇవి వేగిన తరవుఅత కరివేపాకు ఆకులు, చింతపండు , రుచి సరిపడా ఉప్పువేసి వేయించాలి.

★ కరివేపాకు వేగిన తరువాత దించేసి, కొబ్బరి తురుము వేసికలిపి పక్కన పెట్టుకోవాలి.

★ కరివేపాకు మిశ్రమం వేడి తగ్గిన తరువాత బెల్లం వేసి మెత్తగా నూరుకుంటే కరివేపాకు పచ్చడి రెడీ. అన్నం, చపాతీ, ఇడ్లీ, దోశవల్లోకి బావుంటుంది.

# రాతి పాత్రలు వాడేద్దాం !









రోటి పచ్చళ్ల కోసమో.. మసాలాలు దంచుకోవడానికో చిన్న చిన్న రోళ్లను వంటగదిలో ఉంచుకోవడం మామూలే! ఆహారాన్ని సర్వ్ చేసుకోవడానికీ, మసాలాలు దాచుకోవడానికీ వాడొచ్చని తెలుసా? ఇవి అలాంటివే! మసాలా డబ్బాలు, రోటీ ఉంచే డబ్బా, ఫ్రూట్ బౌల్, ఇలా భిన్న రూపాల్లో దొరుకుతున్నాయి. త్వరగా పాడవ్వవు, అనారోగ్యాలకు దారి తీస్తాయన్న బెంగా ఉండదు. ఆరోగ్య స్పృహ ఉన్నవారికీ, ప్రకృతికి హాని కలిగించకూడదు అనుకునేవారికీ చక్కని ఎంపిక. కావాలనుకుంటే మీరూ ప్రయత్నించేయండి.









# జిడ్డుదనాన్ని దూరం చేసే..



**జిడ్డు చర్మంతో బాధపడే అమ్మాయిలు చాలామందే ఉంటారు. ఈ చర్మతత్వం మొటిమలు, మచ్చలకు కారణమవుతుంది. అందుకే కొన్ని ఇంటి చిట్కాలతో జిడ్డుదనాన్ని దూరం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.**

- పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక గడిగేసుకోవాలి. తద్వారా చర్మంపై జిడ్డుదనం తొలగుతుంది. జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకొస్తుంది.
- తేనెతోనూ ముఖంపై జిడ్డుదనాన్ని తొలగించచ్చు. ఇందుకోసం తేనెను ముఖానికి పూతలా పూసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఫలితం ఉంటుంది.
- ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా, నిమ్మరసంతో తయారుచేసిన ఐస్‌క్యూబ్‌లతో ముఖాన్ని రుద్దుకున్నా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.
- గుడ్డులోని తెల్లసొన, ద్రాక్షరసం, నిమ్మరసం.. ఈ మూడింటినీ కొద్ది మొత్తాల్లో తీసుకొని మిశ్రమంగా చేసుకోఎవాల. దీన్ని ముఖానికి పూసుకొని పావుగంట తర్వాత కడగేసుకోవాలి. నిమ్మరసం సహజసిద్ధమైన కేన్సర్‌గా పనిచేస్తుంది. గడ్డులోని తెల్లసొన చర్మం బిగుతుగా మారడానికి, ద్రాక్షరసం చర్మం మృదువుగా మారడానికి ఉపకరిస్తాయి.
- . సాధారణంగా ఆయిలీ స్కిన్ ఉన్నవారు ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటూ ఉంటారు. ఇది మంచిది కాదు. ఎందుకంటే ఈ క్రమంలో పదే పదే సోప్ లేదా ఫేస్‌వాష్ వాడతే.. వాటిలో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. కాబట్టి సాధారణ నీటితో రోజుకు రెండు లేదా మూడు సార్లు ముఖం శుభ్రం చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.
- నీళ్లలో చెంచా ఉప్పు కలిపి ఒక స్ప్రే బాటిల్‌ఓ పోసుకుని దగ్గర పెట్టుకోండి. రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఆ నీటిని ముఖం మీద స్ప్రే చేసుకుని ముఖం అంతా సమానంగా పరచాలి. కాసేపు అలాగే ఆరనివ్వాలి. దీనివల్ల కూడా జిడ్డుదనం క్రమంగా తగ్గుముఖం పడుతుంది.



# ఆది దైవం





**మానవ లోకంలో, మనుషులకుసాధారణంగా** ఎదురయ్యే ఆటంకాలను అడ్డుకుంటూ, నిర్విఘ్నంగా జీవితం సాగాలంటే, గణాధిపతి అయిన గణపతే శరణ్యం ఏ పుణ్యకార్యాలు జరిగినా పూజలు ఉన్నా మొదటగా, అర్చాంచబడే దేవుడు వినాయకుడు. ఏటేటా వినాయక చతుర్థి జరగని చోటు ఉండదు. ఉత్సవాలతో, ఊరేగింపులతో, తొమ్మిదిరోజులు గణపతి నవరాత్రులను నిర్వహణలతో, ఆటపాటలతో మారుమ్రోగుతూ, కళాకారుల సందళ్ళతో వినాయక చవితి పందిళ్ళు కలకలాడుతూ, భక్తులందరికీ కనువిందు చేస్తాయి. వ్రతాలు, వివాహాలు మొదలుగా ప్రతి ఇంటిపండుగల్లో, ప్రాతి నిధ్యం వహిస్తూ వారి వారికోరికలను తీర్చే ఆది దైవం వినాయకుడు ఆయనే లంబోదరుడు. తల్లియైన పార్వతి చేసిన పసుపు ముద్దతో రూపుదిద్దుకున్న బాలుడు, తండ్రిని అడ్డుకున్న ఆగ్రహానికి గురై తదుపరి ఏనుగు తలతో గుజ్జు రూపంతో, ఎలుక వాహనంగా, అవతరించి అందరినీ ఆదుకునే గజముఖుడిగా, నవగ్రహాధిపతిగా నిలిచి, నీరాజనాలు అందుకునే, ప్రధముడే గణేశుడు. పార్వతీ పరమేశ్వరులు కుమారులైన కుమారస్వామిని, వినాయకుడిని, త్రిలోక ప్రదక్షిణచేసే పరీక్షలో, తెలివిగా సోదరుడితో ఎదురైన పోటీలో, తల్లిదండ్రుల చుట్టూ మూడుసార్లు తిరిగి గెలిచి సకల గణాధిపతిగా, ఆధిక్యం పొందిన విజయుడు వినాయకుడు. ప్రపంచంలో మాతాపితరులను సేవిస్తే దొరికే ఫలితాలు, ఎలా ఉంటాయో, వినాయకుడి ఈ చరిత్ర వింటే అర్థం అవుతుంది. తనను చూసి వికటంగా హేళనగా నవ్విన చంద్రుడికి, కోపంతో శపించిన తల్లి కారణంగా చవితినాడు చంద్రుడిని చూసిన వారు నీలాపనిందలకు గురికాగలరని, గణపతి పూజచేసి ఆయనను చూస్తే ఆ ఆపద ఉండదని వినాయక వ్రతకథలో విశదంగా వివరంగా అందరికీ తెలుస్తుంది. పాలలో చంద్రుడిని చూసిన దోషానికి శ్రీకృష్ణుడు, శమంతకమణిని ఆపహరించిన వాడిగా, నీలాపనిందపాలనడం, తదుపరి మణిని తెచ్చినిందను బాపుకున్న వైనంవిని, కృష్ణుడికి సాధ్యమయిన విషయం సామాన్యులకు ఎలా అని వేడుకొనగా పార్వతీదేవి వినాయక చవితపూజానంతరం , ఆయన కథ చదివి అక్షింతలు వేసుకుని చంద్రుడిని చూస్తే నీలాపనిందలు తొలగిపోతాయని అభయంతో అనుగ్రహిస్తుంది.

# నెలసరి నొప్పుల్ని తగ్గించే బీన్స్..

**బలంగా ఉండాలంటే చికెన్, మటన్‌లే కాదు..చిక్కుడు జాతికి చెందిన బీన్స్ తిన్నా మంచిదే అంటారు పోషకాహార నిపుణులు. రోగనిరోధక శక్తిని పెంచే వీటి గురించి మరినినన విశేషాలు తెలుసు కుందామా!**



- బీన్స్ తినడం వల్ల శక్తి స్థాయిలు మెరుగ్గా ఉండి.. శరీరం, మెదడు చురుగ్గా పనిచేస్తాయి. వీటిల్లో ఉండే సంక్లిష్ట పిండి పదార్థాలూ, ప్రొటీన్లూ.. మధుమేహం బారిన పడకుండా కాపాడతాయి.
- ఈ గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, కాపర్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్ వంటి మినరల్స్ ఖనిజాలు.. పోషకాల లోపాన్ని ఎందురుకానివ్వవు. ముఖ్యంగా నెలసరి క్రమం తప్పనివ్వవు. ఆ సమయంలో వచ్చే నొప్పులనూ నియంత్రిస్తాయి.
- విటమిన్ బి6, థయామిన్, పాంతోథేనిక్ యాసిడ్, నియాసిన్ వంటి పోషకాలు. బీన్స్‌లో పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని మెరుగుపరచడమే కాదు, రక్తాన్ని శుద్ధి చేయడంలోనూ కీలకంగా పనిచేస్తాయి.
- బీన్స్‌లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు.. జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. క్యాన్సర్ కారకాలను అడ్డుకుంటాయి. ఫలితంగా అధిక బరువు అదుపులో ఉంటుంది.

# తప్పు చేస్తే సారీ చెప్పండి !

**అమ్మానాన్నల దగ్గర మాత్రమే సురక్షితం అని భావిస్తారు పిల్లలు. కానీ అలాంటి ప్రదేశమే గొడవలతో గందరగోళంగా మారిపోతే? చిన్ని మనసులు అభద్రతాభావానికి లోనై బంధాలు, విలువల మీద నమ్మకాన్ని కోల్పోతారు. మానసిక రుగ్మతలకు గురయ్యే ప్రమాదమూ ఉందంటున్నారు నిపుణులు...**



- . ప్రతి ఇంట్లోనూ ఏదోక సమస్య ఉంటుంది. అభిప్రాయ భేధాలు, గొడవలూ సహజమే కానీ చిన్నారుల ముందు మీ సమస్యలను సామరస్యంగానే పరిష్కరించుకోవడం నేర్చుకోవాలి. ఈ తీరు పిల్లలు భవిష్యత్తులో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతాయి.
- . ఆవేశంలో ఏం మాట్లాడుతున్నామో చూసుకోకుండా పరుష పదజాలం వాడుతుంటాం. అలాంటి మాటలకి తావివ్వకూడదు. శాంతంగా ఉండటానికి ప్రయత్నిస్తే ఎంతటి కఠినమైన పరిస్థితులు అయినా సామరస్యంగా సద్దుమణుగుతాయి.
- . చిన్నారులు ఏ విషయానైనా చెబితే విని నేర్చుకోవారు. మనల్ని చూస్తే నేర్చుకోరు. మనల్ని చూసే నేర్చుకుంటారు. మీరు కోపంతో మీ భాగస్వామిపై అరవడం వంటివి చేస్తే సారీ చెప్పాడానికి వెనకాడొద్దు. ఇది వారికి మీరు బంధానికి విలువ ఇస్తున్నారనే విషయాన్ని తెలియచెబుతుంది ఇవన్నీ పిల్లల్ని మానసికంగా శారీరకంగా దృఢంగా మారుస్తాయి.

# మూడో టెస్టులో టీమిండియా గ్రాండ్ విక్టరీ



## 434 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

## టెస్టు సిరీస్‌లో లీడ్ సాధించిన భారత్

**రాజ్‌కోట్, ఫిబ్రవరి 18:** భారత్ ఇంగ్లండ్‌లమధ్య జరుగుతున్నఐటు టెస్టుల సిరీస్‌లో మూడో టెస్టులోకూడా భారత్ ధంకామోగించింది. టీమిండియా నిర్దేశించిన 557 పరుగుల లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ 122 పరుగులకే కుప్పకూలింది. దీనితో 434 పరుగుల భారీ తేడాతో టీమిండియా విజయకేతనం ఎగురవేసింది. అంతకుముందు తొలిఇన్నింగ్స్‌లోభారత్ 445 పరుగులుచేసింది. ఇంగ్లండ్ 319 పరుగులకే పరిమితం అయింది. రెండో ఇన్నింగ్స్‌ను టీమిండియా 430/4 స్కోరువద్ద డిక్లేర్‌చేసింది. యశస్విజైస్వాల్ 214 పరుగులు చేసి డబుల్‌సెంచరీ హీరోగా రికార్డు సాధించాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్ 2–1 లీడ్‌సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లప్రదర్శన చేసిన రవీంద్రజడేజాను ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు వరించింది. మ్యాచ్‌లో టెస్టుమ్యాచ్ ఫిబ్రవరి 23నుంచి రాంచీ మైదానంలో జరుగుతుంది. ఓడినా, గెలిచినా ఇంగ్లండ్ దూకుడైన బ్యాటింగ్‌తో ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు యత్నిస్తుంది. కానీమూడో టెస్టులోభారీ లక్ష్యంతో ఛేదనను ప్రారంభించిన ఇంగ్లండ్ బ్యాటర్లు వేగంగా ఆడేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. బజ్‌బాల్‌క్రికెట్‌ను పక్కనపెట్టేసి మరీ ఇంగ్లండ్ బ్యాటర్లు నెమ్మదిగా ఆడటం గమనార్హం. రనౌట్‌తో ఇంగ్లండ్ వికెట్లపతనం ప్రారంభం అయింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ సెంచరీచేసిన బెన్‌డకెట్ నాలుగుపరుగులుచేసి అనవసర ప్రయత్నాలుచేసి రనౌట్‌గా క్రీజును వీడాడు. తర్వాత జాక్‌క్రాలే 11ను బుమ్రా ఎల్బీచేసాడు. డిఆర్‌ఎస్‌కు వెళ్లినా ఫలితం ఇంగ్లండ్‌కు సానుకూలంగా రాలేదు. ఓలిపోప్ మూడు ,జోరూట్ ఏడు, జానీ బెయిర్‌స్టో నాలుగు

శుభ్‌మన్‌గిల్‌కూడా 91 పరుగులతో రాణించాడు. తొలి టెస్టు ఆడిన సర్ఫరాజ్‌ఖాన్ ఇదే టెస్టులో రెండో అర్థసెంచరీ నమోదుచేసాడు. 72 బంతుల్లో 68 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత బానయటర్ల దెబ్బకు ఇంగ్లండ్ బౌలర్లు జోరూట్ 111, రెహాన్ అహ్మద ‾108 పరుగులు సమర్పించు కున్నారు. నాలుగో

పరుగులుచేసి సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. కెప్టెన్ బెన్‌స్టోక్స్ 15 పరుగులేచేసి జట్టును కాపాడలేకపోయాడు. బెన్‌ఫోక్స్ 16, టామ్ హర్ట్లీ 16 పరుగులుచేసి కాసేపు పోరాటంచూపించారు. చివరిలో మార్క్‌వుడ్ 33 పరుగులుచేసి దూకుడుగా ఆడి ఓటమి అంతరం మాత్రం తగ్గించాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఆతడే టాప్ స్కోరర్. రవీంద్రజడేజా 41 పరుగులిచ్చి ఐదు వికెట్లతీసి సొంతమైదానంలో చెలరేగిపోయాడు. జడేజా ఐదు వికెట్లు,కుల్‌దీప్‌యాదవ్ రెండు, బుమ్రా, అశ్విన్ చెరోవికెట్‌తీసారు. వ్యక్తిగత అత్యవసర కారణాలతో మ్యాచ్‌మధ్యలోనే చెన్నైకి వెళ్లిన రవిచంద్రన్ అశ్విన్ నాలుగోరోజు టీబ్రేక్ సమయానికి జట్టుతోపాటు చేరాడు. అయితే ఎలాంటిప ఎనాల్టి టైమ్ లేకుండానే నేరుగా మ్యాచ్‌లోకి వచ్చాడు. బౌలింగ్‌కూడాచేసి ఒక వికెట్ తీసాడు. ఆతడిపై ఎలాంటిపెనాల్టీటైమ్‌లేకుండా ఉండటానికి ఐసిసి నిబంధనలే కారణం. ఎవరైనా క్రికెటర్ సహేతుకమైన కారణంతోమైదానం వీడి మళ్లీజట్టులోకి వచ్చినతర్వాత ఎలాంటిపెనాల్టీ టైమ్ విధించ‌ ‾వసరంలేదు. ఫీల్డ్ అంపైర్లు ఆకరాణాన్ని అంగీకరించనిపక్షంలోనే పెనాల్టీపడే అవకాశం ఉందని ఐసిసి రూల్స్ చెపుతున్నాయి. స్కోర్‌కార్డుపరంగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 445పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 430/4 సాధించి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది.అలాగే ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో పది వికెట్లనష్టానికి 319 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో పదివికెట్లుకోల్పోయి 122 పరుగులుచేసింది.

# ఒకే సిరీస్‌లో 545 పరుగులు చేసిన యువబ్యాటర్



## 12 సిక్స్‌లతో డబుల్ సెంచరీ పూర్తిచేసిన యశస్విజైస్వాల్

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్ భారత్‌లమధ్య జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లోమూడో టెస్టులో భారత్‌యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ డబుల్‌సెంచరీతో విధ్వంసం సృష్టించాడు. 14 ఫోర్లు, 12 సిక్సులు బాదిన జౌఐస్వాల్ 236 బంతుల్లో 214 పరుగులతో అజేయంగా నిలిచాడు. జైస్వాల్ బాదుడుకు అరంగేట్ర ఆటగాడు సర్ఫరాజ్ 72 బంతుల్లో 68 పరుగులుచేసి ఆతడి దూకుడు కూడా తోడు కావడంతో 430/4 వద్ద రెండో ఇన్నింగ్స్‌ను భారత్ డిక్లేర్‌చేసి ఇంగ్లండ్‌ముందు భారీ లక్ష్యం ఉంచింది. ఇంగ్లండ్ వెటరన్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ బౌలింగ్‌లో జైస్వాల్ కొట్టిన హ్యాట్రిక్ సిక్సులు నాలుగోరోజు ఆటలో హైలైట్‌గా చెప్పాలి. 42 ఏళ్ల ఆండర్సన్ తన 20 ఏళ్ల టెస్టు కెరీర్‌లో ఒకే ఓవర్‌లో మూడు సిక్సులు ఇచ్చుకోవడం ఇది రెండోసారి మాత్రమే. వరుసగా రెండో టెస్టులో డబుల్‌సెంచరీ నమోదుచేసిన జైస్వాల్ ఇంగ్లండ్‌పై ఈ ఘనత సాధించిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డుసాధించాడు. రెండో ఇన్నింగ్స్‌లో 12 సిక్సులు బాదిన యశస్వి ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సులు కొట్టిన ఆటగాడిగా పాక్ దిగ్గజ క్రికెటర్ వసీం అక్రమ్ సరసన చేరాడు.

రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు 18 సిక్సులు కొట్టారు. ఒక ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు ఇన్ని సిక్సులు కొట్టడం ఇదే తొలిసారి. ఈసిరీస్‌లో యశస్వి ఇప్పటివరకూ 22 సిక్స్‌లు బాదాడు. 146 ఏళ్ల టెస్టుక్రికెట్‌చరిత్రలోమరే ఆటగాడు ఒక సిరీస్‌లో ఇన్ని సిక్స్‌లు కొట్టలేదు. జైస్వాల్ సిక్సర్లమోతతో ఓ సిరీస్‌లోభారత్ అత్యధిక సిక్స్‌లు బాదినట్లయింది. ఇంగ్లండ్‌తో మూడో టెస్టునాటికే టీమిండియా బ్యాటర్లు 48 సిక్స్‌లు కొట్టారు. 2019లో దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో 47 సిక్స్‌లు కొట్టడమే ఇప్పటివరకూ భారత్ తరపున రికార్డుగా ఉంది. ఇంగ్లతండ్‌తోజరిగిన తొలి టెసుష్టలో 80 ఒకసారి, 15 మరోసారిచొప్పున పరుగులుచేసిన జౌస్వాల్ రెండో టెస్టులో 209 ఒకసారి 17 మరోసారి పరుగులుచేసాడు. మూడో టెస్టులో పది పరుగులు, 214 పరుగులుచొప్పున చేసిన జైస్వాల్ ఆరు ఇన్నింగ్స్‌లో కలిపి 109 సగటుతో 545పరుగులుచేసాడు. ఈ క్రమంలో 50 ఫోర్లు బాదడంతోపాటు 22 సిక్స్‌లు కొట్టాడు. ఓటెస్టులో భారత్ తరపున అత్యధిక పరుగులుచేసిన లెఫ్ట్ హ్యాండర్‌బ్యాటర్‌గా యశస్వి రికార్డుసాధించాడు. 2007లో సౌరవ్‌గంగూలీ పాకిస్థాన్‌తోచేసిన సిరీస్‌లో 534 పరుగులే ఇప్పటిరకూ రికార్డుగా ఉంది. ఇపుడు యశస్వి ఆరికార్డును అధిగమించాడు.

# ఆర్థిక భద్రత కోసమే హోమ్‌లోన్‌కు బీమా


**ముంబై, ఫిబ్రవరి 18:** భారతదేశంలో సొంత ఇల్లు అనేది ప్రతి మధ్యతరగతి ఉద్యోగి కలగా ఉం టుంది. ఈ కలను నెరవేర్చుకోవడానికి కచ్చి తంగా తమ పొదుపుతో పాటు హోమ్స్‌లోన్స్‌ను ఆశ్రయిస్తారు. అయితే ఇంటిని కొనుగోలు చేసేట ప్పుడు రుణగ్రహీతలు గృహ యజమానితో ముడిపడి ఉన్న సంభావ్య ప్రమాదాల నుంచి రక్షణ కల్పించడానికి వివిధ బీమా ఎంపికలను ఉపయోగించుకునే అవకాశం ఉందని చాలా మందికి తెలియదు. గృహ రుణాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి ప్రాపర్టీ ఇన్సూరెన్స్ వంటి నిర్దిష్ట బీమాలు తప్పనిసరి అని గ్రహిం చడం చాలా అవసరం. అయితే హోమ్ లోన్ ఇన్సూరెన్స్ వంటి ఇతరాలు ఎన్నుకోదగినవని గుర్తుంచుకోవాలి. రుణ ఒప్పందం యొక్క నిబంధనలు, షరతులను క్షుణ్ణంగా పరిశీలించే విషయంలో కూడా




రుణగ్రహీతలు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇది అవసరమైన బీమా రకాలను నిర్ధారించడానికి, అలాగే ఆస్తిలో వారి పెట్టుబడిని రక్షించడానికి అనుబంధ కవరేజ్ ఎంపికలను అన్వేషించడానికి వారిని అనుమతిస్తుంది. హోమ్‌లోన్ ఇన్సూరెన్స్, తనఖా బీమా లేదా తనకా రక్షణ బీమా అని కూడాపిలుస్తారు. మరణంవంటి ఊహించని పరిస్థితుల కారణంగా వారి రుణ చెల్లింపులకు ఇబ్బందులు ఎదుర్కొనే గృహ యజమానులకు ఆర్థిక రక్షణను అందిస్తుంది. ఈ బీమాను గృహ రుణం తీసుకునే సమయంలో లేదా లోన్ వ్యవధిలో ఎప్పుడైనా కొనుగోలు చేయవచ్చు. లోన్ మొత్తం, లోన్ టర్మ్, రుణగ్రహీత వయస్సు, ఆరోగ్యం, ఎంచుకున్న కవరేజ్ రకంతో సహా అనేక అంశాలపై ఆధారపడి బీమా ఖర్చు మారుతుంది. అయితే గృహ రుణ బీమా తప్పనిసరి కాదని గమనిం చడం ముఖ్యం. రుణ దాతలు గృహ రుణం పొందే షరతుగా పాలసీని కొనుగోలుచేయమని రుణ గ్రహీతలను బలవంతం చేయలేరు. భారతదేశం లో గృహ రుణాలకు ఆస్తి బీమా తప్పనిసరి. అయితే రుణగ్రహీతలు ఈ కవరేజీని పొందే బీమా కంపెనీని ఎంచు కునే స్వేచ్ఛను కలిగి ఉంటారు.

# స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్‌ల్లో పెరిగిన ఫండ్స్ పెట్టుబడులు

**ముంబై, ఫిబ్రవరి 18:** మ్యూచువల్‌ఫండ్‌లు మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ వాల్యుయేషన్‌లపై విశ్లేషకుల హెచ్చరికలను ధిక్కరించి తమ వాటాలను పెంచుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఏస్ ఈక్విటీస్ డేటా ప్రకారం డిసెంబర్ 2023 త్రైమాసికంలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీలలోని దాదాపు 70శాతం స్టాక్‌ల్లో మ్యూచువల్ ఫండ్లు పెట్టుబ డులు పెట్టాయి. 2023లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచి 46శాతం పెరగ్గా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచి 55.6 శాతా నికి పైగా పెరిగాయి. డిసెంబర్ త్రైమాసికంలో అవి 14శాతం, 19శాతానికిపైగా పెరిగాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 100లో ఫోర్టిస్ హెల్త్‌కేర్‌లో మ్యూచువల్ ఫండ్ల హోల్డింగ్‌లో 6.55శాతం పెరిగింది. పెట్రోనెట్ ఎల్ఎన్‌జిలో 5.08శాతం పెరి గాయి. మ్యాన్‌కైండ్ ఫార్మా, వోల్టాస్, అపోలో టైర్స్, అరబిందో ఫార్మా, బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక్కొక్కటి 3శాతానికిపైగా పెట్టుబడులు పెరిగాయి. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100లో కంప్యూటర్ ఏజ్ మేనేజ్‌మెంట్‌లో మ్యూచువల్ ఫండ్ వాటా పెరిగింది. త్రైమాసికంలో 3.78శాతం నుంచి 11.25 శాతానికి పెంచాయి. ఇండియన్ ఎనర్జీ ఎక్ఛేంజ్, గ్రాన్యూల్స్ ఇండియా, కరూర్ వైశ్యా బ్యాంకు, బిఎస్ఇ లిమిటెడ్‌లో 3శాతానికిపైగా పెట్టుబడులు పెరిగాయి. కళ్యాణ్ జ్యుయెల్లర్స్ ఇండియా లిమిటెడ్ వరుసగా ఎనిమిది త్రైమాసికాల్లో మ్యూచువల్ ఫండ్ వాటాలు కొనుగోలు చేశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ సంబంధించి ఫెడరల్ బ్యాంకు, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, అశోక్ లేలాండ్, టాటాకెమికల్స్, ఇండియన్ హోటల్స్‌లో మ్యూచువల్ ఫండ్లు పెట్టుబడులు తగ్గించాయి. తమ వాటాలను ఒక శాతానికిపైగా తగ్గించు కున్నాయి. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్‌లో ఎంసిఎల్స్ ఎంఎఫ్ 4.4 శాతం వాటాను తగ్గించింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.